శ్రీరస్తు.

భోజసుతాపరిణయము

అను మహాప్రబంధము.

ఇది

శ్రీమన్మదనగోపాలశాస్త్రితకటాక్షవీక్షణావాప్తచతురతరసాహితీవైభవ
చక్రపామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల
మార్గణవిశ్రాణిత మహాఫల కోవిదనుతభాగధేయ

కోటేశ్వరనామధేయ

ప్రణీతము.

చెన్నపురి.

శ్రీ "వైజయంతీ" ముద్రాక్షరశాలయందు
ముద్రితమును, బ్రకటితంబు.

1909

 [Price [illegible] annas.

PREFATORY NOTE.

In passing this book through the Press I have taken the liberty of removing some verses and altering others in order to satisfy the demands of modern taste as regards descriptions of feminine charms &c. This I did under the direction of my father the late Rai Bahadur ... Charlu who always held that in publishing an old book written by an author of a by-gone age it is the duty of the publisher to see that it suits the taste of the reader before whom it is placed.

I am sorry I have not been able to procure any information about the author beyond what our veteran scholar Rai Bahadur K. Veerasalingam Pantulu has given in his "Lives of Poets."

In this book the reader will find a number of stanzas ... on the lines of the eminent poets of Krishna Deva Rayalu's days. I shall just cite one of them.

మ. నెలతా స్వద్యుతిఁ జెందఁ గోరి కళరా ◊ జీవంబు లంతే వస
సెల నిప్పుల్ తప మాచరింప నిజము ◊ త్రచ్ఛ్వాసంపస్నితఁగ
జలజం బందెఁ బదాత్మతి న్విధుఁ డజ ◊ స్రంబుం గళంకాప్తిఁ డ
గ్గలి సొంపుం గనఁ డయ్యెఁ గాన నదినో ◊ తన్నైర్ఘ్యరమాఖ్యం బెలన్.

This is clearly on the lines of the following stanza in ...

మ. సతిరూపాంబుదద్యుతిఁ బెండ్లా బూని నదాను ◊ ప్రత్యూషనోదక్రియా
... శాదోలపఫూరితో వరము లై ◊ రంభోరుహస్తంబులు
స్థలతిన్ వీడె మరుద్విభూతిఁ గదలిన్ ◊ ద్యన్వ్రత మాచంచలో
న్నతశుండాలతఁ బాయ దయ్యె నదినిం ◊ తన్నైర్ఘ్యరమాలం బెలన్.

P. SREENIVASA CHARLU.

Lakeside, Kilpauk,
Madras,
23rd September 1909.

శ్రీరస్తు.

భోజసుతాపరిణయము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీవాణీకరచామరద్వయరుచుల్ ♦ చెన్నొందువక్త్రస్ఫుర
ల్లావణ్యాఖ్యపయోధివీచికలలీ ♦ లన్ జాలరాణింపఁగా
శ్రీవాంకస్థలభద్రపీఠవసతిన్ ♦ సౌఖ్యోన్నతిన్ గాంచునా
ర్యావామాక్షియొసంగుమాకఖిలవి ♦ న్నైశ్వర్యసత్కీర్తులన్. ౧.

ఉ. పలిమలరాదకన్నియవి ♦ వాహమహోత్సవవేళఁజాలన
ర్తిలిఁదలఁబ్రాలువోసెడుత ♦ తన్నిజమస్తముగాంకలగ్నమై
విలసిలులేడితన్ముఖన ♦ శీవవిధుంగనిచెంగలింపన
క్కలికికలంగనవ్వొకిబ ♦ కంసుఁడుమాకభీష్టమిచ్చుతన్. ౨.

మ. వరపుంభావకళానిహాఘినరణీ ♦ వామాక్షిక్రీడించియం
తరతిశ్రాంతినివ్రాలవక్షమునఁద ♦ ద్గాత్రచ్ఛవిస్ఫూర్తిమే
ఘరమైనెమ్మెయియందునిండవిలస ♦ ద్దూర్వాంకురగ్రాహియౌ
హారిణీలంబనఁబోల్చుకృష్ణుఁడుమదీ ♦ యాభీష్టమిచ్చుంగృపన్. ౩.

మ. తతబాహాపురుహూతరత్నరుచిర ♦ స్తంభస్ఫురత్కౌస్తుభ
ద్యుతిసంతానవితానహారలతికా ♦ ప్రోద్యత్ప్రసన్నిగ్ధవా
పతివక్షంబునఁబొందిరంజిలురమా ♦ పంకేజపత్రాక్షిమా
కతులైశ్వర్యములిచ్చుఁగావుతదయా ♦ వ్యాపారపారీణతన్. ౪.

ఉ. అలిగినభారతీసతిని ♦ జాంఘ్రములపైనిటలంబుఁజేర్చియుం
దలవశుయోవకాంకములు ♦ హల్లకసాయకసాయకక్షతా
కలనముగాఁదలంచిదయఁ ♦ గౌఁగిటఁజేర్చుచుసంతసిల్లున
జ్జలరుహసూతిమాకొసఁగు ♦ సమ్మతభూతిచిరాయురున్నతుల్. ౫.

చ. పలువగవీణమీటుతఱిఁ ♦ బాణిపయోరుహరత్ననిస్ఫుర
ద్వలయమయూఖముల్ కలయఁ ♦ బర్వఁబ్రవాళములపైఁబ్రవాళముల్

నలువుగఁ బోఁచెమ్మెలనుచు ♦ నాథుఁ డైనఁ దర్పగఁ బల్కునవ్వన
ప్పలుకులకుల్కులాడినను ♦ భవ్యకవిత్వపురీణుఁ జేయుతన్. ౬.

మ. రదఘాతోత్థితరాజతాచలరజో ♦ వ్రాతంబునిండారుకా
ఘు దిరైయెదిక్కులఁ బిక్కటిల్లఁ దనకో ♦ మ్మునంజిమ్ములన్ నీడుపె
ల్లదివిక్ష్మాజందుడుఁ డైవెలుంగనుదరీ ♦ లావప్రఖేలారతిన్
ముదముంగాంచు మకరీంద్రవస్తుతిఁ జుసుఘం ♦ బుల్గాసుఁ గావించుతన్. ౭.

మ. హరినాభిన్ జన్మించు మనజ్జుఁడు బా ♦ ల్యక్రీడనాసక్తిబం
ధురభోగాగ్రచిరత్నరత్నరుచిసం ♦ దోహైకవాంఛాస్థిత
ద్వరహోద్యుక్తత చేరచించినఫణా ♦ వ్యాసక్తపద్మగ్రహా
భరణశ్రీరహిఁ జెందు శేషుఁ డు వదః ♦ ప్రాగల్భ్యమిచ్చుంగృపన్. ౮.

క. ఏమునివదనసుధాబ్ధి, శ్రీమామాయణసుధ జనించి ♦ నానాకథక
ప్రేమాస్పదమైవనరెడు, నామునిహృతజనతమస్ని ♦ రామునిఁ గొలుతున్. ౯.

ఉ. సారపయోధరప్రకర ♦ సాంద్రతనుద్యుతి బాలుఁ బల్లవ
స్ఫారజటావిశాలుప్పగ ♦ దర్షితిస్మితచేలుఁ బ్రాగ్వచో
వారిధియానపాత్రుసుర ♦ వందితదివ్యచరిత్రునాత్మవి
ద్యారమణీవిధేయునన ♦ పాయునిసాత్యవతేయుఁ గొల్చెదన్. ౧౦.

సీ. ఉపమానకల్పనా ♦ నుపమానచాతురీ, ఘనమనీషోల్లాసుఁ ♦ గాళిదాసు
లలితపదవ్యాస ♦ కలితప్రబంధైక, తానతాదృక్కవితా ♦ దండిదండి
సారవాగమితార్థ ♦ గౌరవాధారతా, రవిరుచిసాంద్రుభా ♦ రవికవీంద్రు
సకలార్థకల్పనా ♦ వికలాంతసాహితీ, శ్లాఘనీయురసైక ♦ మేఘమాఘు
నంధ్రకవితామహాచార్యు ♦ నన్నపార్యు, సుకవిజనసంస్తుతిక రాజి ♦ సోమయాజి
నఖిలబుధజనశేషిసె ♦ ష్ఠునమనీషి, సెంతుఁ బ్రార్థింతు సేవింతు ♦ పింతముఁ గాంతు.

క. మేధావిలాసనంభృతి, మాధవపర్యంకభోగి ♦ మండనసమరూ
పాధునికకవివరేణ్యుల, సాను రాగోనియతిఁ దలఁచి ♦ సన్నుతి సేతున్. ౧౨.

తే. సత్కవిశ్వరు నెదురంగఁ ♦ జాలకవలఁ, జెందుకూంత లెకూయుదు ♦ జెనఁటి మెఱకు
మత్తకరికుంభవిదళనో ♦ ద్వృత్తహరిని, మొనయు లెకనుగుక్కలు ♦ మొఱుగునటుల.

వ. అని యిప్పిధంబున నిష్టదేవతావందనరూపమంగళాచరణంబును, బురాతనకవిజనాను
సరణంబును, నిదానీంతనకవిపురస్కృతియును, గుకవితిరస్కృతియునుం గావించి

యు నొకకృతిని నిర్మింపం గోరి మురారిహృదయప్రసాదంబు నభిలషించి యున్నతటి
నొక్కపుణ్యరాత్రంబునఁ బ్రభాతసమయంబున. ౧౪.

మహాస్రగ్ధర. చరణాబ్జప్రాప్తకాంధ ✦ శ్చరమకుటతటా ✦ సక్తముక్తాఫలాళీ
పరిశోభించద్విద్యుద్దాతి ✦ ప్రచురపదయుగ ✦ స్ఫారగంగాంబుధారా
పరిపూతానేకలోక ✦ ప్రకటితసుభగం ✦ భావుకాఖ్యాసమాఖ్యా
భరణశ్రీభూష్ణుఁ డైన ✦ ప్పుడు మ నెదుటఁగ ✦ న్పట్టె శ్రీకృష్ణుఁడంతన్.

క. కనుపట్టినయాతనిపద, వనజంబులకు శిరము సోఁక ✦ వసుధాస్థలిపై
వినయమున మ్రొక్కి మిక్కిలి, వినియతమతినగుచు నన్ను ✦ వించితి నిటులన్. ౧౬.

భుజంగప్రయాతము. అలిస్ఫారసంఖ్యాభిఖ్యా ✦ హస్తారవిందా
సరోజాలయాస్యాబ్జ ✦ చంద్రస్మితేందా
శిరఃసారనిర్భిన్న ✦ చండారిబృందా
చరాజంగమాజస్ర ✦ సంపూర్ణతుందా. ౧౭.

సీ. సనకాదిమునిమనో ✦ జలజనిత్యనివాస, కమనీయతరదివ్య ✦ కనకవాస
దానవాధీశదం ✦ తావళిహర్యక్ష, శ్రీపదలాక్షావి ✦ చిత్రవక్ష
వ్రజయోషావతాననాం ✦ బుజలోలమదభృంగ, కారుణ్యరసపూరి ✦ కనదపాంగ
నానాత్వనుమతీత ✦ నైజసంపిద్రూప, రయతిలాసజ్జిత ✦ శార్ఙ్గచాప
వినతజనబృందమందార ✦ వేదసార, వివిధభువనాననాధార ✦ భవవిదూర
నీలరుచిపాత్రకలేబము ✦ క్షేత్రజైత్ర, కోకరిపుమిత్రనేత్రర ✦ మాకళత్ర. ౧౮.

క. అనియిట్లు సన్నుతించిన, ననుఁగనుఁగొని యారోఁడు ఘనాఘు ✦ నాఘుఁగర్జా
జనితగభీరస్వరమునఁ, గనుఁగొనలదయారసంబు ✦ గడలుకొనంగన్. ౧౯.

పంచచామరము. తిరంబుగా భవన్ముఖాబ్జ ✦ దివ్యసద్మనవ్యవా
గ్విరీమరందసారధార ✦ సమ్మదంబొనర్పఁగాఁ
గరంబు నీవొనర్చునవ్య ✦ కావ్యభవ్యమంజరిన్
ధరింపఁగోరి నారమాంకి ✦ తంబొనర్పు మాపయిన్. ౨౦.

క. దీనన్ మేలగు నీకని, యానళినదళాయతాక్షుఁ ✦ డంతర్హితుఁ గాన్
నేనును గ్రక్కున మేల్కని, మానసమాశ్చర్యజలధి ✦ మగ్నము గాఁగన్. ౨౧.

తే. బ్రహ్మరుద్రాదులకు నేని ✦ బడయరాని, విభునియలదివ్యమంగళ ✦ విగ్రహంబు
భళిరనాదృష్టిపథమున ✦ నిలిచెననిన, నెంతునాభాగ్యమహిమకు ✦ నీడుగలదె. ౨౨.

తే. సారతరతత్త్వపారస ♦ ధారవార, ఘనతనా శేముషీలత ♦ కందళించి
బుధనుతవచోవిలాసమున్ ♦ పూలుపూయ, దానినాతనిఁ బూజింపఁ ♦ దగవుకాదె.

వ. అని నిశ్చయించి యేనును హర్షతరంగితం బగునంతరంగంబున నహస్సముఖోచితకృత్యమ్ములు నిర్వర్తించి వివిధసద్గుణసమన్వితుండును విద్వజ్జనపరివృతుండును మహితవిజ్ఞానజనకుండును మదీయజనకుండును నగు చక్రపాణామాత్యునిసమీపంబునకుం జని సముచితప్రకారంబున నతనిచరణారవిందంబులకు వందనం బాచరించి యరవిందలోచనుండు సన్నిధి యొసఁగి, యానతిచ్చిన తెఱం గెఱింగించిన నమ్మహానుభావుండును నద్భుతరసమ్ము గ్రమ్ముకొను హృదయమ్మున తనసమీపమ్మున నున్నవిద్వజ్జనమ్ముల నుపలక్షించిన వారును గుతూహలంబున నన్నుం గనుంగొని యిట్లనిరి. ౨౫.

సీ. వెన్నపొక్కిటిదమ్మి ♦ గన్నవేలుపుఱేఁడు, తెలిపుల్గువయ్యాళి ♦ నలరువాఁడు
బయకారిజడదారి ♦ పాపనిగనువాఁడు, పల్కుచిల్కలకొల్కి ♦ పాలివాఁడు
చౌవంచతూపుల ♦ సైదోడుగలవాఁడు, ప్రామిన్కుతేప్రోద్దు ♦ నోమువాఁడు
నుదుటఁగన్గలవాని ♦ నుదుటఁ గాచినవాఁడు, జగములఁగలిగించు ♦ చదువులాఁడు
తూర్పుదొరవేఁడివేలుపు ♦ దుంతకొతు, చేయునడకరిసంద్రంపు ♦ ఱేఁడుగాడ్పు
లిబ్బిదొరగిబ్బనెక్కుడు ♦ గబ్బిమగఁడు, కొలువఁదనరుచునుండును ♦ నలువయొప్పుడు.

ఉ. ఆతనిమానసంబునను ♦ హోమహుతౌమునివర్యులత్తను
ఖ్యాతసుకావ్యులాగమసు ♦ దాఢ్యయనప్రతిభావిశేషసం
జాతమహత్త్వతత్త్వవిదు ♦ నష్టనబోధులశేషశాస్త్రని
ష్ణాతులుఁ గొండజేజగతి ♦ నన్నుతికెక్కిరివారిలోపలన్. ౨౬.

క. శ్రీవత్సనామధేయుఁడు, ధీవిశ్రుతసుజనతావి ♦ ధేయుఁడు జగతిన్
బావనుఁడై బుధకృతసంభావనుఁడై తనరుసతని ♦ వంశమునందున్. ౨౭.

చ. కలిగిరికొండచెందుకర ♦ కంపళిచంద్రసితారవిందని
ర్మలతరహారహీరశర ♦ రాజితభూధరశారదాభ్రమం
జులతరకీర్తిపాత్రులవి ♦ శుద్ధచరిత్రులులోకమిత్రుల
త్యలఘుకళాసమార్జితద ♦ యారసనిత్యులమాత్యులిమ్మహిన్. ౨౮.

క. వారలలోఁ గణపార్యుఁడ, వారితమేధావిహార ♦ వాచస్పతియై
చారుతరకీర్తిసంపద, చేరూఢికినెక్కె జగము ♦ శేషము మెచ్చన్. ౨౯.

క. ప్రణుతద్విజరాజశిఖా, మణియై సార్వజ్ఞసాధి ♦ మమహీనలస
ద్గుణగరిమఁ దనరి వెలయున్, గణపతిసచివుండు ప్రమథ ♦ గణపతి యనఁగన్. ౩౦.

క. శ్రీవత్సగోత్రజలనిధి, దైవాత్మకుఁడైన గణప ♦ శౌరికి తనికిన్
దేవేరియైన లచ్చమ, కావెంకటమంత్రిచంద్రుఁ ♦ డంతజనించెన్. ౩౧.

క. ఆతనికి నిబోలమాంబకు, సుతులుద్భవ మొందిరధిక ♦ సువ్రతమతులై
క్షితి గణపార్యుఁడనంగను, మతిమంతుఁడు వెంకటాద్రి ♦ మంత్రియనంగన్. ౩౨.

క. ఆయిరువురిలో నగ్రజుఁ, డాయతగుణశాలి గణప ♦ యార్యుఁడు దనరున్
ధ్యాయామమందమానిత, శ్రీయాజసతిత్తానుగతమ ♦ సువ్రతమనఁగన్. ౩౩.

క. ఆమంత్రివరుఁడు నిజభా, ర్యామణి గాసిద్ధలింగ ♦ రాజతనూజన్
ప్రేమవరియించె జెన్నమ, నామురశాసనుఁడు భీష్మ ♦ కాత్మజమాడ్కిన్. ౩౪.

తే. ఘనుఁడు చెన్నమాంబికయందుఁ ♦ గనియె ముఖ్వుర, గణపమాఖ్యుండు సజ్జన ♦ ప్రణుతవిమల
చర్యులగు కేశవామాత్య ♦ ధుర్యలింగ, నార్యమతిచక్రపామాత్య ♦ వర్యనెలమి.

వ. అట్టి పుత్రపౌత్త్రసంఘంబునందు. ౩౬.

సీ. అనఘతరస్వాంత ♦ మను బాదుగావించి, తనకరుణారసా ♦ దకము నించి
పద్మాక్షపదయుగో ♦ పఘ్నముల్ జతసూర్చి, సంశయదుష్కీట ♦ సమితి నణఁచి
కీర్తనాముల పేరఁ ♦ గిసలముల్ గలిగించి, స్మరణసుమశ్రేణి ♦ సంఘటించి
స్నేహాఖ్యమకరంద ♦ బాహుళ్య మొనరించి, సత్కర్మనివహావ ♦ సనగడించి
యనుదినంబును నభివృద్ధి ♦ నలరునట్లు, కమలలోచనదృఢభక్తి ♦ కల్పవల్లి
నరసిపోషించి ప్రాపించె ♦ నమితఫలము, సత్యలఘులీలఁ జక్రపా ♦ మాత్యవరుఁడు.

తే. అతనికనుకూలభార్యయై ♦ యఖిలబంధు, జనము దినమును బోషించు ♦ ఘనతఁగాంచు
కసవరాజుక్కరాజు వెం ♦ కటమగన్న, మహితసద్గుణనికురంబ ♦ మంగమాంబ. ౩౭.

సీ. అన్నదానస్ఫూర్తి ♦ నన్నపూర్ణయనంగ, ధృతిశాంతిపటిమభూ ♦ దేవియనఁగఁ
బతిహృదయానుకూ ♦ లతఁ బార్వతియనంగ, ఖ్యాతసద్గుణముల ♦ సీతయనఁగ
ననఘశీలమ్ముల ♦ ననసూయయే యన, నలఘుచర్యలదను ♦ యంతియనఁగ
నమితవైభవముల ♦ నబ్ధిజాతయనంగ, విస్తృతకీర్తిసా ♦ విత్రియనఁగ
సకలబాంధవరక్షణ ♦ ప్రకటమహిమ, నున్నతికనెక్కుసుగుణప్ర ♦ సన్నలీలఁ
దనరు మధరిత్రిఁ గలసిల్లు ♦ ధర్మపరత, మానితవయోపలంబశ్రీ ♦ మంగమాంబ. ౩౯.

క. నారిసవ్రుసఁ గావించిన, సారతపఃఫలమనంగ ♦ జనవరవదనాం
భోరుహముకు రాయితముఖ, సారసతన్ గోటయభువి ♦ జనియించె నొగిన్. ౪౦.

శా. వ్రాయున్ గమ్మలవక్కణల్ వచుసనే ♦ పద్దెంబులౌనట్లుగాఁ
జేయున్ సత్కృపబాంధవాప్తసుజన ♦ శ్రేణుల్ ప్రహర్షింపఁగా

నాయుఁడె వెన్నెలఁగన్నయంతిమదికి ♦ డెన్నల్ మీఱఁగా మేలుది
ర్ఘాయుశ్శ్రీనిధికోటయార్యుఁడనుచి ♦ ఖ్యాతిం బ్రకాశింపవే. ౪౧.

సీ. తల్లిదండ్రులకన్న ♦ దైవంబుమఱి వేఱె, కలదెయంచుఁదలంచు ♦ ఘనమనీష
విద్వజ్జనామోద ♦ విస్మయావహముగాఁ, గృతులొనర్పఁగఁజాలు ♦ నతిశయంబు
స్వామికార్యైకని ♦ ర్వాహసామర్థ్యంబు, వెలయింపఁజాలువి ♦ వేకపటిమ
సజ్జనుల్ తనుమెచ్చ ♦ సంతతాచారప్ర, వృత్తి వర్తించు ♦ విమలబుద్ధి
కలిగివెలసితనత్కీర్తి ♦ కల్పవల్లి, ఘనసుమఫలాయమానన ♦ క్షత్రనివహ
కుముదజాహితమండలి ♦ నమరితేప్రమం, శాశ్వతసుఖైకధుర్యకో ♦ టీశ్వరార్య. ౪౨.

మ. తనకన్ గోటనమంత్రినీవగుపమ ♦ ద్వల్లేఖినీశ్లాఘనీ
యనినాదంబుకుతూహలాతిశయమ్ము ♦ త్యద్ధాత్రుసీమంతినీ
కనదంఘ్రిద్వయరత్ననూపురనినా ♦ దాకారానురం
జనవత్సారసునిస్వనంబయిన్పుహా ♦ స్థానంబులందెంతయున్. ౪౩.

క. ఈవిధమునబాంధనసం, భావితగతిఁదనరుపుత్రి ♦ పౌత్రిసమగ్ర
శ్రీవిలసిల్లెదుభువిరా, జీవాక్షునికరుణఁజెంది ♦ స్థిరతరకీర్తిన్. ౪౪.

తే. కానహరియానతిచ్చిన ♦ కరణినీవు, హరువుమెఱయంగసత్కృతి ♦ పరిణయంబు
కృతివినిర్మించియతనికిం ♦ కితముసేయు, మఖిలశుభములుగలుగునీ ♦ కతనికృపను.

వ. అని సబహుమానంబుగా విద్వజ్జనం బానతిచ్చిన నేనును మహాప్రసాదం బని వారల వచనంబు లంగీకరించి పరమహర్షతరంగితాంతరంగుండ నగుచు నవ్విరించిజనకునకు ముఖోల్లాసకరంబుగా భోజకన్యాపరిణయం బనుమహాప్రబంధంబు రచియించి యీ కృతికి నపరిమితకృపారసపాలుండును, నాశ్రితభరణశీలుండును నగుగోపాలుండే నాయకుండు గావలయు ననుధ్యానావసాయంబున నమ్మహాత్మునకును. ౪౫.

షష్ఠ్యంతములు.

క. శ్రీరుచిరదివ్యదేహున, కారూఢపురాణవాక్య ♦ యదూద్వహునకున్
గారుణ్యాపరీవాహున, కారుణ్యులసద్దృగబ్జ ♦ హతమోహునకున్. ౪౬.

క. కరుణాశరధికివికలిత, తరుణాశరధికిసమగ్ర ♦ తరశరధికిన
త్వరితభుజంగాశరధికి, నిరవధిగుణనిధికిశుభద ♦ నిజసన్నిధికిన్. ౪౭.

క. చాణూరక్షోణీభృ, త్ప్రాణగరుద్విదళనైక ♦ పరసురపతికిన్
వాణీశగ్రావణీగీ, ర్వాణీవరవర్ణనీయ ♦ వైభవధృతికిన్. ౪౮.

క. సద్గోహాత్తరత్నోచిత, మద్గోర్జితపుత్రులకును ♦ బ్రత్యర్థివసా
కుక్షింభరిశాత్రేయుక, శిక్షితమఘ్నాపుధరశేఖర ♦ జిద్గాత్రులకున్. ౫౦.

క. బ్రాజితబలజిద్రమునకున్, బ్రీజితసుద్రమునకుఁ గాంది ♦ శీకన్యపపున
రోద్యజితభద్రమునకున్, హ్యాజితభద్రమునకునరిస ♦ గుణముద్రునకున్. ౫౧.

క. శాకావమానుశేముషు, శాంభరిశిఖరసంత ♦ తాస్వాదకళా
భోధనకలలునకున్ బహు, గోధనలోలునకుఁగపట ♦ గోపాలునకున్. ౫౨.

వ. సమర్పితంబుగా నా యొనర్పం బూనిన భోజకన్యాపరిణయం బను మహాప్రబంధంబు
నకుఁ గథాక్రమం బెట్టి దనిన. ౫౩.

శా. శ్రీగోపాలకస్త్రైకలోలుఁడు పరీ ♦ క్షిద్భూమిపాలుండు స
ద్యోగప్రాజ్ఞచరిత్రువ్యాసమునిపు ♦ త్రుం జాఁబిరోపిపానిప
ద్యోగీర్వాణులు మెచ్చ భోజనృపక ♦ న్యాం దెచ్చి ముక్ కౌరియే
లాగర్థిన్ బరిణయం జేఁ దెల్పుమనిన ♦ లక్కీ దాపసుండిట్లనున్. ౫౪.

మ. కలశత్నాలకళాలకేతనపటా ♦ విర్భూతవాతాహతో
చ్చలితాంభోధరగర్భనిర్గళితవం ♦ నచ్చంచలాశేముషీ
కలనాకర్షదధర్మహర్మ్యవిచర ♦ త్కాంతానితాంతప్రభా
కలితంబై యిలనొప్పు ద్వారవతినాఁ ♦ గాఁబట్టణం బెంతయున్. ౫౫.

తే. లోనికోటయొవలయాద్రి ♦ దానికవలఁ, గలుగుబలుకోటబ్రహ్మాండ ♦ కర్పరంబు
పరిఖజలపూరమవలియా ♦ వరణజలము, తోఁపులవ్వలి యురులునై ♦ తోఁచుఁబురిని.

క. సన్నుతనవరత్నమ్ముల, కన్నగరంబునికియగుట ♦ ననపాయతచే
మున్నిచ్చటఁబోఁగా, పున్నాతంబమరఁబరిఖ ♦ యొప్పంబురికిన్. ౫౬.

సీ. ఆనగరంబువప్రమున ♦ కావృతియైనయగడ్తతిరువనం
భోనిధిసారుసేర్పఁబుసఁ ♦ బొంకముగామిఁ బ్రజల్ భ్రమింపఁగా
నావలినోద్భవుండు సహా ♦ జాంబునిధిన్ జలనీలి కాముషిం
బూనిచిముద్రవేయఁగన ♦ ముద్రము నాఁ జను వార్ధియిప్పుడున్. ౫౭.

తే. తటఖచితపద్మరాగసం ♦ తానదీప్తి, నలుముకోనఁగఁ గెంజిగిఁదాల్చి ♦ జలము పాలుచు
నిచ్చఁగల్యాణముసుబురిఁ ♦ బచ్చతోర, ణంబుతనరంగఁదగువసం ♦ తంబనంగ. ౫౮.

తే. ఉరిరిబంగరునిగనిగల్ ♦ చవులఁగమరఁ, బొపలు సౌధంబులెపుడున ♦ ప్పరమునందుఁ
బన్నగలక్ష్మికటితటిఁ ♦ దాల్చినట్టి, మేలిమొలనూలిగంటల ♦ చాలనంగ. ౬౦.

క. మగరాసంతతి మేడల, నిగనిగలందనరు చట్టి ♦ నీరేజాస్యల్
తనుపాలికవలిఁ జూడమిన, మనువలగతిఁ బోలుతురనుప ♦ మానవ్రేలన్. ౬౧.

సీ. సారహీరప్రభా ♦ సౌరాపగాలోక, నాగూఢసురతాప ♦ సాంద్రతములు
భుజగభుక్మణివిభా ♦ పూరఘనాసాంధకార, మందనమానధురీణ ♦ మైత్రకరులు
శతమఘరత్నచం ♦ చద్దీప్తనీలాబ్జ, హారహరోత్సుకవర్గ ♦ యామవతములు
ప్రస్ఫురంగవర్గోత ♦ పాటలోహితవప్ర, కురువిందమాద్యద్దివ్య ♦ కుంజరములు
పంచరత్నంచితాద్రిగాన్న ♦ సత్ప్రాకారాశ, చైకిరశశాంకదర్పక ♦ జాతహర్మ్య
నికటవరదుమధ్యనత ♦ నిఖిలభీము, లస్మితద్భృగర్జితోఖంత ♦ తోరణతతులు. ౬౨.

చ. పురబహిరంగణస్ఫురిత ♦ పుష్పవనీలసమానసూనబం
ధురమకరందబిందుచయ ♦ తుందిలమందవనట్టళింద మే
దురరవభృత్తపారరవ ♦ దుర్భరనిర్ఝరపాతపోతసం
కరగతిఘూర్ణహంసబుమ్మ్రుసు ♦ గంధవహాంబురుహంబురంబునన్. ౬౩.

క. తేజమునున్నతియుంగని, చేఁజేరెడుఘనులతగులు ♦ వీడని వేడ్కన్
రాజులకున్ దద్పరిగ్రహం, రాజులకున్నెన్నజనుగుచు ♦ రాజిలునెపుడున్. ౬౪.

సీ. సత్త్వసంపదరాజ ♦ సముతేనిచతురాస్య, లాసురాలయమెుంద ♦ నట్టిబుధులు
తమిఁ బూనితేజముల్ ♦ చెఱుఁగనిసూరులు, నరసంస్తుతికిఁ బోని ♦ పురుషవరులు
నుగ్రభావముఁ జెంద ♦ కుండుసర్వజ్ఞులు, సద్ధర్మమెుదలని ♦ జాతవేదు
లురుగురుభక్తినే ♦ మఱచికళానిధుల్, పక్షపాతములుఁ గొ ♦ ప్పడనిద్విజులు
సకలశాస్త్రార్థనిశ్చయా ♦ వికలహృదయ, యోగ్యవైరాగ్యసంతతా ♦ భ్యుదయాధిక్య
తాపనీశ్వరదానధా ♦ రాప్రవృద్ధి, దీపకరుసౌరయప్వరి ♦ విప్రవరులు. ౬౫.

ఆ. కొడుకుతంపనాల ♦ గొడవలనూరూర, దినముఁ దిరుగుచుండుఁ ♦ దనకులంబు
నడుమవప్రయోజ ♦ నంబయ్యోనని బ్రహ్మ, నగుదురచటిబ్రాహ్మ ♦ ణప్రవరులు. ౬౬.

ఉ. ఆనగరిన్ మహీసురు ♦ లహర్నిశముల్ రచియించమించుహో
మానలధూమమభ్రమున ♦ నభ్రతఁ గప్పడు భర్మహర్మ్యసం
తానములన్ మెలంగునెలఁ ♦ తల్ నెఱమించులుగాఁగ వారెవం
బూనినముత్తెపుంబసర ♦ ముల్ వడగండులునైతనర్చుఁగన్. ౬౭.

సీ. అనిలోనవోకిపట్లు ♦ వెనుతియ్యరని కాక, శతమఖాత్మజులంచుఁ ♦ జాటరాదె
పుణ్యజనాళినో ♦ ప్పటకోపరని కాక, దశరథాత్మజులంచుఁ ♦ దలఁచరాదె

ప్రథమాశ్వాసము.

బహుముఖవ్యాహార ◆ పరత శేషుని కాక, క్రౌంచదారణులంచు ◆ నెంచరాదె
భీష్మునివడిఁదాఁకి ◆ బెదఁకిపోరని కాక, పరశురాములటంచుఁ ◆ బలుకరాదె
పేరెనఁబోల్తురెపురుషుని ◆ స్ఫోటవిజిత, శాత్రవమహాకశత్రక ◆ శత్రునేత్ర
వికసపత్రుజలాంభోధి ◆ వృష్టిఘటక, ఘనయశశ్శ్రితకరులైన ◆ క్షత్రవరులు. ౧౮.

ఉ. నవనిధినాథుఁడీతఁడను ◆ నామముఁబొల్చియుమిత్రుఁడెంతయున్
ననుపమదుష్టక్షత్త్రునిని ◆ నంబునుగ్రమ్మరఁజూచు దుండుఁడా
నవనతిమైనబేరుఁడని ◆ యాదకులన్ సయితంబుఁబ్రోతురా
వివిధచిరత్నరత్నధన ◆ విప్రతివశ్యులు వైశ్యులప్పురిన్. ౧౯.

తే. అతులబలవృత్తిపేరికి ◆ హాలధరుండొ, యొకఁడు నవద్వ్యముసలిగా ◆ కుండెనేని
యనఁగఁగ్రుషితోషితాఖిల ◆ మనుజులగుచుఁ, గీర్తిభరియింతురప్పురమునం ◆ గ్రుడులవీట.

మ. కరబ్రాతాప్రమనుద్వైకీర్తమయి మే ◆ ఘుంబంగ్రమూలంబులన్
శరణంబంగీకరించినపోష్యనటన్ ◆ స్తంబేరమవ్రాతముల్
వరగంధస్వాయనిర్గతనదజల ◆ ప్రత్యగ్రగంధోత్కరం
భరడింభస్థలవంశినాపముల్ప్రే ◆ మంగూర్పనత్యుష్ఠతిన్. ౨౦.

తే. పరగనస్పష్టనీలాభ్ర ◆ పటలిఁబోలువ, సోగమెఱుపులువరుసరాఁ ◆ జుట్టుకొనిన
కరణిఁదనరారుబంగరు ◆ కట్లమెఱయు, దంతములవాడిభద్రదం ◆ తావళములు.

ఉ. అతిజవయుక్తిచేఁదమకు ◆ నాశుగమెంతయుఁదక్కనౌటఁదా
మతిఁదలపోయుకవ్విభిస ◆ మానసమాహ్వయుఁగానొనర్చె నే
గతియునిమేలెయంచునవ ◆ గంబలెమోమువాంచియుంఘ్రులన్
నతతము నేలఁద్రవ్వికొను ◆ సైంధవసంఘము తత్పురంబునన్. ౨౩.

స్రగ్ధర. కనఘాయామాంచికత్వ ◆ క్రమపరుఁడోకఁడో ◆ కళ్ళదుఁడెండొకటుంగ్రముల్
గనుపట్లన్ విక్రమస్త్రీఁ ◆ గనియులకపలిన్ ◆ గ్రక్కునన్ వ్రాలకంటే
య్యవసింపఁ బ్రోద్భవస్త్రీ ◆ నడపఁగఁగలవాఁ ◆ డంచునయ్యంగమాలిన్
వనమాలిన్ గిలిగేశిన్ ◆ వడిఁగడఁగినరుగన్ ◆ వాపురంబుల్ దినంబున్. ౨౪.

ఉ. తమనిమవాలుకీల్జడలు ◆ దంచితకీర్తిభుజంగకోటికిన్
దమినిగిడింపఁగాఁదమను ◆ ధామధురాధరపత్మరాగవి
భ్రమములుపల్లవాళికను ◆ రాగపుసంపదపెంపునింపఁగా
నమరుచురప్పురంబునన్నొ ◆ యారులువారసతుల్ కళావతుల్. ౨౫.

సీ. వలరాచజగడాలఁ ♦ గళలంటికరఁగించు, జాణయీ సంపూర్ణ ♦ చంద్రవదన
తరితీపుఁజెయ్యులఁ ♦ దమినిగిడింపఁగాఁ, జాలునో యయ్యారియీ ♦ నీలవేణి
ప్రౌఢప్రౌఢకాంతనే ♦ ర్పులకూటమి ఘటించు, కొమ్మ యీ జక్కవ ♦ గుబ్బలాడి
కనుఁగొనినంతనే ♦ మనసు పుట్టఁగఁ జేయుఁ, ప్రోడ యీ జాళువా ♦ పైఁడిబొమ్మ
యనుచుఁ దమలోన నిజవిభ్ర ♦ మాతిశయముఁ, గని విటులు చిత్రవాక్యసం ♦ గతుల నాడి
హావభావవిలాసవి ♦ హారపరత, వెలవెలందులు బొలుతురు ♦ వీటియందు. ౨౬.

సీ. కమలంబు మూరొత్తఁ ♦ గా వచ్చు నేయన్నఁ, జిలి నెమ్మిగమ్ములు ♦ ద్రిప్పికొనుచుఁ
జిగురింటి చూడంగ ♦ నగునటే యనఁగఁ గెం, గేలిసైగలనంటుఁ ♦ గేలదనుచు
నలరుబంతులు మూడ ♦ నగునటే యన జాలు, జిలుఁగుపయ్యెదఁ జక్కఁ ♦ జేర్చికొనుచు
మంచెన విరియొల ♦ మాటెదేయననటు, పైఁటకొంగుం గెమ్మోవి ♦ మాటికొనుచు
విటుల నర్మోక్తులెఱిఁగియ ♦ న్విత మునుకును, దారిదంబడ నటులనే ♦ తమవిలాస
చేష్టలను వారికోర్కులు ♦ చిగురుద్రొక్క, నలరు లమ్ముదురక్కట ♦ నలరుఁబోండ్లు.

ఉ. పల్లవరాగ యుక్తములు ♦ బంతులు రెండిపపైఁట వాటుగా
నల్లనమాటి యొంటిపని ♦ మమ్మునకొందు రెకొమ్మప్రౌఢపూఁ
గొల్లగఁ బోఁ మనొక్కరున ♦ కుఁ గయికాను కసేతు గానవా
మొల్లమినిబ్బడిత్తునవి ♦ ముట్టఁగనిమ్మనసైఁగనవ్వుచున్. ౨౮.

క. పూవులు విలుతురు శమతము, పూవులు యువకోటికిన్ గ ♦ డింది తమకమున్
గావింపఁగఁ బురవనితలు, భావింపఁగ మరునిబిండి ♦ బారుం బోలెన్. ౨౯.

క. అప్పురము నేలుఁ గృష్ణుఁడు, గప్పురపుర్ రజము వ్రాలెఁ ♦ గడఁగె నిజయశం
బుప్పతిలి దెసలఁ గప్పిక, కప్పతి నతులకు దుకూల ♦ కోటి ఘటింపన్. ౩౦.

సీ. ఘనమైన ధృతిచేత ♦ జనులనందఱఁ బ్రోచి, తా మేటివిఖ్యాతిఁ ♦ దనరఁ గాంచి
భూదారమహిమచేఁ ♦ బొగడొందె జనముల, నరసింహవిస్ఫూర్తి ♦ నుతవణించి
బలినిరాకరణత ♦ త్వరితవన్నియకెక్కి, శరణాగతత్రాణ ♦ బిరుదమూని
భూవరదానైక ♦ బుద్ధిచే విలసిల్లి, కలిమినసంతభో ♦ గములనలరి
వెలయు లోకజిదాటోప ♦ విభవమునఁ, ధర్మసంస్థాపనార్థమై ♦ దాడివెడలి
తనరు బహురూపధారణో ♦ దారవీర, ధర్మమయహారకంకణ ♦ ధారిశౌరి. ౩౧.

శా. నీలాంభోధరభాసురాంగుఁడు నళి ♦ న్నీరేజపత్రోల్లస
ద్రోలంబాధక నీనికావిలసితా ♦ ఘూతైకశృంగారభా

న్యాలీఢా నవసాయకప్రణిహితా ♦ ద్యంతా స్త్రీజ్జోదయో
ద్వేలాంభోధిల సద్దయాకరుఁడనన్ ♦ దీపించుఁగృష్ణుండటన్. ౩౨.

సీ. అర్ద్రాంతరంగత ♦ నలరునీతఁడటంచు, ద్విజరాజుసాక్షిగాఁ ♦ దెలుపవచ్చుఁ
గరుణారసాపూర్ణ ♦ కలితనేత్రుఁడటంచు, భానుఁడుసాక్షిగాఁ ♦ బలుకవచ్చు
బవతమోవిపినవ ♦ ప్రౌఢవక్తృఁడటంచు, ననలుండుసాక్షిగాఁ ♦ నాడవచ్చు
సకలజీవావన ♦ ప్రకటధుర్యుఁడటంచు, శ్వసనుండుసాక్షిగాఁ ♦ జాటవచ్చు
నారవల్లవిహృదయమ ♦ గ్నపారేకరుణ, మేలువిమలతభక్తిరవి ♦ వాలమహిమ
యంగనుతికెక్క నిజభక్త ♦ వనమనూజ్ఞ, మాధవుండనఁదనరుర ♦ మాధవుండు. ౩౩.

క. ఈకీర్తిననెరయుగుణతి, భూరితరఖ్యాతి నెగడఁ ♦ బొలుపు నీతిన్
ధారుణి మెఱుఁగననారిత, సారతరైశ్వర్యపుర్య ♦ చర్యలనుండున్. ౩౪.

తే. ఉండుతఱినొక్కనాఁడతం ♦ డుదయవేళ, నతులగాయకరచితగీ ♦ తామృతంబు
నలమిపోషితకరవా ♦ గమృతరసము, చెవులపండువుసేయను ♦ త్సవమువిూఱ. ౩౫.

క. శేషీకృతహరమున్ వెలువడి, బాలామణియోర్తుపసిఁడి ♦ పావలు దొడుగన్
వేగాగతివరిగిమణీ, జ్వాలావృతమైనయుబ్జ ♦ చప్పరమందున్. ౩౬.

క. అంగనలుంచినచొక్కపు, బంగరుపీటన్ వసించి ♦ బహుమతియలరన్
ముంగలఁబోఁచుమహీసుర, పుంగవయోగమునకువినయ ♦ మునఁగేల్మోడ్చెన్. ౩౭.

తే. కేలుమోడ్పుఘటించిబా ♦ గాలొంగి, పనిచితినచెక్కుటద్దంబు ♦ ప్రభలుమేలొ
దినప్రభమేలొపరికించి ♦ తెలుపుమనిన, దారినొక్కనారిపట్టిన ♦ దర్పణమున. ౩౮.

సీ. చిగురాకుమోవిపైఁ ♦ దగుపచ్చిపలునొక్క, నిడువాలుఁగన్నుల ♦ నిదురసొక్క
కొనగుబ్బపోటునఁ ♦ గుమ్మైపోయినయక్క, నెలవంకఁబచరించు ♦ తళుకుఁజెక్క
చిటిలుగంధముతోడి ♦ జీనిసర్పెనచిక్క, మిసిమిదుప్పటిఁదోఁను ♦ పసపుటెక్క
పూవింటిదొరకయ్య ♦ మునఁగోఁచుబలుటెక్క, లెతిఁగించుశృంగార ♦ భరమునిక్క
నెరయఁగనుపట్టుతనజాడ ♦ నీడఁజూచి, మొలకనవ్వులుగనుదోయి ♦ మొలకలెత్త
మేటిసొగసునమీసాలు ♦ దీటికొనుచు, శౌరిపలుదోమికొనియెనొ ♦ య్యారముగను.

మ. ఒకనారీమణియిచ్చుకేలఁదనకే ♦ లొంటించిలీలాగతి
న్వికచాంభోయహాలోచనుండపుడుసా ♦ ద్రిభూతనీలాక్షత
న్వికటానద్ధసమృద్ధహీరమణిరు ♦ గ్భిరేజమిత్రాత్మజా
ప్రకటాకాశధునీనిదానసదనో ♦ పాంతంబుస్నానార్థమై. ౪౦.

శా. భామల్ రెండవ లక్ష్ములన్ మణులఁ ◆ దా పాత్రమ్ములం బూనుచున్
నామోదాతిహిమాంబువుల్ గురియఁగ ◆ బ్రాత్తుం డెసంగంగఁ దున్
సోముండచ్ఛుఁడు సాంధ్యరక్తిమలచే ◆ సొంపొందఁ బ్రాక్పశ్చిమ
స్థేమ క్రీలను జెందఁ జుక్కగమితో ◆ దీపించు కన్పట్టెనాన్. ౯౧.

ఉ. మజ్జనశాలనిల్పి చెలు ◆ మారిమలప్పుడు పైఁడికుండలం
బొజ్జఁగి నీరు నించియతి ◆ కోమలవాణి రసాలపల్లవా
సక్తిని మై చెలంగఁగను ◆ చైలఫలానతమస్య భాగ్యులై
సజ్జకుఁ జేరి మజ్జనము ◆ సాటిలఁ జేసిరి కంసవైరికిన్. ౯౨.

చ. మదనపితం డిటత్సముదు ◆ మంత్రపురస్కృతిఁ గొంకరీతి మై
పదములవారి పూరమున ◆ సంప్లుతుఁ డైతదనంతరంబునన్
మదవతి యోర్తు పావడను ◆ మైతడిఁ దొల్తఁగఁ బాత్ర నస్త్రమున్
సుదతియొకర్తు వేయుసఁగఁ ◆ జొప్పడ రన్ ధరియించి యంతటన్. ౯౩.

ఆ. శాతకుంభపీఠ ◆ సజ్జకృతాసన, లసితచిత్రకంబ ◆ లంబుమీఁద
హర్షమొదవ నప్పు ◆ డాసీనుఁడై నిత్య, కర్మవిధులు నెర్చెఁ ◆ గంసవైరి. ౯౪.

సీ. స్వస్తికాసనయుక్తి ◆ సమకూర్చి యామీఁద, భుజములుఱమ్మును ◆ బోడవు చేసి
కరములూరువులందు ◆ ఘటియించి పొందుగా, నాసాగ్రమున దృష్టి ◆ నాటఁ జేసి
పవనకుంభకవృత్తి ◆ బంధించి భుజగక, న్యకనిద్రమేల్కొల్పి ◆ [illegible]
గ్రంథులు సడలించి ◆ కమలముల్ భేదించి, వేయురేకులతమ్మి ◆ విప్పుకొలిపి
యందుఁ బ్రకృతిపురుషులకుఁ ◆ బొందుగాఁగఁ, జేసి తద్వ్యాప్తిసంప్రాప్తిఁ ◆ జెంగియందు
మీఁదఁ దాన్మాత్మ్యసంపత్తి ◆ మెఱసియుపుడు, జపవిధానంబుఁ జేసెను ◆ జక్రధరుఁడు.

చ. తనకధివాసమై తనరు ◆ తామరసాప్తుని బ్రహ్మభావనా
వినుతిఁ బ్రహృష్టుఁ జేసి తను ◆ విప్రజనావళి కెల్ల శక్తితో
ధనమణిగోహిరణ్యవసు ◆ ధాముఖదానములాచరించి చ
క్కనికనకప్రపీఠమునఁ ◆ గంసవిరోధి వసించియుండఁగన్. ౯౫.

తే. చేరియలశౌరి యాదల ◆ నారయొుకతె, హీరమకుటంబు నిలుపను ◆ దారయు మల
మీరెఁ దనదిభూరిలావణ్య ◆ నారజలధి, పూర్ణమునఁ దోఁచు శశిబింబ ◆ మోయనఁగ.

తే. కలికిమృగమదతిలకంబు ◆ కలికి యొుకతె, కృష్ణు మొగమున దిద్దిన ◆ నెసఁగె ముఖముఁ
గమ్మవిరిదమ్మి తావికిఁ ◆ గ్రమ్ముకొనిన, గండుతుమ్మెదపోంకంబు ◆ గడలుకొనఁగ. ౯౭.

ఉ. కలుములనీనుకల్కి నును ◆ గబ్బిచనుంగవ రాపుపోటులన్
విలసిలియింద్రనీలమయ ◆ విస్తృతనవ్యకవాటపాటవో
జ్జ్వలమగునమ్మురాంతకుని ◆ శాలపుటమ్మునముత్తియంపుఁబే
రులుదగె నక్తినీరజవి ◆ రోధిసుధాకణమాలికాకృతిన్. ౯౯.

క. కసపసుభరించు కరమున, కసఁగానుభరించులీల ◆ రాజిలెఁదాల్పెన్.
ప్రతిమాల కౌస్తుభమణిరూ, దవనఁ శాంభోధిశీత ◆ ధాముఁడు గడకన్. ౧౦౦.

ఉ. కోమలి మోహనంపువముఁ ◆ గుంకుమతోడను గూర్చియాంతన
త్తామరసాక్షు మైనలఁదఁ ◆ దద్దయు నొప్పు మనోహరాకృతిన్
సోముఁడు నీరజాక్షుఁడును ◆ జూచ్కులయందు వసించియుండుటన్
గోముదిఁగూడియాతపము ◆ గ్రమ్మి వెలింగెడు నంద మొందుచున్. ౧౦౧.

చ. దలనపరత్వమస్థిరత ◆ సత్పథరోధముఁ గాంచిచంచలల్
జలదము నాశ్రయించుటిఁకఁ ◆ జాలునటంచుఁ దలంచి శాంతిచే
నలరిసదాశ్రయుండయిన ◆ యచ్యుతునెమ్మెయి నాశ్రయించెనాఁ
జెలఁగెఁ బదీసుభద్రమయ ◆ చేలవిశాలమయూఖమాలికల్ చ. ౧౦౨.

వ. ఇవ్విధంబున ననేకమణిమయభూషణజాలంబుల మనోహరమాల్యాంగరాగంబులం గన నలంకృతుం డై, ఇరుగడల నుత్తరాసమ్ముముల కరకమలదేదీప్యమానధవళచామరప్రభాకలాపంబులానవకుముదవనీబంధుబంధురకళావిలాసంబుల చందంబునఁ బరిఢవింప భూసురపర్వ లాసంగు దుర్వాంకురయుతాక్షతంబు లుత్తమాంగంబున ధరించి యొక్క వేదండయాన కైదండఁ బూని మందమందగమనంబున మందరధరుండు కక్ష్యాంతరంబులు గడచి హీరప్రభామృణాళసముదయత్పద్మరాగరుచిఁ బాండురాకారారవిందంబుల నధివసించుచు, మిళిందసందోహంబులం బ్రేణి సేయుచుఁ బరిఖచిత్రతదంతరాళప్రతిఫలితబలభిన్మణివితానంబులును, బలభిన్మణివితానంబు లిందీవరసందోహంబులుగాఁ దలంచి కర్ణావతంసములకై చిదుమ గమకించి యచటి కేతెంచుసుధాంశుసీమంతినీనివహంబుల హాసువునఁ దేజరిల్లు రత్నపాంచాలికలం గనుంగొని సరోవరప్రక్షివారలపయిం గవయఁ బురడించుసేన వెల్లువల యుల్లాసంబు నెరపుచు నెగయుముక్తాఫలసముల్లసితరంగవల్లీసముదయంబును రంగవల్లీసముదయనిచితవికసితచారుకోరకనివహవిరాజమానంబు లగునలరుల కాంతులు విరియం బొందు నిగనిగ లనుపండువెన్నెలల మెండునకు బెండువడి ముకుళితంబు లగుపుండరీకషండంబు లనం దగినప్రభాతదీపకళికలఁ దివియోటకుఁ దత్తఱంబున మెలఁగుసుదిగంపుప్రత్తరులమంజీరనినదంబుల సను

రించుజలవిహంగమసరోవరంబులకుం జొక్కి వియచ్చరపథంబుననుండి యచ్చటికిం డిగునంచపిండు వా౽ దగునుల్లోచసముల్లసితసితవసనవిసరప్రతిఫలనసాంద్రతరచంద్రకాంతమణిమయస్తంభంబులను, చంద్రకాంతమణిగణప్రభాంకూరంబులను, పికస్వరకైరవవారంబులను, పరిపూర్ణంబు లగుమనోరసకణమ్ములం దగినతదంతరాళబింబితగోమేధికప్రభాంకురంబుల నలంకృతం బగుకమలాకరం బనం దగి కమలాకరంబయినయాస్థానమండపంబులు ప్రాప్తించి సముంచితచిరత్నరత్నఖచితసింహాసనంబునం జేకొలగంబుండి బలభద్రసాత్యకిప్రభృతిభ్రాతృనివహంబును గృతవర్మప్రముఖబంధుసందోహంబును, దండనాథపురోహితామాత్యవిద్వత్కవిగాయకప్రముఖులును, బలసి కొలువఁ బ్రహృష్టాంతరంగంబున. ౧౦౩.

సీ. ఒకచక్రిరాయసాల్ ♦ ప్రకటవాగ్వైఖరిఁ, జదువుచైదినసరుల్ ♦ చదువుచుండ
నొకచాయఁగరణికుల్ ♦ సకలదేశంబుల, కనుబడికవిలెలు ♦ వినికిసేయ
నొకవంకనుబ్రధాను ♦ లకలంకగతిఁజేరి, పిసినంపుజ్యస్థితుల్ ♦ విన్నవింప
నొకదిక్కునియోగు ♦ లుచితవర్గోరీతి, రాజకార్యప్రవ ♦ ర్తనలు దెలుపఁ
గలితకంకణఘుంఘురుల ♦ త్కారగతుల, రమణులిరుగడవింజామ ♦ రములు వీవఁ
బత్తురుచిత్రైకభాషణా ♦ దరము మెఱయ, నిండుగొలువుండెయాదవా ♦ ఖండలుండు.

వ. అయ్యవసరంబున. ౧౦౫.

సీ. చిఱునాగుపడగల ♦ వఱలుకర్ణములతోఁ, గట్టిననిడుపేలి ♦ కాసెతోడ
వఱమూపుపయిమించు ♦ చలిదిచిక్కముతోఁ, మెట్టినబిసవారు ♦ మెట్లతోడ
నాసికాగ్రమువిూఁది ♦ సాక్షినామముతోడఁ, దనరారుపొన్నెద ♦ త్రాడుతోడఁ
జొప్పడబిగిగొన్న ♦ కప్పుకుళ్ళాయితోఁ, బట్టినయొకకమ్మ ♦ చుట్టతోడఁ
ద్వరితగతిసేగుటకుఁబొంక ♦ పఱచినట్టి, చెట్టుపలకీతినాదలం ♦ జుట్టినట్టి
పిల్లయుల్లియచెఱఁగులు ♦ వెంటనంట, డాయఁజనుదెంచెనొంటరి ♦ బోయఁడొకఁడు.

క. దనుదెంచికనకసింహా, సనమునవెలకొన్నకంస ♦ శాసనునెదుటన్
వినయమునఁ బ్రొక్కిపత్రికఁ, జనవరియుడిగములచేత ♦ సభయతనొసఁగెన్. ౧౦౭.

తే. ఒసఁగినను వారుకృష్ణుని ♦ యొద్దనునిచి, యతనికనుసన్నవానిఁడా ♦ యంగవచ్చి
యెవ్వఁడవునీవుపత్రిక ♦ యెవ్వరనది, రిదియొతింగింపుమనినవాఁ ♦ డిట్టులనియె.

క. కుండినపురినిమ్మీభూమిక, నుండునమాత్యుండుప్రకటి ♦ తోత్సవవార్తా
మండితరేఖయొసంగన, ఖండితమతిరయము మెఱయఁ ♦ గాఁబనివింటిన్. ౧౦౯.

తే. అనిన వానికి బహుమాన ◆ మగ్గలముగ, ఘోటికముఖంబు గానిగ ◆ ఇనిచి యపుడు
తనదు చెలియలఁ గనుఁగొనఁ ◆ దక్షిణంబ, వారు వినిపించి రిటు కమ్మ ◆ వక్కణలను.

సీ. శ్రీమదఖండల ◆ శ్రీసుసంపన్నుఁడౌ, వెన్నునకే నంపు ◆ విన్నపంబు
లిచటి కార్యస్థితి ◆ కెల్లఁ బొత్తు నెస్వామి, వారికి నే విన్న ◆ పంబు నంపి
నాఁడె గా భీష్మక ◆ నరపతి తనపుత్రి, కాయూథయావన ◆ కలితముదము
నుద్వాహ మొనరింప ◆ నుత్సుకుఁడైనయం, వరమునకై రాజ ◆ వరుల నెల్లఁ
బిల్వఁ బంపించె నంతయుఁ ◆ బ్రేమమీఱ, మీరలిటు రాఁగఁ గోరితా ◆ మేరమీఱ
నుత్సుకత మిమ్ముఁ బిల్వంగ ◆ నుత్తరవునో, సంగె విచ్చేయవలయును ◆ జక్రపాణి.

క. అనిపదముపు విన్నపంబును, వినివనజేక్షణుఁడు హృదయ ◆ వీధిన్నిండం
గనుపట్టు కుతుకమింతయుఁ, గనుపడనీఁ డయ్యె నెమ్మొ ◆ గమ్మున నానన్. ౧౧౨.

ఉ. క్రొన్ననవిల్తు తండ్రియిటు ◆ కోరికలీరికలెత్త నత్తఱిన్
బున్నమచందమామయునుఁ ◆ బోల్పసహించినయాస్యసీమను
త్పన్న సుధారసంబనఁగ ◆ భాసిలు తేనగ వంకురింపఁగాఁ
జెన్నని మాటనిట్లనియె ◆ ధీరతమీఱ సభాజనుల్వినన్. ౧౧౩.

తే. ఇపుడు వచ్చిన కమ్మలో ◆ విపులకీర్తి, భీష్మకనరేశ్వరుఁడు కూఁతు ◆ పెండ్లి సేయఁ
దలఁచి రాజుల నందఱఁ ◆ బిలువఁ బనిచి, యందు మీఁదట మనముప ◆ కచటికిపుడు.

ఉ. రమ్మని నాఁడె టంచుఁ గద ◆ వ్రాసినవాఁడు నియోగి యుత్తరం
బమ్మెయినున్న దిక్రియకు ◆ నందఱు మీరలు నిశ్చయించి కా
ర్యమ్మిది యందుఁ దెల్పవగు ◆ నాప్తులు చూచి వచించినట్టి వా
క్యమ్మున నేక దావిభున ◆ కబ్బు సమస్త శుభంబు లెప్పుడున్. ౧౧౪.

తే. అనుచు సర్వజ్ఞుఁ డయ్యును ◆ వనజనాభుఁ, డాడు వినయోక్తులకుఁ జాల ◆ నలరి సభ్యు
లందఱాతని సౌలభ్య ◆ మతి నివినయ, మాతని ప్రియంబుఁ బరికించి ◆ యనిరి మగుడ.

ఉ. నీరజనాభ కార్యముల ◆ నిశ్చయమిట్టిదటంచుఁ దెల్పఁగా
నేరుచువారలుంగలరె ◆ నీయెదుటన్ సకలాంతరాత్మవై
నేరిచినట్టి వారలను ◆ నేరని వారని పించి దిద్దఁగా
నేరిచినట్టి దేవుఁడవు ◆ నీకొకరాయెతిఁగింము నేర్పరుల్. ౧౧౫.

తే. అయినమా నేర్పువితముల ◆ నరసిపలుకు, విన్నసము లాలకింపుము ◆ విశదభంగి
పెంపుమనకంబు పల్కుబ ◆ ప్రీతితోడ, ముద్దుసేయుచు వినుదాని ◆ ముఱవిదారి.

క. త్వరితగతిని పుత్తెంచిన, పురికిం జనియచట భీష్మ ◆ భూపతి యొసఁగన్
దరుణీమణి యగు రుక్మిణి, నరుమగఁ గొని తేర నాకరి ◆ నడుగన్వలెనే. ౧౧౯.

క. కాదని స్వయంవరమ్ము, పాదించిన భీష్మకుండె ◆ పరికింపఁగని
ర్భేదించి సకలనృపతుల, నాదటఁ గొని తెమ్ము నీవు ◆ నందఱు మెచ్చన్. ౧౨౦.

తే. అనుచు సామాజికులు దోఁచి ◆ నట్లు పలుక, బుద్ధిమజ్జ్యేష్ఠుఁ డనె నొప్ప ◆ నుద్ధవుండు
శౌరికను వెన్నఁ జేరియా ◆ సన్నసీమ, వారి వారించి చాతురి ◆ మీఱఁ బలికె. ౧౨౧

ఉ. సేవపటెందుఁ గార్యగతిఁ ◆ జిత్తమునం దలపోసి నీతిగా
భూవర తోడఁ బల్కుటకుఁ ◆ బోలుదు రట్లును గాక నెమ్మితో
దేవర వారు నన్ బహుమ ◆ తిన్ సరివారలు మెచ్చఁ జాల సం
భావితుఁ జేయుటన్ హితము ◆ వాటిల యుక్తమె పల్కుదున్ హరీ. ౧౨౨.

చ. మనుజుఁడు కార్యసిద్ధికయి ◆ మానుప యత్న మొనర్చువేళ నె
మ్మనమున నిశ్చయించి మతి ◆ మంతుల కెల్ల నుసమ్మతంబు గా
నొనరచె నేని దానజయ ◆ మొందును దైవవశంబు గాక తె
క్కొనరఁ తఁ డేమి సేయునని ◆ క్రిందుగ నెంచరు పెద్దలాతనిన్. ౧౨౩.

శా. కృత్యాకృత్యవివేకశూన్యమతియై ◆ కించిజ్జ్ఞుఁడౌ మానవుం
డత్యంతంబును లోభబుద్ధిఘనకా ◆ ర్యారంభముల్ సేయుటల్
ప్రత్యంతాద్రిదరీమిళన్మధురసా ◆ స్వాదార్థపై యాశచే
నత్యుచ్చైర్గిరిశృంగవాసి యుటకన్ ◆ హాస్యించు నట్లౌఁగదా. ౧౨౪.

తే. త్వరితగతి లోకకార్యంబు ◆ దలఁచి సేయ, దానఫలమంద నేరఁడు ◆ ధరణి నరుఁడు
శ్రౌతకర్మంబు సాంగతఁ ◆ జలుపకున్న, సఫలతఁ ఫలింపఁబోదని ◆ ర్ణయము గాదె. ౧౨౫.

ఉ. సూరిజనాభిరంజకుఁడు ◆ సూనృతవాదియు సజ్జనావనో
దారుఁడు లోభమోహమద ◆ దారుణవర్తన దూరుఁ డార్తమం
దారుఁడు విక్రమాస్పదుఁడు ◆ ధైర్యసమగ్రుఁడు నీతియుక్తుఁడున్
భూరివివేకసక్తుఁడగు ◆ భూపతి యేలఁడె దీవులన్నియున్. ౧౨౬.

మత్తకోకిల. భూజనంబులు మేలు మేలన ◆ బుద్ధిమంతుల సంగతిన్
నైజకృత్యము లాచరింపుచు ◆ నవ్యకీర్తి దిగంతముల్
రాజిలన్ సమదారిభీరుల ◆ రాపు సేయఁగ నోపు బల్
తేజమున్ గన రాజు కల్మియ ◆ తిస్థిరత్వము నందదే. ౧౨౭.

సీ. కావున నీగతిఁ ◆ గల్యాణవర్తన, నీతియుక్తతనొప్ప ◆ భూతలేశుఁ
డలరు మహీస్థలి ◆ నవనీతలాధీశ, మాత్రుండవే నీవు ◆ మధువిరోధి
సకలబృందారక ◆ సంఘకిరీటాళి, మణిగణరంజిత ◆ మహితచరణ
నిఖిలలోకంబుల ◆ నీవెఱుంగ సమిట్టి, యర్థంబుగల దిదే ◆ శాంతమైన
నైన నేఁ జేయు చిన్నపం ◆ బవధరింపు, కుండినపురాధిపతి చేత ◆ నుండి వచ్చి
వారు పలికినయర్థంబు ◆ సారఫణితి, విశదభంగిని వివరింతు ◆ విమలచరిత. ౧౨౮.

సీ. బంధుసమ్మతిమీఱఁ ◆ బద్మాక్షి రుక్మిణిఁ, బెండ్లి సేయుటకునై ◆ భీష్మకుండు
దలపోయునప్పుడు ◆ తరుణికిఁ దగునట్టి, వరుఁ డెవ్వఁడన సభ ◆ వారలెల్ల
భవదీయగుణములు ◆ ప్రకటించి శౌరికిఁ, గన్నియ నిచ్చి జ ◆ గద్ధితంబుఁ
గావింపుమన రాజు ◆ గరము సంతసమొందె, విని రుక్మి యనెడు న ◆ వ్విభునిసుతుఁడు
చాలు వెఱమాటలిఁక శిశు ◆ పాలుఁ డుండ, బాల నన్యులకీయంగ ◆ నేల యనియి
రుతెఱంగులమాటల ◆ కేమి యనక, మహిపతి స్వయంవరము సేయ ◆ మదిఁ దలంచె.

మ. మనుజాధీశుతలంపుఁ గైకొనక దు ◆ ర్మానంబుతో రుక్మి దు
ర్జనుఁడై నట్టిసుయోధనార్కజజరా ◆ సంధాదులం గూడి చై
ద్యునకే నిచ్చెద నాసహోదరి నిశా ◆ రోత్సాహబాహాబలం
బునఁ గాదంచుఁ గడంగు మన్నె దొరలం ◆ బోకార్చెదన్ బేర్చెదన్. ౧౩౦.

క. అనియలవిగాని క్రొవ్వునఁ, గనుఁగానకయున్నవాఁడు ◆ ఘనమూఢమతిన్
జననాథసుతుఁ డటంచున్, వినఁబడియెను మఱియుఁ బెక్కు ◆ వితములనిచటన్.

ఉ. కావున మీరలందరుగఁ ◆ గ్రందుగ భీష్మకరాజనందనన్
భూవరులెల్లఁ గూడికొని ◆ పోరికి నుద్యతులౌట సిద్ధ మం
దే వగ నిర్వహింపనగు ◆ నెవ్వగఁ గన్య గ్రహింపఁ గాఁదగున్
దేవర యీహితంబు లెదఁ ◆ దిన్నఁగ నెన్ని కడంగ మేలగున్. ౧౩౨.

క. అని యిట్లుద్ధవుఁ డాడన్, విని బలదేవుండు క్రోధ ◆ విహ్వలమతియై
యనిమొమధుమదవిఘూర్ణిత, కనదాయతలోచనముల ◆ కడఁగెం బడరన్. ౧౩౩.

శా. ఏమేమీ హరి కిత్తుఁ గన్నె నని ధా ◆ త్రీశుండు చింతింపఁగా
నామీఁదన్ మఱి రుక్మి చైద్యునకుఁ దా ◆ నర్పింతు నంచెంచె నా
భామారత్నము నింత క్రొవ్వగలదా ◆ బాగాయెఁ గా యిచ్చుటన్
రాముండుండు పెఱుంగఁడో యెఱిఁగియున్ ◆ బ్రాణంబు లేయొల్లఁడో. ౧౩౪.

క. కుండినపతిగన్నీ యుష్ణీ, కుండిన నేమాయెమాయ ♦ యోయువిరియనిన
ట్లుంచఁబటుచండబలనో, గ్దండహలుంచనయి మేన ♦ తరుణిఁ గొత్తుక్. ౧౩౫.

తే. అప్పుడచ్చోటఁగలిగిన ♦ యవనిపతులు, మనుజమాత్రుని గానన్ను ♦ మదిఁదలంచి
కథఁగిలేని యాఁ గాంతును ♦ గాక నాదు, ముసలదండసముద్దండ ♦ పసరణంబు.

మ. ముసలాభూతవిశీర్ణశాత్రవకుభృ ♦ న్మఖోత్థిత్తమాంగచ్ఛటా
ప్రసరద్రక్తములానిభూతతతులా ♦ ర్వక్ బర్వగంధర్వహ
స్తిసమూహంబుపనాతి పంచయముధా ♦ త్రిక్ జాపక ట్టైవడక్
వెసఁగ్రీడింతునుహాహవంబునభుజా ♦ విస్ఫారశౌర్యోన్నతిక్. ౧౩౭.

క్రౌంచపదవృత్తము. క్ష్మాతలనాథ, వ్రాతమునాకైఁ ♦ గదనమహోన్నతిఁ, గడఁగిరయేనిక్
శాతహలాగ్ర, స్ఫ్యూతశిరోధి ♦ ప్రవదురుధిరా, చ్ఛాదితవృత్తిక్
గాత్రలీలక్, ఘాతలవ్రాలక్ ♦ గనుఁగొనిమనమునఁ, గలఁగుచుఁజైద్యుం
డాతురుఁడౌ నటు, లాతతశౌర్యం ♦ బమరులువొగడఁగ, నతివను దెత్తుక్.

క. అతివఁ గొని తెచ్చియీగతి, నతిశయితప్రీతినిత్తు ♦ హరికిక్ దైత్య
ప్రతతింజయించిభూపతి, పింత మతినింద్రునకొసఁగును ♦ పేంద్రునిలీలక్. ౧౩౯.

తే. ఇట్లు బలభద్రుఁడాడెను ♦ హితతమోక్తి, కంతయును నెమ్మనమ్మున ♦ సంతసించి
యతివ చేసినయట్లన ♦ మతిఁదలంచి, భేరి మ్రోయించెహరియాత్ర ♦ బోరుకలఁగ.

సీ. అంబుజేక్షణుఁడంత ♦ నధికారులనుజూచి, యెల్లి కుండినపురి ♦ కేగవలయుఁ
గావునరథరథ్య ♦ కరిపదాతివ్రాత, మాయతమైయుండు ♦ నట్లు సేయుఁ
డనుగతులయివచ్చు ♦ నఖిలసామంతులఁ, బిలిపింపుఁడిపుడచా ♦ రులనుబంచి
పటకుటీరకటాహ ♦ పటుకటాదుల నెల్లఁ, దోడ నెకొని తెచ్చు ♦ జాడ నెరపుఁ
డతులమణిమయబహుభూష ♦ ణాంబరములు, కుంకుమపటీరకాశ్మీర ♦ సాంకవాబ్జ
మృగమదకరండతండముల్ ♦ తగువితానఁ, బూని తెండని శ్రీకృష్ణుఁ ♦ డానతిచ్చె.

తే. ఇట్లునియమించి యమర్యాద ♦ వేశ్వరుండు, హితపురోహితసామంత ♦ నృపుల నెలమి
వీడుకొలుపఁబంచితానును ♦ విభవమెసఁగ, రహిఁజెలంగెడునంతఃపు ♦ రమునకరిగె.

శా. ఈరీతిన్నగరంబుఁజేరికమలా ♦ ధీశుండుమాధ్యాహ్నిక
ప్రారంభంబులునిర్వహించివిబుధా ♦ ర్చల్ దీర్చి సద్భక్తిమై
భూరిబ్రాహ్మణపూజయున్నెరపియం ♦ భోజేక్షణానీతశ్రీం
గారానర్ఘమణిప్రపీఠమునవే ♦ డ్కల్ మీఱఁగానున్నెడక్. ౧౪౩.

సీ. అంగనామణియోర్తు ♦ బంగారుపళ్లెంబుఁ, దెచ్చియుంచఁగ నొక్క ♦ మచ్చెకంటి
తెలివిచ్చు నోగిర ♦ మొలకపప్పును గూర, లూరుబిండ్లును జారు ♦ లూరుగాయ
లంబళ్లు శిఖరలు ♦ నావపచ్చళ్లును, బరమాన్నమును గల ♦ వంటకంబు
వరుగులప్పడములు ♦ వడియముల్ ఫలములు, ఖండచక్కెర తేనె ♦ పిండివంట
లానరుసుం ఛేళిగవ్యప ♦ యోఘృతంబు, నిర్మలనపీనదధియును ♦ నీరుమ్రోరు
నాదిగాషడ్రసోపేత ♦ మైనయన్న, మపుకువడ్డింప వేళ్ళచే ♦ నారగించె. ౧౪౪.

క. తదనంతరంబ చేతుల్, పదపద్మములల మిహస్త ♦ పత్రాక్షుఁడు స
మ్మద మొదవను చితగతి శత, పదములిడి పఠించె రామ ♦ భద్రుని చరితన్. ౧౪౫.

శా. కాంతారత్నము చెంగటన్నిలిచి బా ♦ గాలీయనక్షత్రరా
టాకాంతానద్ధ పితద్దికాతలమునన్ ♦ గంజాక్షుఁడాసీనుఁడై
యెంతే వేడ్కఁజెలంగె హాటకమయ ♦ ప్రేంఖన్మణీపుత్త్రికా
సంతానార్పితదివ్యచామరమరు ♦ చ్చంచత్కచోపాంతతన్. ౧౪౬.

క. ఈరీతినున్నయెడదా, వారికుఁడొకఁడరుగుదెంచి ♦ వారిజనయనుం
జేరివసనాంచలమ్మున, నోరున్ మాటుకొనియిట్లు ♦ నుడివెనయోక్తిన్. ౧౪౭.

తే. దేవ యవధారు ధారుణీ ♦ దేవముఖ్యుఁ, డొక్కరుండిప్పుడెందుండి ♦ యోయెఱుంగ
మననగరివాకిటికివచ్చి ♦ తనవితంబు, విన్నపము సేయుమనఁబని ♦ వింటిననిన. ౧౪౮.

చ. పలికినయట్టి లత్తటియు ♦ దూద్వహుఁడా తనిఁగెంపు నింపుచూ
డ్కులఁదిలకించి యోరిజడ ♦ కోరినవత్తురె యట్టి పెద్దల
య్యలఘుకళాధ్యులాఁగుటకు ♦ నస్మాలె వాకిట నాదుచిత్తమున్
దెలియ నిపేగమేగి కొని ♦ తెమ్మిఁక నైనను దాళి తిన్ ననున్. ౧౪౯.

తే. తెచ్చినను దూరమున నెభూ ♦ దేవుఁజూచి, పచ్చవిలుకానితండ్రిస ♦ ద్భక్తిలేచి
యచ్చెరువు దోఁపన ర్ఘ్యపా ♦ ద్యములనిచ్చి, మచ్చటల రంగఁదత్పద ♦ మ్ములను సెఱఁగి.

క. ఎచ్చటనుండియొ నీవిపు, డెచ్చటికే గెదవు కామ ♦ హీసురవర నీ
వచ్చుటను జేసి మన్గృహ, మెచ్చెనఁట సమస్తశుభస ♦ మీహితమయ్యెన్. ౧౫౧.

ఉ. ఎవ్వరు మీరు మీయూనికి ♦ యెచ్చట నేమినిమిత్తమిత్తటి
న్దవ్వగనిట్టులొంటిగజ ♦ నమ్ముల కేరికిఁ జేరరానిదా
నివ్వనరాశిఁజొచ్చితిర ♦ భీష్టములిట్టివి నావచింపుఁడే
నివ్వల సేయఁగావలయుఁ ♦ గృత్యములుండిన నానతీఁదగున్. ౧౫౨.

క. వినియుండుదుఁ బెద్దలచే, ననఘా యభ్యాగతస్స్వ ♦ యంవిష్ణువనన్
దనరువచనంబుఁ గావున, నినువాపాలింటిదేవు ♦ నిగభావింతున్. ౧౫౩.

క. మణులుధనధాన్యములుగో, గణములుమాకెపుడుమిగులఁ ♦ గలుగుచునుండున్
గణుతింప నమోఘబ్రా, హ్మణాశిష యనఁదగుతావ ♦ కాశీర్మహిమన్. ౧౫౪.

క. దైవాధీనములోకము, దేవతమంత్రావళికిన ♦ ధీనముతన్మం
త్రావళివిప్రాధీనము, కావునవిప్రులకుసములు ♦ గలరేజగతిన్. ౧౫౫.

క. లీలామానుషతనుచిత్ర, కేళీపరతంత్రుఁడనుచుఁ ♦ గృష్ణుండిటులన్
బాళినడుగంగ మృదువా, క్పాళింబ్రాహ్మణుఁడువల్కెఁ ♦ బద్మాక్షునితోన్. ౧౫౬.

తే. సకలజగదీశ్వరుండవై ♦ యకలుషప్ర, భావమునఁదేజరిల్లుభూ ♦ దేవదేవ
భూమిభారంబుఁదీర్పంగఁ ♦ బూనియిట్టు, లవతరించిననిన్నెంచ ♦ నలవియగునె.

శా. జలరాశిశ్రితువేదికాంతరలస ♦ చ్చైత్యాలబర్హిస్స్ఫుర
జ్జ్వాలదంభోరవమంత్రఘోషఘనరో ♦ షప్రజ్వలద్వహ్నికీ
లలనాసోమకుఁడన్మహాపశువునా ♦ లంభించివేదాప్తిగాన్
ఫలమున్ జెందినసోమయాజినినునేఁ ♦ బ్రార్థింతుమత్స్యాకృతీ. ౧౫౮.

చ. మహితపయోజరాగఫల ♦ మౌక్తికసంచయసూననంతతా
విహితభవర్త్మమందరకు ♦ భృద్ధరణీరుహమూలవల్లులా
యహికులలోకవాసిబలి ♦ హర్మ్యమునంటినఁదన్మణీతతుల్
నిహితములౌనటంచుబలె ♦ నిల్చితివద్దముడంభకచ్ఛపా. ౧౫౯.

ఉ. మత్తిలియున్న దేవరిపు ♦ మస్తకమున్ బలుతుంగముస్తనాఁ
దుత్తుమురైచనన్ మసవి ♦ త్రోడనెయాశతపత్త్రపున్నునుం
బొత్తులపట్టికింగొడుగు ♦ బొంగరమీవెసనానకొల్పున
ట్లెత్తవెయిమ్మహీవలయ ♦ మింతయుఁగోలవరాహమోహనా. ౧౬౦.

శా. రక్షస్సంచయరాడురస్థలముశౌ ♦ ర్యప్రౌఢతన్ గోళ్లచే
నక్షీణాహతివ్రక్కలించిఖసము ♦ ద్యద్రక్తధారాచ్ఛటా
ప్రత్యుభ్యద్ద్విషద్విషచ్ఛలభవా ♦ ద్ధప్రాణసంహారకృ
ద్దీక్షాదక్షమహోగ్నిచేసెనఁగవే ♦ దివ్యన్నృసింహాకృతీ. ౧౬౧.

చ. బలిసుమహాత్ప్రతాపశిఖి ♦ బంధురలీలధరాభ్రవీధులన్
దళముకొనన్ భవచ్చరణ ♦ తామరసోదమరందధారచే

మలఁచితదీయమహాభయము ◆ మానుతునంచుఁదలంచి కాకయా
యిలయుదివంబుఁబాదమున ◆ నెక్కఁగ నాను దెవామ నాకృతీ. ౧౬౨.

మ. ధరణీనాయకకంఠలుంఠనసము ◆ ద్యద్రక్తధారాప్లుత
స్వరతుల్యాచ్ఛసముజ్జ్వలత్పరశువం ◆ సంబంధుభాసిల్లఁగా
నరవిందాప్తసమగ్రబింబగతపూ ◆ ర్వాదిక్ విడంబించుభూ
సురవంశాంబుధిసోము రాము వరతే ◆ జోధామనిక్ గొల్చెదన్. ౧౬౩.

సీ. అంభోధిశోషణ ◆ ప్రారంభణోత్క్షమ, హాభీలకుంభోద్భ ◆ వాయితములు
రక్షోధిభూకంఠ ◆ రాజీవలుంఠన, బంధురమత్తద్వి ◆ పాయితములు
ఘటకర్ణదేహాద్రి ◆ ఖండనోద్యత్క్రియా, సఖతారహరికులి ◆ శాయితములు
దూషణఖరముఖ ◆ దోషాచరానీక, శలభగణాశ్రయా ◆ శాయితములు
తావకీనాంబకమహోక ◆ దంబకములు, భక్తజనదుఃఖసంఘముల్ ◆ పాపుఁగాత
సకలసద్గుణగణలోల ◆ సత్యశీల, జనకతనయామనోహారి ◆ శరణుశౌరి. ౧౬౪.

చ. ఉరుతరరేవతీకుచన ◆ మున్నతభూధరశృంగవిస్ఫుర
ద్వరహరిచందనప్రకట ◆ వాసనఁజొక్కియహీనవృత్తిచే
ధరణిజనంబుదాంతకుల ◆ ధర్మము నెప్పుడు నాచరించుచో
ప్పరయుచు నీవు సంతతము ◆ నట్లొనరించితి గాబలాత్మకా. ౧౬౫.

ఉ. ఆసురకామినీస్థిరత ◆ మామలశీలము తత్తనుత్రయీ
గ్రావశవవైరిసంయమన ◆ కౌశలమేర్పడనంబకంబులన్
వేసమవృత్తిఁగీడ్పఱచి ◆ విశ్వమనావిలవృత్తిఁజొప్పడన్
జేసితి కాదె నీనహహా ◆ చెచ్చెఱమారజిదాకృతీహరీ. ౧౬౬.

మ. ప్రకటక్రీడహయంబు నెక్కితతధా ◆ రాపంచకాంచద్గతిన్
సకలక్ష్మాతలమెల్లఁగ్రుమ్మరికలి ◆ స్ఫాయన్మహోదగ్రపా
తకసంక్షాళనమాచరించు సుకృతి ◆ త్రాణైకదీక్షాయతా
త్మకు నిన్నున్ మదిలో భజింతు విమ ◆ న్మందారకల్యాకృతీ. ౧౬౭.

మ. రమణత్వత్పదకంజసంగతిభవ ◆ ద్రాగాత్తరోమాంచసం
క్రమితాంగంబునఁబొల్చె భూసతి యనన్ ◆ ఘాసాంకురశ్రేణిన
ర్యమపుత్రీతటభూమిఁజెన్నొదవగో ◆ త్రాణైకదీక్షామతిం
భ్రమదంబందినయాతనిన్ గొలుతుగో ◆ పాలావతంసాకృతీ. ౧౬౮.

క. నాకతవినుమిఁకనిచ్చటి, కేకతమునవచ్చినాఁడ ♦ నేనదినీతో
వాకొనియెదననిభూసురుఁ, డాకృష్ణునితోడవినయ ♦ మడరంబలికెన్. ౧౬౯.

వ. అనిన నప్పరీక్షిన్నరపాలుఁడు శుకమహాయోగిఁ గనుంగొని యవల నడచినవృత్తాంతంబు సవిస్తరంబుగా నానతీయవలయునని యడిగిన. ౧౭౦.

శా. ఆవాసీన్నదరాజరాజరవినే ♦ త్రాంభోజభోజాత్మజా
హావానారతనర్మసక్తహితని ♦ త్యానందనందవ్రజ
స్త్రీవారాసమబాణబాణకరజో ♦ త్సేకాంతకాంతాంగశో
భావిధ్వస్తఘనాఘనాగభృతిబి ♦ భ్యద్గోపగోపాలకా. ౧౭౧.

మాలిని. పరమపదనివాసా ♦ బంధురశ్రీనివాసా
సరసమృదులహాసా ♦ శత్రుహృచ్ఛంద్రహాసా
భరితకనకచేలా ♦ భవ్యశృంగారలీలా
విరచితనుతిలోలా ♦ వేదవిద్యాలవాలా. ౧౭౨.

గద్యము. ఇది శ్రీమదనగోపాలశాశ్వతకటాక్షవీక్షణప్రాప్తచతురతరసాహితీవైభవ చక్రపాణామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల మార్గణవిశ్రాణితమహాఫల కోవిదనుతభాగధేయ కోటీశ్వరనామధేయప్రణీతం బైన భోజకన్యాపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీశుచిరయోగయోగ్య, ప్రారజ్యద్దివ్యబోధ ♦ పరిపాలితమో
దారూఢగుణవిశారద, నారదనుతగుణవిహార ♦ సనకకుమారా. ౧.

వ. అవధరింపుము పరీక్షిన్నృపాలునకు శుకయోగి యిట్లనియె. ఆట్లు భూదేవుం డా
గోపాలదేవునితోడ నిట్లని విన్నవింపం దొడంగె. ౨.

సీ. వినవయ్య కృష్ణప్ప ♦ ధీవసాధ్వీలోకదివ్య, మండనంబన నొప్పఁ ♦ గుండినంబు
తత్పురంబును ధర్మ ♦ తత్పరస్థితి నేలు, మదవదరాతిన ♦ మాజవహృదయ
భీష్మకుఁ డైతనరారు ♦ భీష్మకుఁ డాతనిసూను, లసమానులేవుర ♦ త్యధికబలులు
వారికందఱకును ♦ గారాబుఁ జెల్లెలై, యలరారు రుక్మిణి ♦ యానెడుకన్నె
రుక్మిమొదలగు నన్నలా ♦ రూఢమమత, నాటలను నేర్పనెంతయు ♦ నందమొలుకు
నంచకొదమయనంగన ♦ చ్చంచలాక్షి, యలరుజనకమానసముల్ల ♦ సిల్లెడునటుల.

మ. ఆలభోజేంద్రుఁడు దాహజారమునఁగో ♦ లైవ్వేయుండినా నానరేం
ద్రుఁడు జేజేయని మ్రొక్కి హెచ్చియును నెం ♦ తో కూర్చునక్కూఁతుపైఁ
గలప్రేమంబున సోదల్లులను సై ♦ గంబంచి తెప్పించిము
ద్దుఁగ నొంటయొకానిచూడఁడల నా ♦ ధుత్త్రోత్కుట్లోక్కింతయున్. ౪.

తే. సకలరాజన్యమూర్ధన్య ♦ సమితిదన్ను, సంకముల జేర్చిము ♦ ద్దాడుచుండ
నలువుదళుకొత్తబాలవి ♦ ణారవంబు, లొలయనల్లారు ముద్దుగఁ ♦ బలుకుచుండు. ౫.

క. మెఱుఁగుల్ వెన్నెలచిన్నెల, చిఱునగవుల సకలరాజ ♦ శేఖరులందనున్
శిరమున వహింపఁగన్నియ, కరమలరున్ జందమామ ♦ కళయునుబోలెన్. ౬.

తే. ఆటప్రాయంబు రానంత ♦ నలకుమారి, కనుఁగుఁ జెలులుఁగఁదలిదంద్రు ♦ లలవరించి
రజ్జరేఖచకోరాక్షి ♦ యంబుజాస్య, లలితరసమంజరియనంగ ♦ వెలయుచెలుల. ౭.

క. ఆచిన్నిప్రాయమప్పఁడు, చూచినవారలను మఱలి ♦ చూడఁగఁ జేయున్
మైచక్కఁదనము చేమ్మృగ, లోచనధవళారవింద ♦ లోచనవింటే. ౮.

వ. ఇవ్విధంబున నయ్యండజగమన కొండికప్రాయంబు నంద పుండరీకకోదండునిమండలా
గ్రంబు తెఱంగున మెఱుంగులు గల యంగవల్లీసముల్లసనంబునఁ బొసఁగియును, ధాత్రీ
జనసతతసంవర్ధమాన యై యబ్జరేఖాప్రముఖసఖీజనంబులతోడి లీలావినోదంబులం

దవిలి మచ్చికలు హెచ్చ నచ్చనగండ్లు వెన్నెలకుప్పలు గుజ్జనగూళ్లు తుంపెసలుం డాఁగిలిమూఁత లిట్టకలు సింగనావత్తి గుజగుజరేకులు చింతపూవులు చిట్లపొట్లలును గుజుగుజుగుంచంబులు వామనగుంటలు నట్టింట మొదలుగాఁగల యాటలం దవిలి క్షూటిపట్టునఁ గూఁకును నిదురపట్టున నిదురయు నెఱుంగక తరంగితహర్షాతిశయంబున మెలంగుచుండునవసరంబున. ౯.

తే. కలికిలతకూనకు వసంత ♦ కలనసంబు, తళుకుక్రొత్తమ్మివిరికినె ♦ త్తావితీవి
కలిగిరహిమీఱఁగాఁ జేయు ♦ కరణిశరుణి, చిన్నినెమ్మేను హాయంబు ♦ చికిలిచేసె.

క. అళికచకచనిచయశ్రీ, విలసనమంబుధరమును మ ♦ వివరింపనగున్
దళుకుగలమొగిలితుకల, తొలుకారున్నెఱుఁగులచటఁ ♦ దోఁచుటకతనన్. ౧౧.

స్రగ్ధర. వదనాంచద్భృంగభార ♦ స్వహృదయవిలస ♦ త్పార్వతీత్వాంబులుండన్
మదిఁదాఁబాటింపకర్థిన్ ♦ మధురిపుగృహిణీ ♦ మానితాంశూద్భవశ్రీన్
దదభిఖ్యంజెందుచక్షు ♦ స్తరణకమలరు ♦ స్మగ్యమాత్వంబునొందెన్
దదభీష్టాప్తిన్ బ్రధానో ♦ న్నయనమనుగతి ♦ న్మధ్యమాసుప్రసిద్ధిన్. ౧౨.

మ. అలరుంబోఁడిముఖారవిందమహనీ ♦ యామోదవాంఛాప్తిచే
నలిసంఘంబులు వ్రాలిగంధఫలిచా ♦ యన్ మించునాసాపుచిం
గలఁగంబాటియుదూరమేగకయుత ♦ ద్గంధాతిలుబ్ధంబులై
నిలిచెన్ బైననొప్పఫాలవిచల ♦ న్నీలాలకల్ చానకున్. ౧౩.

శా. నారీప్రేక్షణకాంతికోటతియుళుల్ ♦ నాళీకముల్ త్రోదుగాఁ
గోరన్ గెల్వఁగనీనికాద్యుతికినై ♦ కొంకేలమీకారుచిన్
మీఱున్నేమనికోరఁజేరివలగా ♦ మిన్ విచ్చిపోఁదమ్మిక
స్తూరీచిత్రకరేఖవక్త్రియునని ♦ ల్చున్ బొల్పుఁదత్ప్రీతికిన్. ౧౪.

శా. ఆవాగ్భర్త చెలిన్ సృజించుతతిస ♦ ర్వాంగీణసౌందర్యభా
శ్రీవిస్ఫూర్తియుసర్వభూపలలనా ♦ సేవ్యత్వసౌభాగ్యకృ
చ్ఛ్రీవిస్తారముగల్గవర్ణములునీ ♦ రేజాక్షిఫాలస్థలిన్
శ్రీవర్ణద్వయసంపుటంబుగనువ్రా ♦ సెన్నాఁదగున్ గర్ణముల్. ౧౫.

చ. అలికులవేణిభ్రూయుగళి ♦ మన్ ధనువుల్వరకజ్జలప్రభా
విలసితపక్ష్మమార్వికలు ♦ వేగనమర్చిమరుండుచూడ్కులన్
గలువలకోరులన్ దొడిగి ♦ గాఢవికర్షమొనర్చిలక్ష్యమం
దలవడుదాఁకనాచెనన ♦ నందుఁద్రపానతదృష్టులొప్పెడిన్. ౧౬.

తే. చెలియకందమ్ములందమ్ముఁ ♦ జెందఁగోరి, మీనసంతతులెంతేని ♦ మేలుతోడ
నీటఁదపమాచరింపఁగ ♦ నాఁటఁగోలె, నవనిరాజీవసంజ్ఞల ♦ నవిభజించు. ౧౭.

తే. మగువకనుదోయియౌవన ♦ మదముపేర్మి, శ్రవణబిలములఁబడునను ♦ శంకనలిన
భవుఁడునిగళంబులుంచిన ♦ భాతిఁగజ్జ, లాంగకతఁబక్ష్మరేఖలు ♦ నలరుమిగుల. ౧౮.

చ. దళములుఁగూర్చిగంధఫలి ♦ తామరసాయతనేత్రనాసికన్
గెలువఁగవచ్చితద్రుచికిఁ ♦ గీడ్వడిలజ్జఁదొలంగికానన
మ్ములమఱుఁగౌటనాభ్రమర ♦ ముల్ పువులన్నియుఁజెందువేస్కఁజే
నలరియుఁజంపకంబనన ♦ నాదరవృత్తిమెలంగునిప్పుడున్. ౧౯.

ఉ. మీనతసారసత్వమున ♦ మించినదేదనిలోచనద్వయం
బానిసమీకభూరిగతి ♦ నాప్తివిపర్యయదీర్ఘసత్వమై
మానుగనక్షరస్వపట ♦ మన్నిజమధ్యమునందునుంచఁగా
దానఁజెలంగెనాసద్రమ ♦ దామణికిన్ భువనప్రసిద్ధమై. ౨౦.

సీ. కలికిచిల్కలకొల్కి ♦ గావునఁగెమ్మోవి, పక్వబింబమటంచుఁ ♦ బలుకరాదు
వికచోత్పలేక్షణ ♦ పికవాణిగావున, నధరంబుచివురంచు ♦ నాడరాదు
కామినిజలదాభ ♦ కచగాననోష్ఠంబు, పద్మరాగమటంచుఁ ♦ బలుకరాదు
కలకంఠికమలాస్య ♦ గానరదచ్ఛదం, బలమధురసపూర ♦ మనఁగరాదు
వనితనెమ్మోముసారలా ♦ వణ్యవిభవ, జలధినుదయించుసంపూర్ణ ♦ చంద్రుఁడగుటఁ
దద్గతామలనవసుధా ♦ ధారలుండు, దీవియనవచ్చుఁదొయ్యలి ♦ తియ్యమోవి. ౨౧.

తే. రమణిరమణీయయౌవనా ♦ రంభజాత, సారసాకూతదరహాస ♦ చంద్రికాంకు
రములచాలనఁజెలువొందు ♦ విమలదీప్తి, దళితకుందకోరకకాంతి ♦ దంతపఙ్క్తి. ౨౨.

మ. చెలియాస్యద్యుతిఁజెందఁగోరిశశిరా ♦ జీవంబులెంతేవన
స్థలినిచ్చల్ తపమాచరింపనిజమి ♦ త్రస్నేహసంపన్నతన్
జలజంబందెఁదదాత్మతన్విధుఁడజ ♦ స్రంబుంగళంకాప్తిఁచ
త్ఫలమొందంగనఁడయ్యెఁగాననదివ్రా ♦ తమ్మైవ్రమూలంబిలన్. ౨౩.

తే. చెలియవక్త్రాంబుజంబును ♦ శీతభాను, బింబమునుద్రానులోనుంచి ♦ శంబరారి
తూఁపలాఘువమునఁగదా ♦ తోయజారి, పాదవునకుఁజేరెమిగులన ♦ ద్భుతముదోఁప.

మ. జనభీతిప్రదఘోషపంకజనన ♦ స్ఫారాయశఃప్రాప్తివ్రా
పనరాశిందపమొందిశంఖముకల ♦ స్వానామృతౌఘంబుశో

ఘనరేఖాత్రయభాసురంబునయిత ◆ ద్భామాగళత్వంబునొం
దినముక్తావళితద్భవత్వమునఁజెం ◆ దెన్ హారనామాకృతిన్. ౨౫.

తే. వనితబాహాయుగముకల్ప ◆ వల్లులగుట, తథ్యమనియెన్నఁబోలును ◆ దారలీల
నంగుళులుకిసలంబులే ◆ యనఁగవచ్చు, నరుణనఖకోరకంబుల ◆ నలరుకతన. ౨౬.

తే. భీతమృగనేత్రబాహువుల్ ◆ బిసములగుట, కొకరినడుగంగవలయునే ◆ ప్రకటమగుచుఁ
బాణియుగ్మకనవశోణ ◆ పంకజంబు, లరిదినటఁదోఁచుచుండుటె ◆ గుఱుతుగాదె.

తే. మగువయంగంబులెల్లను ◆ దగసృజించి, యంతఁదప్పొప్పుచూచువో ◆ నబ్జభవుఁడు
దబ్బపైతోఁచుచున్నమ ◆ ధ్యంబునందు, బుజయిడినచందమునసాభి ◆ పొలుచుమిగుల.

క. జలదరుచివేణినడుమం, జెలువొందఁగఁబిఱుఁదుదనరు ◆ సీమంతినికిన్
జలదాత్యయమునయమునా, జలధారందగుతదీయ ◆ సైకతమనఁగన్. ౨౯.

ఉ. కానకగాత్రనున్దొడల ◆ కాంతికిసూడియనంటులంతటం
గాననభూమిలోనణఁగి ◆ కైతవవృత్తినిసర్గతత్ప్రభా
నూనవిలాసముంగొనఁగ ◆ వొక్కటదొంగలసంతరించియున్
దానసుజెందలేకయటఁ ◆ దద్దయువాంచుశిరంబులజ్జచేన్. ౩౦.

చ. దళములువెంచికంజములు ◆ తామరసాక్షిపదద్వయంబుతోఁ
జలమునఁబోరవచ్చిరుచి ◆ సంపదసాలమిచేసహస్రధా
దళితములౌటనోచివురు ◆ తండమునూపురపద్మరాగభా
విలసనకైతవంబులను ◆ వేమఱుఁజేరిభజించుచుండుటల్. ౩౧.

తే. చెలియప్రపదంబుఁజూచిల ◆ జ్జించికచ్ఛ, పంబుదనతలఁబొట్టలో ◆ పలనెయుంచు
నంతఁబోకవిరక్తిచే ◆ నవనినెగడుఁ, గమఠమననెందుఁదానరి ◆ గాఁడనంగ. ౩౨.

మ. మొగమాచందురుఁగేరుఁగెంపులనగున్ ◆ మోవద్దపుంబిల్లలం
దిగడుంజెక్కులుచంచలాళిగెలుచున్ ◆ దేహంబునబ్జంబులన్
నగుఁబాణుల్ కనకప్రసూనకళికల్ ◆ నాసారుచుల్ వ్రేళ్లహో
చిగురుల్ మీఱెడునెంచఁగావనమెయా ◆ సీమంతినీరత్నమున్. ౩౩.

సీ. పద్మాక్షివేణితోఁ ◆ బాణితోనెనరావు, కందముల్ కనకార ◆ విందములును
దనుమధ్యమోవితోఁ ◆ దావితోసరిరావు, బింబముల్ నూనక ◆ దంబములును
నుదతిపల్కుద్దునుతో ◆ నుదురుతోఁదులరావు, కుందముల్ శశిరేఖ ◆ చందములును
చంద్రాస్యయారుతో ◆ సారుతోదొరరావు, నీలముల్ చంచలా ◆ జాలములును

నలినలోచనతోడలతో ◆ నడలతోడఁ, గంబముల్ మదమత్తకా ◆ దంబములును
దలఁపసరి గావు మృదులతా ◆ తన్వి నెంచ, నలవియే వేయుజిహ్వల ◆ చిలువకైన. ౩౪.

ఉ. చందురుఁ గేరుమోముజిగి ◆ సౌరు ప్రవాళము మీఱు మోవితా
నందపుఁ జిన్ని వెన్నెలల ◆ యారెయొయారము రువ్వు నవ్వులిం
దిందిరపాళికింగురులు ◆ నీటగుముంగురులద్దిరయ్య యే
మందము ధారుణీవలయ ◆ మందము దానిపిఱుందు చందముల్. ౩౫.

సీ. బిసములకును బుట్టి ◆ కుసుమదామవిభూతిఁ, బరిభవింపఁగఁజాలు ◆ బాహుయుగము
కమలంబులకుఁ బుట్టి ◆ కంతులకోరీల, కిట్టింకులిడఁజాలు ◆ వీక్షణములు
చిగురాకులకుఁ బుట్టి ◆ జిగికెంపు నిద్దంపుఁ, దేటవాటింపని ◆ తియ్యమోవి
హరిపదంబునఁ బుట్టి ◆ హరిమధ్యమును బట్టి, యల్లలనాడించు ◆ నసదుఁ గౌను
ననఁటులకుఁ బుట్టి మదహస్తి ◆ హస్తములను, జెనకఁజాలిననున్నొడ ◆ చెలువు గలిగి
వెలయునబ్బాలలావణ్య ◆ వివిధలీలఁ, దలమెనుతియింప వేనోళ్ల ◆ చిలువకైన. ౩౬.

ఉ. కౌముదితేటలబ్జముల ◆ కాంతి మెఱుంగుల చెన్ను పుప్పపుం
దామమునందముత్పలవి ◆ తానము చందము నేర్చి కూర్చియా
తామరచూలి నేర్పు ప్రథి ◆ తంబగునట్టులగా సృజించెనో
కామినిమందహాసము మొ ◆ గంబును దేహము బాహులక్షులున్. ౩౭.

తే. అనుమనీరీతి ద్విజవర్యుఁ ◆ డలరుఁ బోఁడి, చారులావణ్యగరిమంబు ◆ సారఘణితి
మెఱయ నభివర్ణనము సేసి ◆ మఱియు నిట్టు, లనియె దానవవైరితో ◆ వినయమెసఁగ.

సీ. ఆరూఢయౌవన ◆ యగు నట్టి తనపుత్త్రిఁ, గనుఁగొని భీష్మకుం ◆ డనఘువృత్తిఁ
దగినట్టి వరునకుఁ ◆ దరళాయతాక్షిని, బరిణయంబొనరింపఁ ◆ దఱియటంచు
మదినెంచి బంధుల ◆ కదియెల్ల విదితమా, నటు సేయనందుల ◆ కలరి వారు
నిదియుక్తమీరీతి ◆ కిఁకఁ బామనము చేయఁ, బాడిగాదటుగానఁ ◆ బరిణయంబు
వేగ గావింపుమని పల్క ◆ విభుఁడు దాని, కలరి నాతికి ననురూపుఁ ◆ డైనధవుని
నిశ్చయింపంగ నెడమ్ములు ◆ నెమ్మిమీర, లనిన వారిట్లు పలికిర ◆ మ్మనుజపతికి. ౩౯.

ఉ. కాంతు నిరూపవంతునిఁగఁ ◆ గన్నియగోరును విత్తవంతుఁగా
నెంతయు నెంచుఁ దజ్జనని ◆ యిచ్చను నిచ్చలు నెన్ను సత్కులా
వంతునిఁగాఁగఁ దగ్గురుఁడు ◆ బంధుజనంబులు సత్కులీనుఁగాఁ
గాంతురు లోకముత్సవముఁ ◆ గాంచును తించు వివాహవేళలన్. ౪౦.

క. కావునసీగుణములుగల, భూవరసుతునొకనివెదకి ♦ పూర్ణేందుముఖిన్
శ్రీవెలయఁ బెండ్లిసేసిన, యేవారును మెచ్చుకుందు ♦ రేనినునధిపా. ౪౧

తే. అరయ సర్వజ్ఞుఁడవగు నీ ♦ వఖిలదేశ, వాసిభూమీశ్వరాత్మజ ♦ వర్తనంబు
తెలుఁగుదువుగానఁదగినట్టి ♦ వరునివెదకి, కూఁతునిమ్మనిపల్కె నా ♦ క్షోణివిభుఁడు.

మత్తకోకిల. మీరలెంచినసద్గుణంబుల ♦ మీఱురాచకొమారులిం
దేరియేరిగణించిచూచిన ♦ నించువిల్తునితండ్రియున్
వారిరాశితనూభవాపతి ♦ వారిజోద్భవవంద్యుఁడున్
వారిజాప్తమృగాంకనేత్రుఁడు ♦ వాసుదేవుఁడొకండిలన్. ౪౩

సీ. ఎవ్వనికాసనం ♦ బిందుశేఖరసరో, జాసనాగ్రకిరీట ♦ భాసురంబు
తనరు నెవ్వనిబల ♦ దావాగ్నిసురరిపు, గ్రామణిశలభైక ♦ ఘస్మరంబు
తగు నెవ్వనిచరిత్ర ♦ నిగమాంతరాద్ధాంత, సంతతాన్వేషణ ♦ శ్రాంతిదంబు
చెలఁగు నెవ్వనిమనో ♦ విలసనంబీహాప్ర, వర్తితాఖిలభూత ♦ నర్తనంబు
వెలయు నెవ్వండు సురనర ♦ వివిధతిర్య, గచలమయనైకలోకవి ♦ హారపరత
నట్టిజగజెట్టిమనయల్లుఁ ♦ డగుటకంటె, భాగ్యమున్నదె తెలుపుఁడీ ♦ బంధుజనులు.

క. ఈగతిభూపతియనఁద, ద్వాగమృతముఁగ్రోలిసభ్య ♦ వరులుసెలంగన్
నాగరికవినుతగర్జా, భోగముతోదివ్యకుసుమ ♦ ములుజడివట్టెన్. ౪౫

తే. అంతనవియెల్లవినిసుక్తి ♦ యతులరోష, వివశుఁడైపల్కెసభవారు ♦ వెరఁగుపడఁగఁ
దనదుబాల్యంబుకతమునఁ ♦ దండ్రినైన, సరకుసేయనియుద్ధతి ♦ సమదలీల. ౪౬

క. ఈలీలావతికృష్ణున, కేలాగుననీయఁదలఁచె ♦ నిప్పుడుధరణీ
పాలుండుమీరలిప్పుడు, కాలించితిరెట్టులుచిత ♦ మాయిదిమీకున్. ౪౭

సీ. చనుపాలొసంగిన ♦ వనితనెంచెనటన్న, ధర్మాత్ముఁడనియెట్లు ♦ తలఁపవచ్చు
మత్తుఁడైతనమేన ♦ మామఁజంపెనటన్న, శ్రుతవంతుఁడనియెట్లు ♦ చూడవచ్చు
నలజరాసంధున ♦ కనివీఁగిచనెనన్న, బలుమగండనియెట్లు ♦ పలుకవచ్చు
నాభీరసతులపొం ♦ దాసించినాఁడన్న, నందగాఁడనియెట్లు ♦ నాడవచ్చుఁ
దనదుతలిదండ్రులెంతయు ♦ వనటఁగనుచు, దొంతిసంకెళ్లఁబడియుండ ♦ సంతసమున
దోఁచినట్టులతిరుగాడు ♦ చుండెనీఁడు, నెనరుగలవాఁడనుచునెట్టు ♦ లనఁగవచ్చు.

క. వానిచరిత్రలులోకము, లోనంగలప్రజకువింత ♦ లునురంతులునై
నానాఁటనెగడవినమే, యీనాటనవరునిమనకు ♦ నంటనఁదగునే. ౪౮

శా. ఏరీతిం గణియించి చూచిన నువ్వు ♦ క్ష్మీశుండు పాత్రుండు గాఁ
డీరామామణినీయవిక్రమకళా ♦ హేలాపరాభూతవీ
రారాతిప్రకరుండు సద్గుణకదం ♦ బావాసుఁడౌ చైద్యుఁడీ
నీరేజాక్షిని బెండ్లియాడ మనకు ♦ న్నైత్రైకపర్వంబగున్. ౫౦.

ఆ. ఇట్లు పలుకుసుతున ♦ కెంతేని మోమోడి, మాఱువలుకకుండె ♦ మనుజనాథుఁ
డంత భీష్మమహిషి ♦ యంగనాతిలకంబు, ధర్మవచనసరణిఁ ♦ దలఁచి పలికె. ౫౧.

తే. ఏల మీలోన వివాదంబు ♦ లిట్లు గలదె, వీరు వారని మీరేల ♦ పేరువారుఁ
గన్యదనకంటికింపైన ♦ ధన్యునొకనిఁ, గోరికొనుఁగాక రాచకొ ♦ మారులందు. ౫౨.

క. పిలిపింపుఁడు నానాథూ, తలనాథకుమారవరుల ♦ ధైర్యాత్ములన
త్యలఘుబలాన్వితులనుని, ర్మలనిజచరితులస్వయంవ ♦ రంబునకిటకున్. ౫౩.

వ. అని యివ్విధంబున నమ్మహారాజమహిషి నిజవల్లభాశయానుగుణంబును, నిఖిలబాంధవ సందోహప్రహర్షప్రదంబును, గుటిలహృదయకుమారవిరచితాసంభావనానుకూలంబుగాఁ జాతుర్యంబు నివ్వటిల్లం బలుక నవ్వఘూమణి వాక్యంబులకుఁ దత్సభంగలవార లిమ్మహాదేవి యింత యొప్పం బలుకునే యిప్పలుకు తెఱంగున న్నడచుట మనవంగడంబునకుం గలధర్మం బని యేకకంఠంబుగాఁ బలికి రప్పలుకులకు మొగంబు గంటువెట్టుకొని యాఁగాదనంజాలక రుక్మి యూరకుండె. అవ్విదర్భమండలాధీశ్వరుండును దత్సమయంబునఁ దనవ్రాయసాలవారినిం జూచి నిఖిలనరపాలపుంగవకుమారులకు నుత్తరంబులు వ్రాయుఁడని మహాహర్షోత్కర్షంబుగా నానతిచ్చి సముచితప్రకారంబున నిజాంతఃపురంబున కరిగె. అటఁ గుటిలహృదయుం డగు రుక్మియనువాఁడును దనసంగడీలం గూడి మంతనంబునకుం జొచ్చి యెత్తెఱంగుననైన నిత్తరుణి శిశుపాలునకే యిత్తునని రహస్యంబుగా నిశ్చయించి నిజమందిరంబునకుం జనియె నంత కొన్నిదినంబు లరుగుటయుఁ గ్రమక్రమంబున. ౫౪.

క. కరితురగరథపదాతి, స్థిరవిక్రమలీలధరణి ♦ దిర్ధిరదిరుగన్
నరపాలసుతులు రాఁదొడఁ, గిరిదిక్కులనుండి రాజ ♦ కీయులు పిలువన్. ౫౫.

తే. అయ్యకాలంబుననడచిన ♦ యవ్విశేష, మన్నకాదన్న పలుకులు ♦ నాత్మజనని
యాపయిక ముస్వయంవరం ♦ బనిన తెఱఁగు, చతురులైన ట్టితనవయ ♦ స్యలు వచింప.

సీ. శీతాంశుబింబాస్య ♦ చిఱుతనాఁటనుగోలె, సఖులచే నెప్పుడుఁ బ్ర ♦ సంగవశత
భవదీయసౌందర్య ♦ భవ్యతరస్థైర్య, విభ్రమౌదార్యముల్ ♦ వినుటఁ జేసి

చెలికత్తియలకైనఁ ♦ దెలివిడిగాకుండఁ, దనునీడుసొమ్ముగాఁ ♦ దలఁచియుండు
నింగితజ్ఞుఁడనాట ♦ సంగనామణిచిత్త, మింతంతయొలుఁగుదు ♦ నేనొకండ
నాత్మసంకల్పమంతిరా ♦ యంబునొందు, నన్నుఁబటుభీతిచెలరేఁగి ♦ తన్నుఁగ్రమ్మి
చిత్తసంక్షోభమొనరింపఁ ♦ దత్తటిలుచు, బాలసంతాపమునఁగుందు ♦ వేళయందు.

తే. పద్మలోచనకెప్పటి ♦ భంగినేను, జదువుచెప్పంగనగరికిఁ ♦ జనినయపుడు
భూరివారంగకదళికా ♦ నారికేళ, మహితమైనట్టియారామ ♦ మధ్యసీమ. ౫౯.

సీ. కెలఁకులఁజెలువొందు ♦ నెలమావిగుమురులఁ, గ్రమ్ముద్రాక్షలతోడఁ ♦ గలసిమెలఁగు
నేలక్కీవెల ♦ నెనసినకపురంపు, టనఁటులపజ్జలం ♦ బెనఁగియున్న
గొజ్జంగపొదలపైఁ ♦ గురిసినచిఱుమంచు, చినుకులతోఁగూడఁ ♦ బెనఁగివచ్చు
చిఱుతతెమ్మెరలచే ♦ విటిగినతరఁగల, మించుటుయ్యెలలరా ♦ యంచకొదమ
పిండునిమురింపజోలలు ♦ బిట్టుపాడు, తుమ్మెదలకిమ్ములైయొప్పు ♦ తమ్మిపూల
మెండుపుప్పొడికలయుంగ ♦ నిండియున్న, చలువతొవులువెదచల్లు ♦ కొలనిచెంత.

క. బాలసహకారభూరుహ, మూలస్ప్రహణీయతమత ♦ మోవిమతశిలా
నీలాబ్జశయ్యమీఁదని, జాళితతుల్గొలువమన్న ♦ యంగనఁగంటిన్. ౬౦.

చ. కనుఁగొనియున్నివాళ్లవలెఁ ♦ గల్కియిదే మెంకొ చేరవచ్చినన్
వనుఁగనితేచిమ్రొక్కుదువి ♦ నమ్రముఖాంబుజయయ్యెనిప్పుడీ
వనజదళాక్షియంచుమది ♦ వారనిప్రేముడిఁజేరఁబోవవా
డినపుడుదీఁగెరీతిఁబ్రక ♦ టించులతాంగినిజూచివెచ్చెలుల్. ౬౧.

సీ. కూరిమిరాయంచ ♦ కొదమలలాలించి, నడపింపరాదటే ♦ నలిననేత్ర
కేలఁగైకొనిచిన్ని ♦ కీరంబునకునేల, మాటలునేర్పవే ♦ మచ్చెకంటి
మేళవించివిపంచి ♦ నాలాపగతిమీఱఁ, బలికింపవేలొకో ♦ పంకజాస్య
జలకమాడుమటంచుఁ ♦ జెలులెచ్చరింపఁగాఁ, బోపొమ్మనెదవేల ♦ పూవుఁబోణి
కలపములఁదవిదేటికే ♦ కంబుకంఠి, వన్నెలిడనెల్లవేటికే ♦ వన్నెలాఁడి
పూలుముడువవదేటికే ♦ నీలవేణి, యారగింపవదేటికే ♦ యబ్జపాణి. ౬౨.

క. ఈవచ్చినయొజ్జలనిటు, సేవింపకయుండనీకుఁ ♦ జెలియాతగవే
నావినినాదిక్కుమొగం, బైవనజదళాక్షిలేచి ♦ యతిభక్తిమెయిన్. ౬౩.

తే. విధియుతంబుగనర్ఘ్యాది ♦ విధులొనర్చి, యుచితకనకాసనంబున ♦ నుండఁబనిచి
నానవానతవదనయై ♦ చాననిలువఁ, గలికిచెలులెల్లనునుఁజూచి ♦ పలికిరపుడు. ౬౪.

తే. భూసురోత్తమమీరు మీ ♦ పుత్రికన్న, నెన్నఁదగు ప్రేమనీకన్నె ♦ నెపుడు చూచు
చుండెదరు గానఁదెలుపక ♦ యుండఁదగదు, వినవలయుమీరలీకన్నె ♦ వితము నేఁడు.

సీ. నీరజదళనేత్ర ♦ నిన్నటినుండియు, నత్యంతచింతాభ ♦ రాప్తినొంది
చెలులతోఁబలుకదు ♦ కలపమలందదు, వీణెవాయింపదు ♦ విరులుతుఱుము
దంచలనడపింప ♦ దలరులు చిదుమదు, పలికింపదొకపరిఁ ♦ జిలుకనెపుడు
తొడవులు వెట్టదు ♦ విడెమీయఁబోయిన, నాదరింపక త్రోయు ♦ నవలఁజెలిని
ఇట్టులుండంగఁగారణం ♦ బేమియనినఁ, జెలియమాతోడమఱుమాట ♦ పలుకదిపుడు
కలికిహృదయంబుమీరైనఁ ♦ దెలియరాదె, యనుచుఁబలుకంగవినియంత ♦ నలయుఁబోఁడి.

క. కన్నెఱసేయుచునపుడ, కన్నియమనమునఁగినియుచుఁ ♦ గడువడిఁదనచే
నున్నవిరిదమ్మివైచుచు, నన్ననఁబోఁడులవిదల్చి ♦ యవ్వలఁజనియెన్. ౧౭.

క. అత్తటిభోజన్నృపాలుని, బిత్తరియరుదెంచిమాకుఁ ♦ బ్రియమెనఁగఁగడున్
బత్తియొనరించియోవి, ప్రోత్తమమీరిపుడువింటి ♦ రోలేదొగదా. ౧౮.

క. ఈనకియున్నయునికిమ, హీసురకులతిలకనిన్న ♦ నృపుసభవార్తల్
దాసీజనములుదెలుపఁగఁ, దాసైఁపమిఁ జేసియనుమఁ ♦ దలఁపుఁడుమదిలోన్. ౧౯.

సీ. ఒదవినవృష్ఠభావమిది ♦ యొక్కటియేమహనీయబుద్ధియున్
సదమలవృత్తమార్జవము ♦ శాస్త్రవిధిజ్ఞతయెల్లఁగల్గుటన్
మదిఁదలపోసి గానృపుఁడు ♦ మన్ననమిమ్ముగురుత్వబుద్ధిచే
ముదితకువిద్య నేర్పఁడని ♦ మోదమునన్నియమించియుంచుటల్. ౨౦.

తే. అట్లుగావునమీకంటె ♦ నాప్తుఁడొకఁడు, గలుగనేర్చునెమదినున్న ♦ కార్యమెల్ల
విన్నపమొనర్తునదిమీరు ♦ వినుచునాదు, మనవిచేఁగూర్చియిచ్చెద ♦ మనినయపుడు.

క. అనవుండిట్లనిపల్కెతి, వనజేక్షణతోడనెందుఁ ♦ బనిచినఁజననీ
మనమునఁదలఁచినకార్యం, బనుకూలమొనర్తుఁబల్కు ♦ మాజంకేలా. ౨౧.

సీ. ఈగతినెంతేని ♦ హితముదోఁపఁగఁబల్క, నాకిట్టులనిపల్కె ♦ నలిననేత్ర
మనుజేశుఁడాదరం ♦ బునరుక్మిణికిఁబెండ్లి, యొనరింపఁగానెంచి ♦ వినుతలీల
బంధులకెఱిఁగింపఁ ♦ బ్రమదంబుతోవారు, నదియుక్తమనిపల్క ♦ నలరియపుడు
వసుదేవసుతునకు ♦ వనితనిచ్చుటయుక్త, మనినిశ్చయము సేసె ♦ నవనివిభుఁడు
నీవితంబెల్లవినిరుక్మి ♦ యీసుతోడ, హరినినిందించిశిశుపాలుఁ ♦ గరమెఁబొగడి
యతనికిచ్చుటతగునని ♦ యుపుసువలుక, నింతయునువినినేనపు ♦ డిట్టులంటి. ౨౩.

క. ధరణీశులందఱిం(డ్రు)ల, కరుదెంచినవారిలోన ♦ హరిమధ్యస్వయం
వరమునఁగోరినవారికిఁ, దరుణీమణినిచ్చుటరయఁ ♦ దగవనినంతన్. ౨౬.

సీ. ఇదియుక్తమనిసభ్యు ♦ లెల్లవారునుబల్కఁ, నవనీశుఁడామోద ♦ మందియంద
చారులఁగనుఁగొని ♦ సత్వరగతిఁజని, ధరణీశ్వరులనెల్లఁ ♦ దడయకిపుడు
తోడితెమ్మనసక్మి ♦ మోడితోఁదనయుంటి, కడకేగిదుర్మంత్ర ♦ మెడఁదనెంచి
బలిమిచేనైనను ♦ బద్మాయతాక్షిని, శిశుపాలునకెపెండ్లి ♦ సేయఁదలఁచు
టంతయునుభినిరుక్మిణి ♦ యధికదుఃఖ, మంతరంగంబునెటియంగ ♦ నార్తినొందె
నెపుడుకృష్ణునివరియింప ♦ నెంచుకతన, నరయవేటొక్కరునిబెండ్లి ♦ యాడరోసి.

ఉ. కావునవాసుదేవునిటు ♦ కంజదళేక్షణగోరియుండుటన్
భూవిభుఁడేనునిద్దఱముఁ ♦ బొల్పుగయోజనచేసియిట్టులేన్
శ్రీవరుఁడైనకృష్ణునికిఁ ♦ జేడియనిచ్చినభాగ్యమంచుమా
భావమునందలంచితిమి ♦ పద్మభవాన్వయవార్ధిచంద్రమా. ౨౭.

ఉ. ఈగతికంతరాయముగ ♦ నెంచినరుక్మికిదుష్టవృత్తియే
బాగుగనెంచియాసురవి ♦ వాహమునన్‌సతినాక్రమింపఁగా
వేగమెవచ్చుచైద్యునకు ♦ వేమఱునుందలవంపులౌనటుల్
రాగమునెంచురుక్మిణికి ♦ రాజవతంసునిఁగృష్ణుఁగూర్పఁగన్. ౨౮.

క. మీచేతనైనదగుటను, వేచనిద్వారకకుఁజేరి ♦ విస్ఫుటఫణితిన్
సూచింపుఁడెల్లకార్యం, బాచక్రాయుధునితోడ ♦ ననఘాతెలియన్. ౨౯.

సీ. కరముమత్ప్రార్థనఁ ♦ గైకొనిమీరలు, శ్రీకృష్ణదేవుని ♦ చెంతఁజేరి
ధవళాక్షిరుక్మిణిఁ ♦ దనుఁగోరియున్నట్టి, తెఱఁగునుభీష్మక ♦ నరవరుండు
నేనునునాచంద ♦ మెంచియున్నక్రమం, బందులకువిరోధి ♦ యైనరుక్మి
దుర్మంత్రమునుజెప్పి ♦ తోడనతానిందు, వచ్చిమాకెల్లను ♦ బ్రమదమెసఁగఁ
జైద్యుఁడాదిగాఁగల ♦ యట్టిశత్రునృపుల, నందఱజయించిసత్కీర్తి ♦ నధిగమించి
యంబుజాక్షినివరియింపు ♦ మనుచుఁబలుకు, మనఘచారిత్రభూదేవ ♦ తాగ్రగణ్య.

చ. అనవినియిట్టులంటిమను ♦ జాధిపురాణికినీదుపంపునం
బనివినిశీఘ్రమేయిపుడ ♦ పంకజనేత్రునిచెంతకేగియా
తనిమదికింపువుట్టఁగను ♦ ధారసధారలువ్రోనివాక్యముల్
పనుపడఁదెల్పితోడ్కొనుము ♦ వచ్చెదనిందునరాళకుంతలా. ౩౦.

మ. అనియిట్లేఁవనతల్లితోఁబలుకుచో ◆ నబ్జాక్షియారుక్మిణీ
వనితారత్నములజ్జనొందివినమ ◆ ద్వక్త్రాబ్జయైయుండియున్
మునుమున్బల్కులుదేహమందుఁబొడమెం ◆ బూర్ణేందుభాస్వన్ముఖం
బునసాకూతదరస్మితంబువెలిసె ◆ బ్బొంగెన్ లతాతన్వికిన్. ౯౧

తే. ఇట్లువ్రీడాభరంబున ◆ నించుఁబోఁడి, చెలులకునుదనహృదయంబు ◆ తెలియకుండ
దాఁచియున్ననునీమీఁదఁ ◆ దవిలియున్న, మనము నెఱిఁగిననురాగ ◆ మహిమనపుడు.

క. వనితారత్నముమదిఁగల, ఘనమగురాగానుషక్తి ◆ గాంచుటనాకున్
గనుఁగొనఁగవిశదమాటన్, వనజేక్షణసత్వరముగ ◆ వచ్చితినిటకున్. ౯౩

ఉ. వారిజనాభ నేనిటకు ◆ వచ్చుతఱిందరళాక్షితోడనీ
వ్రాఁబటనుండుమీకలఁక ◆ నొందకుమీయెటులైనఁబ్రార్థనా
చారువచోవిలాసముల ◆ సమ్మదమూనటువిన్నవించియా
శౌరినిదోడితెత్తునని ◆ సాదరవృత్తినిబల్కివచ్చితిన్. ౯౪

క. భక్తులప్రతిజ్ఞఁదీర్చుట, యుక్తముగదనీకువారి ◆ జోదరవిలస
న్నక్తంకరముఖిభవదా, సక్తాత్మికఁగొనుటలోక ◆ సమ్మతిసుమ్మీ. ౯౫

క. అనియిట్లుభూసురాగ్రణి, తనరాకకుఁగారణంబు ◆ తథ్యముపలుకన్
వినియంతఁగూర్మినిట్లను, దనుజారిప్రమోదపూర్ణ ◆ తనువిప్రునితోన్. ౯౬

సీ. ధారణీసురవర్య ◆ మీరానతిచ్చిన, వితమెల్లవింటిమి ◆ వ్రతముగాక
భీష్మకనరపతి ◆ పెండ్లికిరమ్మంచు, మముఁబిల్వనంపిన ◆ మన్ననయును
మీరిటవచ్చుచో ◆ మెలఁతకృష్ణునిదెత్తు, నేరీతిననినవా ◆ గ్గౌరవంబు
నేకమైనదిగాన ◆ నేయంశమునఁజూడ, నేవాయితంబయి ◆ యిపుడెయదుఁ
జనుటతగవౌటశుభమైన ◆ సమయమునను, గదలివచ్చెదఁదెచ్చెదఁ ◆ గమలనయనఁ
జైద్యుఁడొకఁడేలవినువిప్ర ◆ సకలసురులు, నాగ్రహంబునఁజనుదెంచి ◆ యడ్డపడిన.

క. మీరాకపోకలచ్చటి, పౌరులకుందెలియరాని ◆ భంగినిమెలఁగన్
నేరుతురమీరమీకిఁక, వేరేవివరింపనేల ◆ విశ్రుతలీలా. ౯౭

క. అనిపలికివస్త్రభూషణ, కనకాదులుకన్నుదనియఁ ◆ గానొసఁగితగం
బనిచిననినిచినహర్షం, బునవీడ్కొనిచనియెవిప్ర ◆ పుంగవుఁడంతన్. ౯౮

తే. యదుకులాధ్యక్షుఁడునుభూసు ◆ రాగ్రగణ్యు, పలుకులనువిన్న [illegible] ◆ లలన [illegible]
నెట్టుకొనిచాలఁగన్నులఁ ◆ గట్టినట్లు, నిద్రవటీలుచుండవ్యామోహ ◆ ని [illegible]

తే. ఎపుడు కుండినపురికేగి ♦ నృపులనెల్ల, జన్యభూమిని నిర్జించి ♦ జయముగాంచి
పంకజాక్షి నివరియించి ♦ ప్రమద మెసఁగఁ, జిత్తజన్ముని సంకల్ప ♦ సిద్ధిఁగాంతు. ౯౧.

క. అని యిట్లు మదిఁ దలంచుచు, వనజాక్షిని సంగ్రహింప ♦ వదలని ప్రేమన్
మన మెంతయుఁ జివురొత్తఁగ, దనుజేంద్రవిదారి గమన ♦ తత్పరమతియై. ౯౨.

సీ. కొలువుకూటముఁ జేరి ♦ బలభద్రసాత్యకి, ప్రభృతులు నను(గులౌ ♦ బంధుజనులు
హితులుఁ బురోహితుల్ ♦ చతురులౌ మంత్రులు, నలుగడ నెంతేని ♦ బలసియుండ
నందఱఁగనుఁగొని ♦ యాదరంబడరంగ, భీష్ముండు తనయుకుఁ ♦ బెండ్లిసేయ
వైభవంబున స్వయం ♦ వరము చాటించుచు, మనకు నుత్తరమునం ♦ పినవితంబు
మీరువింటిరె కదయిఁక ♦ మీఁదమనము. తామసము సేయుటిది యుచి ♦ తంబుగాదు
కాన శీఘ్రప్రయాణమై ♦ కదలవలయు, గమనసన్నద్ధులై వేగ ♦ కదిసిరండు. ౯౩.

క. అని శౌరి వలుక నట్లన, పనివిని యెదమింతకన్న ♦ భాగ్యము గలదే
యని వారు సంతసింపఁగ, వనజాక్షుఁడు వారిఁ బనిచి ♦ వైభవ మెసఁగన్. ౯౪.

ఉ. అంతిపురంబుఁ జేరి జల ♦ జాయతలోచన మీఁదిప్రేమచే
స్వాంతము పల్లవింపన్ముదు ♦ శయ్యపయింబవళించి బాళి నే
కాంతల తాంతచాపగుణ ♦ కర్కశదుస్సహ నిస్స్వనార్తనా
వంతయు నిద్ర రామి నిద్రి ♦ యామఁ దరించెఁ జ్రిలక్షయామఁగన్. ౯౫.

వ. అంతఁ బ్రభాతసమయం బగుటయు నప్పుండరీకవిలోచనుండు పయనంబై యహర్ముఖ సముచితకర్మకలాపంబు నిర్వర్తించి సముచితాంగరాగభూషావిశేషవిభూషితుండై యంతఃపురంబు వెడలి యంతకుమున్న పయనంబునకుఁ గట్టాయితంబై వచ్చిన బలభద్రసాత్యకిప్రముఖయదుపుంగవుల సాదరావలోకదరహాససంభాషణాదుల వలన సంభావించి వారలుం దానును విమలనవరత్నపాంచాలికారచితవివిధరాజోపచారంబగు సభాద్వారంబు నిర్గమించి కొలువుకూటంబునకు వచ్చి వెంబడిఁ జనుదెంచువారును, బురంబున నధివసించువారును, వీరువీరని హాసము దొరల వేఱువేర పేరువాడి నియమించి విద్వజ్జనంబును రావించి వారలకుఁ బ్రణామపూర్వకంబుగాఁ బ్రయాణసమయసముచితంబులగు ధనకనకవస్తువాహనంబులు దానంబు లొసంగి తదాశీర్వాదపూర్వకమంత్రపరికల్పితాక్షతదూర్వాంకురాదిమాంగలికద్రవ్యంబులు భక్తియుక్తిం గైకొని వారలవలన ననుమతుండై హజారంబు వెడలి శైబ్యసుగ్రీవమేఘపుష్పవలాహకసమాహ్వయగంధర్వబంధురంబును, బతంగకులధురంధరపతాకికావిలిఖితకంధరంబును, శంఖచక్రగదాశార్ఙ్గాదిదివ్యాయుధసమన్వితంబునుంగా జతనపఱిచి దారుకుండు దెచ్చిన శతాంగంబు

నకుం బ్రదక్షిణంబు గావించి ముంగల నిలిచి యభంగురమంగళావహనినదచాతుర్యంబు లగుతూర్యంబులు సెలంగ సాంగికంబులగుచుం దోఁచుశుభనిమిత్తంబులకుఁ జిత్తంబు నందు సంతసిల్లుచు బలభద్రపూర్వకంబుగా నడచి రథారోహణంబు గావించి యొంట రుల నెలగోలు ప్రజలముందరం జనఁ బనిచి యదువృష్ణిభోజాంధకప్రముఖబంధులో కంబుతోడ సాత్యకి నత్యంతసావధానత్వంబున వెన్నుగాచి రమ్మని నియోగించి శుభ ముహూర్తంబునం గదలి సుమంగలీసలిలపూర్ణకలశయుగకుసుమదామదధిక్షీరఘటగా ముల నవలోకించుచు నభంగసముత్తుంగసౌధశృంగంబులనుండి పుణ్యాంగనలు పెల్లు వెదచల్లు సేసవిరులకు నుల్లసిల్లుచుఁ బురంబు నిర్గమించి యరుగునవసరంబున.

సీ. ప్రళయకాలోత్తుంగ ♦ జలధిభంగాభంగ, ఘుమఘుమంఘుమలతోఁ ♦ గూడియాడి
నరసింహవదనగ ♦ హ్వరసముత్థితమహా, కహకహాధ్వనులతోఁ ♦ గలసి మెలసి
యసమానహాసనదు ♦ ర్వ్యసనసంత్రాసది, గ్వసనఘోరార్భటుల్ ♦ కసటుసేసి
కనకదృక్పిశితభు ♦ క్కుటితనద్గర్ఘనకృ, త్కుటికభృద్ఘుటఘుట ♦ లటమటించి
బలసియూరీతిభువిలోనఁ ♦ బ్రబలి మెఱయు, శక్రలోకమహర్లోక ♦ సత్యలోక
తలతలాతలపాతాళ ♦ తలములంటి, భైరవంబయ్యెవిజయభే ♦ రీరవంబు. ౯౨.

క. చతురంగబలసమన్విత, గతినీగతి వేగిరమ్ము ♦ గలపటనములన్
జతనముగ నడచి యదుకుల, పతి కుండినపురముఁ జేరెఁ ♦ బ్రాభవమొప్పఁగన్. ౯౩.

క. తనరాక విని భీష్మకుఁడు, తనయాప్తులతోడ నపుడు ♦ తగురీతి నెదు
ర్కొని పూజింపఁగ యదునం, దనుఁడప్పురి బయలనుపవ ♦ నంబున విడిసెన్. ౯౪.

వ. అనిన శుకమహాయోగిం గనుంగొని పరీక్షిన్నరపుంగవుం డప్పటివృత్తాంతం [illegible]
తీఱవలయునని యడిగిన. ౯౫.

మ. కనకాచ్ఛాదనగౌరగౌరవసను ♦ గ్రస్ఫారదోర్దండలీ
వినిపాతాహితవీరవీరరసదృ ♦ గ్విజ్ఞాపనాజ్ఞప్తిభా
జననానాసురవారవారణమహా ♦ సంరంభహృత్పద్మన
జ్జనచక్రాద్యవతారతారకవిలా ♦ సశ్రీనఖాంచత్పదా. ౯౬.

క. కంసమదహంసవిదళన, శంసనముదితాయమాన ♦ శారీరసభా
హింసాపరదనుతనుజ, ధ్వంసనప్రభలోలనటన ♦ దమితవ్యాళా. ౯౭.

నర్కుటము. సరసిజపత్రవిలోచనసంస్కృతి ♦ సాగరమోచనసారకృపా
స్ఫురితసుదర్శనభవ్యహలుతాశన ♦ శోషితకైటభదానవపా

స్మరసమరోచితకైతవభాషణ ✦ సాధితనూతనభోజసుతా
హారబలిజిత్వరధాత్ర్యముఖామర ✦ హారిపదాంగదదీప్తికరా. ౧౦౩.

గద్యము. ఇది శ్రీమదనగోపాలశాశ్వతకటాక్షవీక్షణప్రాప్తచతురతరసాహితీవైభవ చక్రపామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల మార్గణవిశ్రాణితమహాఫల కోవిదనుతభాగధేయ కోటీశ్వరనామధేయప్రణీతంబైనభోజసుతాపరిణయంబను మహాప్రబంధంబున ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవర్ణనీయశీతవీ, క్ష్మావిద్ధహృదయలలితవి ♦ హారవిచారా
పావనజనతావనబృం, దావనఘటితప్రచార ♦ నందకుమారా. ౧.

వ. అవధరింపు మప్పరీక్షిన్నృపాలునకు శుకమహాయోగి యిట్లనియె. అట్లు యదుకుల
ధురంధరుండు విదర్భనగరసవిధసముచితోద్యానానవద్యమధ్యప్రదేశంబున నపరిమిత
శంబులతోడి యరిదిసూరేపుటంపుఁదేజున నమరినజీవదంతపుంబలకలవింతం
పడకింట విడిసి వివిధసామంతమహీకాంతులను, యదువృష్ణిభోజాంధకప్రముఖులగు
బంధుజనంబులను, దదుద్యానబహిరావరణప్రదేశంబులఁ జతురంగబలంబులతోఁ
దగుపట్టుల విడియంబంచి విదర్భరాజసమర్పితవివిధోపచారంబులం
మితవిభవంబున నున్నయవసరంబున. ౨.

సీ. విరహిజనస్వాంత ♦ విదళనకుంతంబు, తరులతాకల్పిత ♦ తల్పలతాంత
మంగనానూత్నవి ♦ హారనిశాంతంబు, శిశిరస్తురాత్రిసం ♦ స్థితినితాంత
మభినవకిసలయ ♦ వ్యాకీర్ణదంతంబు, సుమగంధసురభిళ ♦ తనుగిగింత
మనుగళన్మధురస ♦ వ్యాప్పృతానంతంబు, భావజాసుగలక్ష్మ ♦ పథకక్రాంత
మఖిలజనహృద్యసంతతో ♦ ద్యానసీమ, దేవతాస్వైరగకగ్రాంత్య ♦ భావతాతి
బహుళసుమనఃపరాగసం ♦ పాద్యమాన, సంతతవసంతసుగుణా ♦ సంభ్రమంబు.

మ. విదితంబయ్యెదివాకరాండపుకుద ♦ గ్వీథీగతుండౌటనా
య్యదుమార్గన్యక్కృతాధివాసపరిల ♦ భ్యాయల్లకప్రజ్వల
ద్భిదురార్తిందుహిమాంబుపూరమయభూ ♦ భృన్నైకసానుస్థలీ
సదనాక్రాంతనితాంతసంగతులఁదీ ♦ ర్చంగోరుడెందంబునన్.

మ. వెనుఁజో కైలశకులవ్యథన్ స్మయతఁజూ ♦ పెన్నిగ్ని మిత్తంబుకా
ననవహ్నిన్ గ్రసియించెనీతఁడనిత ♦ న్మత్తోస్వభుముంగిపఁగ్ర
ష్ణునిమీఁదన్ ధ్వజమెత్తివేఁచుమరుఁడం ♦ చుంజేంయుంక
దనరెంగానియొడంగనంబడునెమి ♦ నంభ్రాంతినైచుమున్.

మ. రమణాలింగనగాఢతాసుఖభర ♦ ప్రహ్వాపాంభూవేశ్వ
ప్రమదాపాదనిజాధరార్పణకృతి ♦ ప్రౌఢంబునెంనెన్.

తమదోషంబునకేమియొందుగుణమె ♦ న్నంజెల్లునంచుఁ సుదృ
క్సముదాయంబుతదేకసేయతగనం ♦ గాహెచ్చెఁ బైకధ్వముల్. ౬.

ఉ. మాఁకెనఁ బోల్పఁ గాఁ దగని ♦ మస్తు మెఱుంగు నశీతునందు పీ
లికను పట్టుమమ్ము భళి ♦ రా సవరించెను మస్తుమాటిన
ట్లీకడనీమధూపకృతి ♦ నేమవనౌనని వానిపల్లవ
శ్రీకలనంబు గాంచెనన ♦ స్త్రీలరదాంశుకముల్ రహింగనెన్ ౭.

మ. మెలఁతల్ దోహదదోహనప్రవణతన్ ♦ మేపుం బిపుష్పావళీ
విలసద్గుచ్ఛమహోఘమున్ నివిరిఁ ♦ విన్ బంభరీవత్సపు
ష్కలత్పుష్టిన్ ఘటియించితత్సురభిభా ♦ స్వన్మాక్షికాక్షీరధా
రలొగింబల్లవపాత్రి నించిమదనా ♦ ర్చల్ సేసిరవ్వేళలన్. ౮.

సీ. మంజుగుచ్ఛమ్ముగాంక ♦ మండలాంకంబులు, ఘనమహీరుహభద్ర ♦ భవ్యరుచులు
కుంజకుంజరగండ ♦ కుంభితమదధార, లసమాస్త్రిఖడ్గరు ♦ గ్వసరణములు
మృదులతాభామినీ ♦ మృగనాభితిలకమ్ము, లుద్యానమాశ్రవ ♦ జోత్పలములు
యమదిగాశుగహస్తి ♦ హస్తశృంఖలములు, బహుళకేసరతృణ ♦ గ్రహణమణులు
సతతముస్తాప్తినాదర ♦ స్తబ్ధరోమ, పవిసమరదారసంతత ♦ బాధభిద్య
మానభూవివరోద్ధకుం ♦ భీనసేంద్ర, గరళఘామ్యలుమధుపరే ♦ ఖలుచెలంగె. ౯.

మ. ఘనశీతర్తుమహాంధకారములడం ♦ గన్ మల్లికాసూనశో
భనక్షత్రపరంపరల్ నిగుడఁద ♦ ద్భవ్యప్రభాచంద్రిక
ల్దనరన్ మాధవుఁడన్ విధుండు విలసి ♦ ల్లంగాకయమ్మానినీ
జనతాస్వాంతశిఖాకలాపములనా ♦ ర్ద్రంబూడు నేయేరికిన్. ౧౦.

తే. స్థాణువునకైనఁ బల్లవ ♦ శక్తిగలుగ, వెలసినవసంతమొక్కటి ♦ కలుగుఁగాక
మానకుపితనితంబినీ ♦ మానసాశ్మ, వితతికరఁగునెయెటువంటి ♦ వేళనైన. ౧౧.

సీ. మాధవసంవ్యాన ♦ మాంజిష్టవసనంబు, వనరమాకృతపట ♦ వాసకంబు
ఘనకుంజకుంజర ♦ కాంచనవర్ణంబు, క్ష్మాజవీరాతామ్ర ♦ కంచుకంబు
విరహిహృదుద్గత ♦ స్మరకృశానుభరంబు, లతికాహిఘణమణి ♦ వితతదీప్తి
కుంభీనదృతశోణ ♦ కూలరజోరాజి, హైమనకితవని ♦ శాంతసంధ్య
విపులవనరాశిసముదిత ♦ విద్రుమప్ర, రోహసంజాతనిర్నిద్ర ♦ రుక్ప్రకాండ
మంగజతురంగవల్గనో ♦ ద్భూతరజంబు, విస్ఫుమంబయ్యెవనవీథిఁ ♦ గుసుమరజము.

మ. స్మరభద్రేభతఁ జెల్వెఁ జందనన గాం ♦ చద్గంధవాహంబు పు
ష్కరఖేలన్మధుపాళిశృంఖలపరా ♦ గస్వర్ణపర్ణాస్తృతి
స్ఫురదుత్ఫుల్లసుమాళిపద్మకమధు ♦ స్ఫూర్జన్మదాసారపై
కరవాభీలపురోధయాయుకతిశా ♦ కధ్వానఘీంకారితన్. ౧౩.

సీ. ఘనకుంజమ్మృగనాభి ♦ గతరక్తధారలు, స్మరశిలీముఖముఖ ♦ జ్వాలనశిఖలు
పీకుత్పాతలిఫాల ♦ సార్ద్రసిందూరమ్ము, లారామకమలాంఘ్రి ♦ యావకములు
పికజాతవాయాన ♦ ప్రకటకోపరసమ్ము, లవనిజమానిజ ♦ టాళికుచులు
మధువర్ణపరిదృశ్య ♦ మానేంద్రగోపమ్ము, లారణ్యకాసార ♦ హల్లకములు
సాంద్రవనరాశిభాస్వరా ♦ స్థానపీఠ, సన్నివిష్టసుమాకర ♦ సన్నిధాన
ఘటితనీరాజనప్రభా ♦ చ్ఛటలనంగ, నుల్లసిల్లెవనమ్ములఁ ♦ బల్లవములు. ౧౪.

శా. క్ష్మారుణ్మండలశాంబరీపృథుతర ♦ స్తంభంబునన్ మాధవుం
డారూఢిన్ జనియించిశీతబుతుమాం ♦ సాశిన్ వడిన్ ద్రచ్చిచో
నారక్తద్యుతిపూరతన్నఖశిఖా ♦ వ్యామోహకృద్దీప్తిచె
న్నారంగింశుకకోరకమ్ములుసము ♦ ద్యల్లీలలన్ రంజిలెన్. ౧౫.

శా. పున్నాగంబులుపూచెనుంపఁడగదన్ ♦ బుద్ధిన్ వసంతుండవే
తన్నాళీకశరాసనప్రభునకుం ♦ దానమ్ముచో నాతఁడా
పున్నాగంబులెపూనిపాంథవిజయ ♦ స్ఫూర్తిన్ విజృంభించెనె
ట్లన్నన్ గెల్పులభించువేళలనకృ ♦ త్యంబైన మేలియ్యదే. ౧౬.

సీ. కేళీసరోవరా ♦ లోలకల్లోలసం, రావంబుమర్దళా ♦ రవముగాఁగ
మకరందరసపాన ♦ మాద్యన్మిళిందఝం, కారంబుతగుసుపాం ♦ గంబుగాఁగ
శుకకోకిలకలాప ♦ సుకచిరాలాపంబు, జతగూర్చువందిసం ♦ స్తుతులుగాఁగ
రమణీయవిస్ఫుమర ♦ సుమనఃపరాగంబు, కెంబట్టుజవనిక ♦ డంబుగాఁగఁ
జలితకిసలాభినయహస్త ♦ చలనమమర, మధునిముందటవనరంగ ♦ మధ్యమందుఁ
దనరుకరువలిసూత్రధా ♦ రునివిలాస, లలితగతులలతాపాత్ర ♦ ములునటించె. ౧౭.

క. విరహిజనమానహారిణో, త్కరములనుఋమాడిబలుమ ♦ గంటిమిమిగులన్
మెఱయువలరాచబెబ్బులి, కరరుహములుతనరుఁగింశు ♦ కమ్ములమొగ్గల్. ౧౮.

క. అలరువిలుకాఁడుపాంథుల, గెలువన్ గమికింపనతని ♦ కిన్ మధుఁడుప్రియం
బలరనొసంగినతరకస, ములవలెనుగుసుమనికుంజ ♦ ములుగననయ్యెన్. ౧౯.

మ. అతినీరంధ్రనికుంజబింబఫలపీ ♦ ఠాసక్తకీరంబుత
ల్లలి కానంబలితత్రికంబగుమని ♦ ల్వన్ జెక్కులంజక్కగు
చ్ఛతతుల్ గన్పడు నైకపాంథసజయా ♦ సక్తస్వరాగ్రస్థలా
నతవాలాత్తఖలీనసూత్రహయతూ ♦ ణద్వంద్వముం బోలుచున్. ౨౦.

సీ. మానరోగంబులు ♦ మానులొల్లమిఁ జెందె, మహనీయజాతిసం ♦ పదను మదను
వేలాపరిష్కృతుల్ ♦ విరహులొల్లమిఁ జెందె, నతులితోద్యానదే ♦ వతలలతల
శ్వేతతాశిశిరముల్ ♦ శీతాంతమునఁ జెందెఁ, బ్రణయకోపార్తుల ♦ తనులవనుల
భూతిధర్మముల ♦ జాతమొల్లమిఁ జెందె, సంద్రపుష్పితనమే ♦ రువులనవుల
మంజుతరకుంజసుమపుంజ ♦ మసృణఘుసృణ, రసనదృశకౌసుమపరాగ ♦ రాగజనిత
మోహసన్మోహజంతుస ♦ మూహమృదుల, మలయమరుదంకురమ్ములు ♦ కలయవిసరె.

సీ. తొలుదొల్తఁ బొదరిండ్లఁ ♦ దూఁటి క్రొన్ననలపై, బ్రాలి మధువు లేమి ♦ వనట చెంది
కోరకతతులపైఁ ♦ జేరియాసక్తి చే, నవిప్పిల్చియూపోవ ♦ కపలి కేగి
కుసుమ మొక్కటియబ్బ ♦ వెసమూఁగి మధుపాన, నక్కొండుటను జేసి ♦ వెక్కువుట్ట
నించుకించుకత్రావి ♦ చంచువుపదనొంద, నాతృప్తిఁ గోలఁబో ♦ నందులేమి
నచటుఁ బాసియూవనమెల్ల ♦ నరయఁ గోరి, వెతను దిరుగాడు ననిలాభి ♦ హతి నిసోలుఁ
జైత్రికాదిక్షుధాక్రాంత ♦ చంచరీక, విసరము వ్వేళ వనమెల్ల ♦ ముసరుకొనియె. ౨౨.

క. శరవర్షధారలుడుగక, పఱపెడు నసమశరకుసుమ ♦ బాణాసనవి
ష్ఫురితగుణారావమ్ములు, తఱుచయ్యెన్ మత్తమధుప ♦ తతి నినదమ్ముల్. ౨౩.

సీ. శిశిరర్తువిరహాదు ♦ ర్దశదీఱ సహకార, సీధుసుధాప్లుతి ♦ చెందఁ దేఁటి
స్థలపద్మకరపద ♦ చలనాప్తినిజెలంగి, కోదమతుమ్మెదమూఁకఁ ♦ బెదరిమూచి
గుచ్ఛస్తనస్రంసి ♦ కుసుమరజోరాజి, సంవ్యానవసనంబు ♦ చక్కఁ జేర్చి
చందనభూమిజ ♦ శాఖాళికరమూఁది, గంధవాహవిలాస ♦ గతులఁ దేచి
వనరమాశైలదుహితృ ♦ కృపాకటాక్ష, పునరుదంచితహృదయేశ ♦ భువనవిజయ
సాధనసమగ్రకిసలహ ♦ స్తములుదనర, వల్లరీకేళినీకాంత ♦ యుల్లసిల్లె. ౨౪.

మ. చెలియొక్కర్తుముఖాబ్జవాసనకునై ♦ చిట్టాడు భృంగావళుల్
తొలఁగన్ మోముమలంచుడుందిలకముం ♦ దూరంబునం బోవన
య్యళులాత్మీయమతిం దదీక్షణగతిం ♦ బ్రాపించె జూనుల్లస
త్తిలకశ్రీలనగన్ గతానుగతముల్ ♦ తిర్యక్కతుల్ నామహిన్. ౨౫.

ఉ. తరుణియొకర్తుపాదమునఁ ◆ దన్నినఁ గ్రొన్ననగుంపునన్ జిగిన్
మెఱసి యశోకభూజమువి ◆ మిశ్రితతత్పదయావకద్రవ
స్ఫురణ మెచూపఁదోఁడివిరి ◆ బోణులకుంబువులంచుఁ దెల్పెని
ర్ఝరగతిఁ బ్రాలునమ్మధుక ◆ రమ్ములుగుప్పకరిన్నటించుచున్. ౨౬.

మ. అనయంబున్ ద్విజకోటితోఁడిసహవా ◆ సాసక్తివర్థిల్లుచున్
వనవాసంబొనరించుచుండుమముని ◆ వ్రాతమ్ములుచ్ఛిష్టశీ
ధుసంసిక్తులఁ గానొనర్చిరనుచున్ ◆ దూషించియశ్రుప్రజం
బునిరూఢంబుగఁ దాల్చిమాడ్కిఁ బకుళం ◆ బుల్ నించెఁ బూఁదేనియన్. ౨౭.

ఉ. ఆతతినొక్కయంగనయు ◆ పాంగములేకయుగీతిఁ బాడఁద
చ్చాతురిరోమహర్షణము ◆ సంధిలునట్లసకుట్మలస్థితిం
బ్రీతిఁ బ్రియాళుభూజమల ◆ రించెసుమాసవమత్తభృంగసం
గీతముపాంగభంగిఁ జెలఁ ◆ గించుచుఁ దన్మృదుగానసంపదన్. ౨౮.

శా. శ్రీమంతుండఁట యేమిచెల్పనగుమున్ ◆ గృష్ణుండుగోపాంగనా
స్తోమాచ్ఛాదనపశ్యతోహరతని ◆ చ్చోచెల్లిఁ గొల్లాడెఁ గా
మామానంబనినట్లనవ్వఁ జెలిఁ బ్రే ◆ మంగాంచిసాకూతతం
బామున్నవ్వినయట్లనివ్వటిలెఁ బూ ◆ న్నల్ గ్రొన్ననల్ నించుచున్. ౨౯.

ఉ. బాలకరాప్తిఁ దత్పదృశ ◆ పల్లవమిచ్చెరసాలసాలము
ద్వేలపదాప్తిఁ దన్నిభన ◆ వీనసుమంబులసంఘటించెఁ గం
కేళిహసాప్తినేనుగలి ◆ గింపఁగఁ జెల్లదితత్సమంబులౌ
పూలనఁ బల్లవాప్తిసుర ◆ పొన్నలుగ్రొన్ననలిచ్చెనచ్ఛతన్. ౩౦.

మ. అలిపుష్పస్థితిమానిచెందునెప్రవా ◆ ళావాప్తినెందేనియన్
చెలిమాటన్ సతిమోముద్రిప్పినగన ◆ చ్చెంతన్న మేరుద్రుమం
బలరెన్ మంకెనయంచు బ్రాలుననియే ◆ లాపల్కఁ గానొల్లదీ
కలికంచుంబికసూక్తినాడెడులతా ◆ కాంతాళితోనవ్వినన్. ౩౧.

మ. ఇతరస్త్రీనిహితాధరక్షతముప్రా ◆ ణేశుండుపీటీరస
స్థితిచేమాటుటచుంబనంబునప్రకా ◆ శింపంగబిట్టల్కఁ దో
నతిపోపొమ్మనినంతఁ జెంగటనపు ◆ ష్పంబయ్యెగోఁగేయముప్పూ
యతివన్ వేళయిదంచుమాఁగునకువా ◆ లమ్ముల్ మనుండిచ్చెనాన్. ౩౨.

మ. స్వరవాణీకలవాక్ప్రపంచములతో ♦ వైరంబుగావించు త
త్పరపుష్టాళికి కోకిలన్ వెలిచి మేఁ ♦ తల్ చూతముల్ దాఁపన
త్తతినమ్మానినినమ్మికిచ్చుగతిహ ♦ స్తంబుంచఁదోడ్తోనెని
ర్భరలీలన్ గిసలప్రసూనఫలసం ♦ పత్ప్రాప్తిహెచ్చెంగడున్. 33.

మ. వనజాక్షీముఖనవ్యపూర్ణశశిబిం ♦ బస్ఫారరాగంబుదోఁ
చినవేళన్ స్మరదేవసన్నిధినుద ♦ ర్చిర్భారదీపవ్రజం
బునిరూఢస్థితిఁ గాంచఁజూచిజనముల్ ♦ పూఁబోండ్లవక్త్రద్యుతిన్
గనకాంభోజముపూయనంద్రుతిసనే ♦ కల్పింపనీసంగతుల్. 3౪.

సీ. శశికరక్షీరజో ♦ విశదాభ్రవిభ్రమా, యాతకైరవగుచ్ఛ ♦ హంసకులము
మకరందరసవర్ష ♦ మాద్యదిందీవర, ప్రాగ్భారచాతకా ♦ ర్భకచయంబు
స్ఫాటికవేదికా ♦ ఛాయామరీచికా, సంవిన్నపాంథహృ ♦ చ్ఛంబరంబు
జలసూత్రసలిలతే ♦ శతుషారశీర్ణపి, కాదష్టకిసలయో ♦ పాధరంబు
మలయపవమానహిమమరు ♦ ల్లలితకలిత, దీధితిజపాకుసుమహాసం ♦ తీచయంబుఁ
గనుచు నామనికృష్ణసే ♦ వార్థమడిగి, యఖిలఋతుసంపదవహించి ♦ నట్లయుండె.

మ. స్మరయోగీశ్వరుఁడధ్వనీనజనతా ♦ సంహారవాంఛన్ వనా
గ్వరరాడంచదశోకగుచ్ఛనివహో ♦ ద్యద్వహ్నికుండంబునన్
బరపుష్టారవమంత్రఘోషముదలి ♦ ర్పన్ వేల్మిగావింపభీ
కరమైపుట్టినకృత్యనానెగసెభృం ♦ గశ్రేణినీలచ్ఛవిన్. 3౬.

సీ. తియ్యదేనియఁగ్రోల ♦ ద్విగుణీకృతంబైన, మధురతనధరబిం ♦ బములుదనర
హురుమంజిసకులతో ♦ నొఱపుగాఁబెనఁగొని, కదియుమల్లెసరాలఁ ♦ గంఠమలర
వివిధప్రసూనతే ♦ ల్పవిహారములఁదనూ, కమలవాసనకదం ♦ బమయివిలసఁ
జెరివినవిరులకై ♦ చిట్టాడుమగతేఁటి, చాయలనిదువాలు ♦ జడలుమెఱయ
వలిపెచెంగావిపావడ ♦ కలసిమెఱయఁ, గోమరుచిపురోకుటంగద ♦ ట్టములువర్వ
చిఱుదొడలమిన్నతెంతేని ♦ చికిలిసేయఁ, దెరవలెనసిరివిరులయో ♦ వరులవరుల.

వ. ఇత్తెఱంగున సకలవిరహిణీజనజైత్రం బగుచైత్రంబు విజృంభించునవసరంబున విదర్భరాజనగరసవిధోద్యానసీమ విడిసియున్న యన్నలిననయనుండు నిజాంతరంగవిజ్ఞానకళాభిరాముం డగుకింకిణిధాముం డనునమంగుంజెలికాని కైదండం బూని యవ్వనింగలసౌభాగ్యవిశేషంబునుం జూచుచెపంబున రుక్మిణీచపలలోచనవలన నుపగతం బగు

మరులుకొఁ నెపనయించుటకు వెడలె నట్టియెడ నలప్రియవయస్యుండు నొక్కెడఁ దదుద్యానసౌభాగ్యంబు చూపి గోపాలదేవున కిట్లనియె. ౩౮.

చ. కమలదళాక్షచూడుమిటఁ ♦ గ్రమ్మెడుఁదుమ్మెదపిండు మెండుగా
సుమరజమంగసంఘములఁ ♦ జొప్పడఁ బొప్పెడు నధ్వనీనబృం
దములజయింపఁబంపు నెడ ♦ దర్పకుఁడాత్తబలంబు వెంటనీ
భ్రమరకులంబుఁబిల్చిపట ♦ నానమొనర్పఁగఁబంచెనోయనన్. ౩౯.

గీ. బహుళకింశుకచంచలా ♦ భాసివిపిన, ముదిరసందోహసర్వతో ♦ ముక్తనినద
మధురసాసారమనఁదోఁచు ♦ పృథులకరక, సంఘమున నిప్పుపూలొప్పె ♦ నరసిజాక్ష. ౪౦.

క. సురసాలము హరువుననీ, సురసాలముడనరెనిచటఁ ♦ జూడుము కిసల
స్ఫురదురుచినిచయంబులు, కురువిందాభరణదీప్తి ♦ కొమరుపహింపన్. ౪౧.

చ. మలకలు గాఁగఁ దేజిగురు ♦ మావిజిగిన్ దొగ రెక్కు తేటిచాల్
నిలిచినయందమిచ్చటభ ♦ ళీ యనవయ్యె డుఁజూడవయ్య యో
నళినదళాక్షపాంధులది ♦ నంబునఁగుత్తుకగోయ నెత్తుటన్
దళమయితోఁచుచున్న రతి ♦ నాథుని మేల్కిరునుంబలెం దగన్. ౪౨.

ఉ. నీరజనాభ కంటివెవ ♦ నీరమపుష్పిణియౌటఁగాంచి గొం
తేరహినీయనంగువన ♦ దేవతలీసుమపుంజశేళికా
గారమునందుఁగూడుకొని ♦ గంధఫలీచయదీపభృంగరుచుం
కారసుగీతికల్ మొఱయఁ ♦ గావిసులన్ దళిమంబమర్చుటల్. ౪౩.

సీ. తలఁబ్రాలువ్రాయుచో ♦ నిలమీఁదఁ జెదరిన, ముత్యాలనమధూక ♦ ములు వెలుంగఁ
గవగూడియంగనల్ ♦ ధవళంబులనునట్లు, చంచరీకాంగనా ♦ స్వనము నిగుడ
మునుమున్ను నిగిడెడు ♦ మునులయాశీర్వాద, ఘోషంబులనద్విజో ♦ క్తులు సెలంగఁ
గలయ నెల్లెడమించు ♦ కాహళారవమునాఁ, గలకంఠనాదముల్ ♦ గ్రమ్ముకొనఁగ
వికచకింశుకకుసుమన ♦ వీనకాంతి, సంతతివసంత మైపర్వఁ ♦ జైత్రవిభుఁడు
వనరమవరింపనాయితె ♦ పటిచినట్టి, పరిణయాగారమీవనీ ♦ భాగమధిప. ౪౪.

వ. అని యనేకవిధమ్ములఁ బ్రియవయస్యుండు విన్నవించునవసరంబున. ౪౫.

సీ. సఖుఁడు పల్లవజాల ♦ సౌభాగ్యమునుతింపఁ, దరుణిపాదాబ్జములల్ ♦ దలఁచిదలఁచి
చెలికప్రపుటనంటి ♦ చెలువును బొగడంగ, నెలవాగనును దొడల్ ♦ దలఁచిదలఁచి
నరసవయస్యుండు ♦ చంపకంబును తింప, జలజాస్యనాసికఁ ♦ దలఁచిదలఁచి
మిత్రుండురహిమించు ♦ మెట్టతామర నెంచ, నలివేణి నెమ్మోముఁ ♦ దలఁచిదలఁచి

సంగడీఁడు సమంచిత ♦ చంచరీక, తతినిగొని చూడ సతి వేణిఁ ♦ దలఁచి తలఁచి
మఱిమఱియు వేఁడ్కఁ గాంచు మ ♦ న్మథునకు, నింతిపై మోహమంతంత ♦ కెక్కుడయ్యె.

క. లలనన్ బాళిను పవన, స్థలి నానాగతుల నిట్లు ♦ దలఁచుచు యదురా
ట్కులనాథుఁడు కోకిలకా, హళినాదము సైఁపరామి ♦ నడలున్ మిగులన్. ౪౭

చ. అడలుచు నీగతిన్ బ్రియవ ♦ యస్యుని గన్గొని యయ్యదూద్వహుం
డుడుగక పైపయిం గనియు ♦ నుగ్రసుమాశుగతీక్ష్ణబాణపుం
జడికిఁక నోర్వఁ జాలననుచుఁ ♦ జాలనలంగి కలంకఁ జెందెడుం
బెడమది యేమి సేయుదు వి ♦ నీతసఖా చెలిఁ జూచు టెన్నఁడో. ౪౮

క. నీ పలికిన పలుకులె యి, ద్దీపకముల్ మాకుఁ గన్నె ♦ తిన్ననిరూపున్
జూపట్టఁ జేసె నితర, వ్యాపారము దెలియదేమి ♦ రా ప్రియమిత్రా. ౪౯

సీ. స్మరమృగేంద్రకిశోర ♦ చాపమౌర్వీఘోర, నినదార్భటికిఁ దాళ్ళ ♦ నిలుపరాదు
మకరందరసపాన ♦ మాద్యన్మిళిందౌఘ, ఝంకృతుల్ పెంపైన ♦ సైఁపరాదు
విరహిహృద్భేదనో ♦ ద్వేలకోకిలకల, ధ్వనుల నాలింపంగఁ ♦ దరముగాదు
వివిధకాంక్షాభంగ ♦ విరహసముత్తుంగ, జలరాశిఁ దరియింపఁ ♦ దరముగాదు
కాముకతటాకతటసము ♦ త్కటరథాంగ, జాలశృంగారలీలకుఁ ♦ దాళరాదు
మదవతిఁ దలంచి కంటికి ♦ నిదురరాదు, కింకిణీదామ యీకాన ♦ నాంకసీమ. ౫౦

సీ. విరిసురటీలచేఁ ♦ దొలఁగు నేయీ కాఁక, పువుఁబోడి యూర్పుగా ♦ డ్పులను గాక
తలిరాకుగుత్తుల ♦ దలఁగు నేయీ కాఁక, నవబోణి కేలుసోఁ ♦ కినను గాక
పన్నీటి వలువదలం ♦ బాయు నేయీ కాఁక, నెలఁత మైచెమ్మట ♦ నీటఁ గాక
అన్యకథాసక్తి ♦ నడఁగు నేయీ కాఁక, వెలఁది వృత్తాంతంబు ♦ వినుటఁ గాక
పరిపరి నితాన ఁబూఁదేనె ♦ నెరయ మేన, నించినంత నెచను నెయీ ♦ నిండు కాఁక
నీరజాతాక్షి పలుకుతే ♦ నియలఁ గాక, యేల చెలికాఁడ నీవు న ♦ న్నిట్లు వేఁడ. ౫౧

వ. అని యిత్తెఱంగున నయ్యదుకులోత్తముండు చిత్తభిత్తిమీఁద నత్తమిల్లి నయుల్లమున వననివిహరమ్ము క్రొత్త సేయుటయుఁ జిత్తజుని చేతిచివురాకు కత్తికోఁతలకు నుత్తలపడుచు నత్తెఱంగున నచట నిలువనోపక మెత్తంబడిన తాలిమిం జిత్తభిత్తి నత్తలోదరి హావభావంబులు చిత్రించిన తెఱంగున హత్తుట యుత్తలపడుటం జూచి కింకిణీదాముం డతని కిట్లనియె. ౫౨

క. మేరాయిది మీవంటిమ, హారాజున కెందు నవ్వ ♦ రా సరి నృపతుల్
ధీరోదాత్తుఁడవిటులీ, యారాటము నీకు నాయ ♦ మా వనమాలీ. ౫౩

క. మరునిబల మెల్లనీదగు, కరచాతురిఁ వ్రాసివేఁడఁ ◆ గాఁదగుదానన్
మరుఁడుప్రసన్నుండగున, వ్వరుస నెఫలియించునీదు ◆ వాంఛిత మెల్లన్. ౫౪.

చ. అనిమృగనాభికర్దమము ◆ నబ్జదళంబును దెచ్చికూర్మితో
ననుఁగువయస్యఁడియ్యనవు ◆ డయ్యదువంశపయోధిచంద్రుఁడిం
పెనయఁబరిగ్రహించియెటు ◆ లేనియునూఱటయైన మేలటం
చనుపమచాతురీభరితుఁ ◆ డైలిఖియింపఁదొడంగెనత్తఱిన్. ౫౫.

చ. అళులనుజందమామనసి ◆ తాబ్జశరమ్ముల గెల్పుచిందమున్
నలలితచక్రవాకముల ◆ జైత్రకృపాణియుపీరమాల్యమున్
జలరుహలోచనుండువరు ◆ సన్ లిఖియించుచువచ్చియంతలో
నలమెడుమోహమగ్నతద్పు ◆ గబ్జములించుకమూసిక్రమ్మఱన్. ౫౬.

క. తెలిసికనుదెఱచిమతియుం, బులినమ్ములనఁటులుతూర్య ◆ ములుపద్మములున్
విలసితశృంగారకళా, కలితమ్ములుగాఁగవ్రాసి ◆ కంసారితగన్. ౫౭.

సీ. అళికలాపముఁవ్రాయ ◆ నలకలైకనుపట్టె, వనజారివ్రాయంగ ◆ వక్త్రమయ్యె
నల్లగల్వలువ్రాయ ◆ నయనయుగ్మంబయ్యెఁ, గంబువులిఖియింపఁ ◆ గంఠమయ్యెఁ
జంపకంబునువ్రాయ ◆ నతినాసగాఁదోఁచె, నసివ్రాయఁజికిలిరో ◆ మాళియయ్యె
నలరుదండలువ్రాయ ◆ హస్తయుగ్మంబయ్యె, మఱచివ్రాయనిచోటు ◆ నుధ్యమయ్యె
సైకతంబులువ్రాయ ◆ జఘనభాగంబయ్యె, నెగిననంటులువ్రాయ ◆ నూరులయ్యె
బిరుదుకాహళములువ్రాయఁ ◆ బిక్కలయ్యెఁ, దమ్ములనువ్రాయఁబాదప ◆ద్మములయ్యె
నేమివ్రాయంగఁదలఁచినే ◆ నేమివ్రాసి, తనుచునివ్వెఱఁగందెను ◆ యదువిభుండు.

గీ. ఇట్టులద్భుతమతినున్న ◆ కృష్ణుఁగాంచి, కింకిణీదామఁడిట్లనుఁ ◆ బంకజాక్ష
నేనుదెలిపినదొకటియు ◆ నీవువ్రాసి, నదియొకటియయ్యెనదిగదా ◆ యద్భుతంబు.

క. మనుజుఁడుదనమదిఁదలఁచిన, యనువున నేసేయఁగార్య ◆ మనుబుధవాక్యం
బనఘాతప్పె నెనీమది, వనజేక్షణయుండదాని ◆ వ్రాసితివెలమిన్. ౬౦.

చ. అనుటయునయ్యదూద్వహుఁడు ◆ నత్తఱిభోజనృపాత్మజాతయుం
గనుపడినట్టులైనసుమ ◆ కార్ముకకార్ముకఘోరశింజనీ
నినదముకర్ణరంధ్రముల ◆ నెక్కొనితార్మిచలింపసేయ నె
మ్మనమునవొందుదోఁపకల ◆ మానినిఁగన్గొనిదైన్య మేర్పడన్. ౬౧.

చ. అలిగెడవేటికేసరిసి ◆ జాయతలోచనపల్కవేటికె
చిలుకలకొల్కియేలపయ ◆ నేయువుతెల్పఁగదేలతాంగి మొ

క్కలమునవాపయింగనలఁ ♦ గాఁదగు వేనగుమోముఁజూపుమో
జలరుహగంధిలాఁ తెనకె ♦ చంద్రముఖీచలమేలభామినీ. ౬౨.

ఉ. భూసురుఁడేగుదెంచివిరి ♦ బోణికినీపయికూర్మియగ్గలం
బైసమకూరునోయగుదు ♦ లాగ్రణినీవిఁకజాగుసేసినం
గాసిలుఁజూననానిజము ♦ గాఁదలపోసితిఁగానియావితం
బోసరసీరుహాక్షియిటు ♦ బొల్లమినేయుటెఱుంగనింతయుఁ౯. ౬౩.

సీ. కమలాక్షినీకటా ♦ క్షములుగల్గినగాని, చంచరీకములజ ♦ యించఁజాల
నలివేణినీపల్కు ♦ లాలకించినగాని, రాచిల్కబహుసారు ♦ సైఁచఁజాల
ముగుదనీనెమ్మోము ♦ ముద్దుగొన్నను గాని, హరిణాంకుగరువంబు ♦ నణఁపఁజాల
రాజీవనయననీ ♦ రాకఁగాంచినఁగాని, యంచలపొగరుమా ♦ యించఁజాల
వెలఁదినీమేననేకీభ ♦ వించికాని, యించువిలుకానిమాయజ ♦ యించఁజాల
నేలరారాపుసేసెద ♦ వేలతాంగి, యలఁతనిఁకఁదాళనీయాన ♦ హంసయాన. ౬౪.

ఉ. నీనిడువాలుకన్దళుకు ♦ నీదగువెన్నడకుల్కునీజగా
తేనియలొల్కుపల్కుకడు ♦ తేఁటగునీనునుమోవిరంగునీ
కౌనుమెఱుంగునీతొడల ♦ కైఁపుననీసొగసైనరూపునో
మానినినూనినిల్వఁడిఁక ♦ మానసమాననుమీనుకూస్తురిపైక౯. ౬౫.

క. అని పెక్కుగతులదీనత, గనుపడఁబ్రార్థించుచుండు ♦ ఖామణిమీఁద౯
మనసిజుఁడుమెఱుఁగుచాయల, ననబాణాకత్తిరురును ♦ నల౯బరపించె౯. ౬౬.

శా. ఫుల్లేందీవరపత్రనేత్రకచాం ♦ భోజన్ఫురద్వక్త్రియై
యల్లీలావతియాత్మనెక్కొనఁగఁద ♦ ధ్యానాత్తతంబక్వనా
మల్లధ్వంసివిలోచనద్వయమునా ♦ త్మస్వైరిపూర్ణోదయో
ద్యల్లీల౯వహియించనోడెననన ♦ ర్థస్థైరత౯జొప్పడె౯. ౬౭.

సీ. దండశూకాధీశ ♦ తల్పుఁడౌకృష్ణుని, మందానిలములకుఁ ♦ గ్రిందుపఱిచె
రామత్రయావతా ♦ రమగన్న వెన్నుని, నుదుటుకోయిలఘాటి ♦ కొదుఁగఁజేసెఁ
గనకాంబరచ్ఛన్న ♦ గాత్రుఁడౌశౌరినీ, కొదమతుమ్మెదలకు ♦ బెదరఁజేసె
సింహికాసుతశిర ♦ శ్ఛేదియాయదువర్యు, జాబిల్లికాఁకకు ♦ జడియఁజేసెఁ
గుంభినీభర్తయైనట్టి ♦ గోపవిభుని, దనదురసదాడివింటికిఁ ♦ దరలఁజేసె
ననినముల్లోకములనింక ♦ నరసిచూడ, మదనునిభుజాబలమ్మున ♦ కెదురుగలదె. ౬౮.

సీ. కలశాబ్ధి నేప్రొద్దు ♦ వెలకొంటనంటిన, తద్దీప్తినామేన ♦ ధవళిమలర
దావానలాస్వాద ♦ నాజన్యధూమాంకు, రములనాఁబలకాంకు ♦ రముసెలంగ
జఠరస్థితానేక ♦ జలధులొక్కుమ్మడిఁ, జెమ్మగించినరీతి ♦ స్వేదముబుక
సహితమందరకుభృ ♦ ద్వహనజాతశ్రాంతి, కరణినిట్టూరుపు ♦ గాడ్పులెసఁగ
నీదృశాసక్తిగోపిక ♦ లెచటనిందు, రోయనెడుభీతిఁబలెఁగంప ♦ మొదవ్తమేన
బంధమోచనదక్షుండు ♦ పంకజాక్షుఁ, డమృతకరముఖిప్రేమబం ♦ ధమునఁదగిలె.

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండు మందానిలస్యందమానోద్దండక్షాతరమానసుం డగుచు
విరహాదవదహనతాపంబున వివిధప్రకారంబుల వేఁగుచుండె నంత నక్కడ నమ్మహీ
సురుండును యదుసార్వభౌమునివలన సంభావనాపూర్వకంబుగా నంపించుకొని యతి
త్వరితగమనంబున విదర్భదేశాభిముఖుం డగుచుఁ గతిపయప్రయాణమ్ములఁ గుండిననగ
రమ్ముఁ జేరె. అంతకమున్న యన్నారీరత్నంబు వృష్ణికులరత్నం బగుకృష్ణునకు నిజమనో
రథంబు నెఱుకపఱిచి ప్రయత్నంబునఁ దేటపన్నీట మజ్జనం బాడనట్టాలు గావించి
సట్టులును భావించి యబ్జరేఖయుఁ జకోరాక్షియు నబ్జవదనయు లలితయు రసమంజ
రియు నను ననుంగుఁజెలులు గొలువ నిరుపమానయామవతీరమణకిరణగణగళదమృతశిశి
శీతలకరశిలాతలరచితవిమలవేదికాతలంబున నధివసించి యాత్మగతంబున. ౨౦.

సీ. జననిచేనంపించు ♦ కొనిచన్నవిప్రుండు, కడుదూరదేశముల్ ♦ గడచుటెట్లు
కడచెఁబోయాయాస ♦ మడరఁగనిలువకే, యూరఁదాద్వారకఁ ♦ జేరుటెట్లు
చేరెఁబోయీశాన ♦ వారిజాసనులకు, దొఱకనిహరికొల్వు ♦ దొఱకుటెట్లు
దొఱకెఁబోగాంభీర్య ♦ ధుర్యుఁడౌశౌరిబ్రా, హ్మణునితోఁబిలిచిమా ♦ టాడుటెట్లు
లాడెఁబోనాదుమదినున్న ♦ యట్టిమమత, నాత్మనంగీకరించియు ♦ య్యమరవంద్యుఁ
డిటకుఁజనుదెంచుటెట్లును ♦ దీప్సితంబు, సఫలముగనన్నుఁజేకొను ♦ జాడలెట్లు.

గీ. అన్నసభలోననిన్నఁదా ♦ నన్నమాట, విన్నఁదోడ్తోనె నామది ♦ వేయుభ్రయ్యు
లగుచుఁజనకున్నదప్పుడే ♦ యరసిచూడ, వజ్రమయమంచుఁజింతింప ♦ వలయునిజము.

క. నాపాలిభాగ్యదేవత, గోపాలునినిటకుఁదెచ్చి ♦ గొనగూర్చునెదు
ర్వాశ్యపాయఁడైనసుక్తికిఁ, బ్రాహ్మైవాఁడెన్నినట్ల ♦ ఫలమిచ్చునొకో. ౨౩.

మ. అనిచింతించుచునవ్వెలందికుసుమా ♦ స్త్రాభీలచాపోత్థిత
స్వనదత్యుగ్రశరాళికిన్ సుమరసా ♦ స్వాదప్రమాద్యత్సుఘర
న్నినదత్రాసకరాళికిన్ విరహిహృ ♦ న్నిర్భేదనారక్తలో
చనభృతోత్కలపాళియాళికినిజ ♦ స్వాంతంబుకంపింపఁగన్. ౨౪.

ఉ. నగుఁదలయూఁచునుస్సురను ♦ నల్దెసలుంబరికించుమిన్నకే
బెగడుఁదపించుఁజేరిచెలి ♦ బిల్వఁగఁబోవుఁదనంతనంతలో
మగుడుఁగరారవిందమును ♦ మాటికిఁజెక్కునఁజేర్చునేమిరా
నగధరయంచుగొంకులల ♦ నామణిచిత్తజమోహమగ్నయై. ౨౭.

గీ. ఇట్లువిరహాగ్నిఁదపియించు ♦ నింతిఁజూచి, యబ్జరేఖాదులైనయ ♦ య్యబలచెలులు
గుసగుసలఁబోవఁదొణఁగిరి ♦ యసమశరశ, రార్తియోయిదివేరొండొ ♦ యనుచునపుడు.

సీ. మృదుతనూసుమవల్లి ♦ మిగులఁగాఁగఁదొడంగె, నీకైనమైపూఁత ♦ పేటులెత్తె
సొగసులేఁజెక్కుల ♦ సుక్కిళ్లుగనుపట్టె, వదనారవిందంబు ♦ వాడుపాఱెఁ
గమ్మచెమ్మటనీరు ♦ గలయనెమ్మెయిఁబర్వె, నిట్టూర్పుగాడ్పులు ♦ మట్టుమీఱె
నుదిరిచాయలనీను ♦ నొడలువెల్వెలఁబాఱె, వెడవెడనెంతేని ♦ వడఁకుదోఁచె
నుల్లమునఁజింతలంతంతఁ ♦ బల్లవించె, మనలపైఁగూర్మినానాట ♦ మట్టుపడియె
కంటిరేచెలులారయీ ♦ కాంతయున్న, పతముమనకెల్లఁజూడంగ ♦ వింతయయ్యె.

మ. అనినన్నవ్వుచునబ్జరేఖచెలులా ♦ రానిన్నయిక్కన్నెయి
వ్వనిపూవుల్గొనవచ్చివావిలివిరుల్ ♦ వాంఛింపనిట్టూర్పుగా
డ్పునఁగల్పించుమటంచునేననఁగఁదో ♦ డ్తోనట్లుకావింపయే
మనినేఁబల్కుదుదీనియార్పుసెకలా ♦ హాపెంచెనవ్వావిలిన్. ౨౮.

ఉ. అనరసమంజరిట్లనువ ♦ యస్యలువింటిరెనిన్నరేయినీ
కనకలతాంగిమైచెమట ♦ గ్రమ్మనిదేమనియేనువేఁడఁదా
నినకరసక్తినాఁగనినుఁ ♦ డేడియనన్శశిఁజూపనిల్పికా
దననపునంచుఁబల్కుచును ♦ నంతియకానియెఱుంగదేమియున్. ౨౯.

చ. అనినఁజకోరనేత్రయను ♦ నంబుజలోచనలారనిన్ననీ
కనకనిభాంగినన్బిలిచి ♦ గంధముఁబూయుమనంగనేనున
ట్లనసవరింపమేనిసెక ♦ లన్ననుగంధముబీటలెత్తఁజం
దనమునలందనేరవని ♦ నన్నునుఁగానియెఱుంగదూష్మమున్. ౩౦.

మ. అనసబ్జాస్యయనున్వయస్యలకునీ ♦ యబ్జాక్షికైసేయుమం
చననేసొమ్ములవెట్టితెచ్చిమణిభూ ♦ షానీకముల్బూన్పఁబో
యిననొండేనియెఱుంగఁబాటిగామినివియే ♦ మేచెల్లినాసొమ్ములా
చనుమంచాడునుగానినేరదెఱుఁగన్ ♦ స్వప్రాప్తకార్యోన్నతిన్. ౩౧.

చ. అనలలితాంగి సెప్పఁజెలు ♦ లారవినుండొకవింతయేనుమ
జ్జనమొనరింపలెమ్మనినఁ ♦ జక్కఁగనైతిముసన్నఁజూడకే
మనసొకచోటఁబాఁచుటను ♦ మానినిరో యలచోటికీవుపో
మ్మనియనుఁగానియేఁబలికి ♦ నట్టివితంబెఱుంగదింతయున్. ౧౨.

క. అనియీగతియాలీతతి, వనజేక్షణయున్నరీతి ♦ వాకొనితమలో
మనమిపుడీకన్నియసె, మ్మనముంగనుకున్నఁగడుభ్ర ♦ మాదంబనుచున్. ౧౩

క. చెంగటికిఁజేరియనిరో, యంగననీవున్నవిధము ♦ నరసినమానస్
వింగడమైనదియున్నతె, ఱంగెతెఁగించెదవోమమ్ము ♦ తాపిడియెదవో. ౧౪.

చ. పలుకవిదేటికేచెలులు ♦ పల్కుఁబిల్కినవొల్లవేటికే
జలకములాడుమన్నముఁ ♦ జక్కఁగసైసుచూడవేటికే
కలపములందుమన్నమదిఁ ♦ గైకొనవేలభుజింపుమన్నబి
ట్టలిగెదవేలనీచరిత ♦ మక్కటమిక్కిలివింతయయ్యెడిన్. ౧౫.

క. అటనుటవాఁడెనుమొగమును, గటకటపసివాడిగడియ ♦ గడియకుమేనన్
గిటగిటనగుచుఁగృశించెను, జిటిపొటినిగవుల్దొఱంగెఁ ♦ జేడ్పడెనెదయున్. ౧౬.

క. కామినినీవిటులున్కికి, దేమినిమిత్తంబుమేము ♦ నింతంతటుపో
రామిగలవారమనుచు, న్నామదనెన్నెదమునీము ♦ నంబెటులున్నన్. ౧౭.

ఉ. మోమఱవాంచియున్నమతి ♦ ముచ్చటకేనియుఁబల్కకున్నదృ
క్తామరసంబులందొగరు ♦ దార్కొనఁజూచినఁగేల్విదిర్చినన్
బ్రేమదొఱంగిపల్కినను ♦ బిట్టదలించిప్రాణికరించినన్
భామినిమాకునమ్మికలు ♦ పాటిలనేరవునిన్నుఁజూచినన్. ౧౮.

క. నీవెంతిదాఁచిననునీ, భావంబాకళ్ళొంతయెఱుఁగఁ ♦ బడకుండునటే
జైవాతృకసమముఖునదె, యావలివసివాడెనేల ♦ యదికనుఁగొనమే. ౧౯.

సీ. ఊరుపుబలువేఁడి ♦ మూరింగఁగమలిన, కరగతాబ్జముమొఱ ♦ చుఱులుదెల్ప
నంతంతకునుహెచ్చు ♦ నతనుతాపస్ఫూర్తి, ననిశంబునెపఁబగ్గ ♦ నదరుదెల్పఁ
బలుమాఱుచెలిపిల్వఁ ♦ బలుకంగవసహామి, వరగంటనిచ్చును ♦ త్తరముదెల్ప
నత్యుష్ణబాష్పంబు ♦ లలవోకనొత్తంగఁ, దడిసికందినగుచ్ఛ ♦ తతులుదెల్ప
నదరునెవ్వగఁబొరినుస్సు ♦ రసుటదెల్ప, భావభవభీతివడినుల్కు ♦ పడుటదెల్పఁ
దెగువమోముసఁదెచ్చుకోల్ ♦ తెలివిదెల్పఁ, గొమ్మనీయునికియెమాకు ♦ గుఱుతుగాదె.

చ. అనవిని యబ్జలోచనవ ◈ యస్యల నిట్లను లేనిపోనిసం
గనుఁ గొనినట్లనాపయినిఁ ◈ గల్లఁగ మోపెదరక్కలార మీ
మనమున వేడ్కఁ గల్గినను ◈ మానిని పేరెయొకస్త్రిలేదెత
చ్చనలకు నేల నాకిటుల ◈ జాలి నెముఁ గప్పఁగఁ బాలు ప్రొక్కెదన్. ౯౧.

గీ. ఎన్నఁ డేనియు నేపాప ◈ మెఱుఁగనట్టి, దానిపై మీరలిటువలె ◈ లేనిపోని
కతలుఁ గడియించి యీరీతిఁ ◈ గాకుసేయ, మేరగాదే మీకుఁ బోపొండు ◈ మెలఁతలార. ౯౨.

క. అని యిట్లాడి సఖీజనక, ఘనఘనమోహాంబురాశి ◈ మించుకొనంగాఁ
గనుఁగవ యించుక మోడ్చుచు, వనితామణి శయ్యమీఁద ◈ వ్రాలెన్ జెలులున్. ౯౩.

ఉ. అమ్మక చెల్లదీని హృద ◈ యమ్మును ధైర్యమునిట్టులుండునె
సామ్ము సిలంగ నంపఁబడియుఁ ◈ జూచితిమింతియె కాని దీనివా
క్యమ్ముల లేశమేనియుబ ◈ యల్పడె నే వడిలెండు చిత్రజా
స్త్రమ్ముల నింక నేమవునొ ◈ శైత్యవిధింపడఁ దీర్పవుండినన్. ౯౪.

చ. అనుచు మృణాలనాళతుహి ◈ నాంబు ఘనసారసారచం
దనకిసలాంబుజన్మజన ◈ వ్యసుమమాల యమాధ్వికాదులన్
వనితలు దెచ్చి యవ్వికచ ◈ వారిజలోచన సేదదేర్పలో
చనముల కింత విచ్చినలు ◈ చక్కఁగనుంగొని బోటులర్మిలిన్. ౯౫.

క. ఏమమ్మ యిద్దుగమ్మా, యేమెప్పరి మెఱుఁగఁ గలవె ◈ యిప్పుడైనన యో
మామాటలు నిజమయ్యెనె, వాణాక్షి కొమ్మ సఖులిట్లు ◈ వంచనదగునే. ౯౬.

గీ. ఎన్నఁ డేనియు నేపాప ◈ మెఱుఁగనట్టి, దానిపై లేనిపోనివి ◈ తగగడించి
నట్టివారిమిఁగనుక మా ◈ యాదరింపు, మైన నేమాయెనిపుడుఁ జూడ ◈ నైనరాదె. ౯౭.

ఉ. అక్కలటంచుఁ గమ్మంచుఁ జెలు ◈ లర్మిఁ జక్కలి వానిఁ గొఱరో
గ్రక్కన హృత్తునున్న సంకు ◈ కొమ్మక కొమ్మక సాయక హాతిన్
స్రుక్కెరొ ప్రొక్కెరో చెలిరో ◈ జొప్పడఁ జేసెందు కొమ్మమంచు వా
రక్కలదీర్చిరో తెలుఁగ ◈ మమ్ము దెలీ యిటువంటి చనన్. ౯౮.

క. వలపెవ్వరియెడలేదా, యిలకి చరితల నవేగ ◈ నామాత్రోకన్
బలుకక దాఁచాటఁగబడియుం, దలపుట్టుటలైన నేమి ◈ తలఁక కుమనుచున్. ౯౯.

సీ. అతను ప్రతాపవ్యూ ◈ ర్భిత్తికృద్యగ్వకలంలపై, సుసుఁ దమ్మిపలపేరు ◈ ననఁగరాదు
మదనశరాసార ◈ మథితహృత్సరసిజ, మునఁదుపారాంబువుల్ ◈ చిమకరాదు

తతవిరహాగ్నిసం ♦ తప్తతనూజాతి, వల్లిపైమఘువృసు ♦ బరపరాదు
మోహాతిమోహగ్రస్త ♦ ముఖసుధాకరబింబ, మునఘనసారంబు ♦ నునుపరాదు
ప్రకటపులకాంకురాళి ♦ వ్యాజఘూమ, గంధితాస్త్రేము పుష్పదయాసం ♦ గతమహోగ్ర
భావభవవీతిహోత్రంబు ♦ ప్రజ్వరిల్ల, జిలుఁగుదిగెమ్మెయుసురటీల ♦ విసరరాదు. ౧౦౦.

క. చెలులారయియువిరహగతులన్, మెలఁగునవనవ్యనడుటంచు ♦ మెలఁతలుతమ్మనే
ష్పులుమెఱయఁగనికరించిరి, జలజాక్షికిశైత్యవిధులు ♦ సలిపిరివరుసన్. ౧౦౧.

సీ. మహనీయహిమవారి ♦ మజ్జనంబొనరించి, వెడఁదతామ్రపవ్వడఁగుర్చు ♦ వేగఁజెరిచి
కరగులనమృణాల ♦ కంకణమ్ములుపూన్చి, ... ♦ నరులమార్చి
యనఁటిరేఁజిపురొకు ♦ ... పట్టు ... గట్టి, ... ♦ నలవరించి
యలికాంఘనసార ♦ తిలకమ్ము ..., కలయఁగనెమ్మేన ♦ గంధములఁది
చలువనెత్తావిచెంగల్వ ♦ కొలువికెలనఁ, ... ♦ ప్రత్యుసుమార
మలముకొనుచున్నజాబిల్లి ♦ ... ♦ నబలనునిచి.

చ. వనితలుగ్రుమ్మరించుహిమ ♦ వారికణంబులొక్కమొత్తమై
కనకనిభాంగియంగమున ♦ కాఁకనుంకఁగఁబొత్తి ...
గనఁబడవయ్యెనట్లయగుఁ ♦ గాదెమహావిరహాంబురాశియ
త్యనుపమలీలఁబొంగునఁట ♦ యంబుజగర్భుఁడుమార్లఁ జెర్చునే. ౧౦౩.

గీ. తరుణియురమునఁదాల్చిన ♦ తారహార, పటలివిరహాగ్నినొండొండ ♦ పెటిలఁదొడఁగె
జాగరాగణదీధితి ♦ ... నిగుడఁ, గారహార ... ♦ దరమెచెప్పుమ.

క. చెలివేఁడిఁజెరిపినవెం, గం... ♦ గానచ్చినయా
య్యాలగోలు ..., గ్గలిక ... ♦ గ్రక్కుడునన్గన్.

గీ. విరులపాన్పునఁబొరలాడు ♦ వెలఁదిమేనఁ, గ్రొండెమ్మిసంటినప్రసూన ♦ పుంజములరె
నాగ్రహవ్యగ్రుఁడైయుండ ♦ రంగనేయు, ప్రసవబాణునిసాయక ♦ పాళిపగిది.

చ. కమలదళాక్షిమేనిసెకఁ ♦ గందినతేఁజిగురాకు ...
గమిచివంపిచుంబొకటి ♦ గ్రక్కున ...
విముఖతనొందఁగాంచినను ♦ వేఁడినపాపఫలంబుతోడు ...
నమరెనెనీకటంచనఁగ ♦ నానగ ... ప్రాణయుల్. ౧౦౭.

సీ. అభిలాషనిచయాస ♦ స్యాంకురంబులనంగఁ, బూఁబోణినెమ్మేన ♦ బాలకలాదన
బులకలైపైరునఁ ♦ గలయంగసందిన, యనుపమంబువాస్వేద ♦ ముప్పతిల్లె

స్వేదాంబునిధిలోన ◊ జెలఁగుఫేనంబుగాఁ, బూసినగంధంబు ◊ పొంగఁదోఁచెఁ
బొంగుగంధవుఁబోటు ◊ మొగులందెఱెమ్మదం. రుచులనాజాగరా ◊ రుణ్యమడరె
జాగరారుణదీధితి ◊ స్ఫుటలసన్నర్ఘ, సంఘటితతారకాప్రకా ◊ శంబుమిగుల
న్నధరియేప్రొద్దునెడఁబాయు ◊ కలరుచుండ, వెలఁదికనుఁగవ్వలరమోడ్పు ◊ వీడవయ్యె.

సీ. వితతబాష్పాసార ◊ వృద్ధిదంబయిపస్వ, ననిలంబునానూపు ◊ లతిశయిల్లెఁ
జారుతనూలతా ◊ సంజాతయుకులేప్ర, పంచంబునాఁగరో ◊ మాంచమొదవెఁ
జింతాపయోరాశి ◊ యంతంతకుబికిన, కరణిమైఁబ్రేమవారి ◊ గ్రమ్ముకొనియె
నతనుశిలీముఖా ◊ హతికిఁదల్లడమందు, గతిననుక్షణకంప్ర ◊ కంపమడరె
హృదయసదనాధిగతహృషీ ◊ కేశసేవ, నానుషక్తినిబలెనింద్రి ◊ యమ్ములెల్ల
నిశ్చలతనుండునునసంగ ◊ నిష్ఠఁటిల్లెఁ, బ్రత్యహమ్మునునివ్వేఱ ◊ పాటుచెలికి. ౧౦౯.

మ. జలజాతాహితుఁడాప్రభాతమునిజ ◊ చ్ఛవ్యగ్నికీలాహతిన్
నెలఁతన్ వేఁచుచునంతకుట్టుసురుతో ◊ నీలాబ్జనేత్రన్ దయన్
నిలుపంగానుసురింతపోపజలజా ◊ నీకాళిప్రోయుంగన
త్కులుజైవాతృకవక్త్రయందుననిచెన్ ◊ శ్రోత్రమ్ములందశ్రులన్. ౧౧౦.

మ. అరుణాబ్జాతనిరీక్షణంబతికులా ◊ యప్రోత్థపత్రిచ్ఛటా
గురుదుర్వ్యద్రదవగర్జితంబభిపత ◊ త్కంజాతబంధుప్రభా
పరికీర్ణాంబరచిత్రమంసలతమో ◊ భద్రచ్ఛిదాదక్షమై
హరిణాక్షీహృదయార్తితోఁదొడఁగెఁగ ◊ ల్యద్వీపియత్యుగ్రతన్. ౧౧౧.

శా. నానారక్తపటీవితానఘనర ◊ త్నద్యోతయుల్ మల్లికా
సూనతోత్కరకతీక్ష్ణదంష్ట్రికునలి ◊ స్తోమాఖ్యవైపాగ్నిధూ
మానీకంబురరోదసీబిలముఖ ◊ వ్యాప్తయత్నమజ్జేక్షణా
ప్రాణస్పర్శనకంపదంబగుచుమ ◊ ధ్యాహ్నోహిదోఁచెన్ వడిన్. ౧౧౨.

శా. స్ఫాయద్ధల్లకపద్మకంబుభ్రమరీ ◊ పాళీమదానారమ
త్ప్రాయామస్ఫుటసాంధ్యరాగకరుధము ◊ ద్యత్తారకాపుష్కర
ప్రాయశ్శీర్ణపయఃకణంబుహృతభా ◊ స్వద్బింబరక్తాబ్జమై
సాయంభద్రగజంబుచొచ్చికలఁచున్ ◊ శ్యామామనోదీర్ఘికన్. ౧౧౩.

మ. అలిగానాతిశయంబడంతుననిమ ◊ య్యబ్జాక్షివేవల్లకీ
కలనాదంబుఘటింపదానమిగులం ◊ గన్పట్టుసౌధస్థలా

కలితస్తంభసముల్లసత్కిసలయ ◆ గ్రాసాతిమాద్యత్పికా
వలిరంతుల్ వలవంతగూర్పనగుభా ◆ వంబాత్మలోఁ మెచ్చుచున్. ౧౧౪.

చ. నెలఁతవిభీతి నైందవమ ◆ ణీపరినిర్మితశాలమానిత
ద్బలరిపునీలశాలఁ బ్రమ ◆ దంబునఁ జొచ్చి తపాంశుమాలికా
జలదవిలోకనస్పృత్యదహి ◆ శక్రుతతింగనిడాఁగఁబోవుచోఁ
దలవరులంచుమించుబలు ◆ తాపముచే వెడలున్ దనంతటన్. ౧౧౫.

వ. మఱియు నవ్వైదర్భీసుభ్రూవతంసంబు నిజవయస్యలనుస్యూతంబుగ నపరించువివిధ శిశిరోపచారమ్ముల నంతంతకు విరహదవదహనభారం బపారం బగుచు విజృంభించుటయుఁ బంచశరుండు శంబరేక్షణాభిధానసంజనితసమగ్రతరదురాగ్రహంబునఁ జక్రరిపుబింబదంభసంభావితశాణచక్రంబు నపరాగవిస్ఫులింగంబు నలుగడలం జెదరఁ గైరవశిలీముఖంబులు గావించి పంచనం బొంచి పొంచి నిగిడించిన యది యరుంతుదంబులగుచు సంగంబునం దాఁకి వెన్నునం దటాయించినం గనిపించు మొనలచెలువునం జూపట్టుకుసుమశయ్యావివర్తననిషక్తకళికానికాయంబు వెంబడిం దొరఁగునపరిమితకుసుమరజస్సమ్మిళితపరిశ్రమవారిపూరంబులు క్రోడగండ్లఁ దొరఁగు వేఁడిరక్తధారల తెఱంగునం దరంగలింప ముహుర్ముహురుదంచితనిశ్వాసశ్వసనానుక్షణప్రవర్ధమానభావభవపావకసముద్భూతమ్ము లగుధూమరేఖాశిఖాకలాపభసితమ్ముల నుల్లసిల్లునిజతాపమేచకితచందనాచులేపవరసాలకిసలయపిసరఘనసారరేణుమిళితవిరహధవళిమమ్ములతోడి యంగవల్లియుల్లసిల్లుటకు సవరించిన దోహదధూమస్తోమంబు ననుకరించుచుఁ గ్రొమ్ముడివీడి యాక్రీపపంబుగా నిగిడి యెల్లెడల నావరించినచికురనికురంబును ఘనాఘనంబునం దోఁచు పృథులకరకానికాయజకణచంచలాకలాపంబులనం దగుపరిపతత్కుసుమమాలికాప్రస్ఫుటత్తారహారముక్తాఫలప్రఫుల్లహల్లకమల్లికాదామంబు లనునిర్ఝరనికరతదుచ్ఛలత్సలిలశీకరగైరికధాతులేఖాభిరామంబు లగువక్షోరుహాక్షోణిధరంబులఁ గనంబడుశైవాలమాలిక యనుకాళికయందుఁ గ్రందుకొను బలాకశ్రేణిఁ గ్రేణిసేయుచు రాణించు సంచితమృణాలనాళంబుల గనుచువేడుక గతాగతంబులు సలుపుమరాళీసముదయంబు లుల్లోలకల్లోలంబుగా నుల్లసిల్ల నాయల్లకమహార్ణవతరంగంబుల తెఱంగు నంగీకరింప మాటిమాటికి గాటంబుగా నిగుడు కాటుకకన్నీటివెల్లువలు వెల్లువికి విరహదవదహనపాండరంబు లగుకపోలముకురఫలకంబులందుసుక నొక్కమ్మడిం గ్రమ్ముకొను క్రొంబొగలు గగనమధ్యంబునం దనరు నరుణకిరణుని వేఁడిమి వాడఁబాఱిన

కుసుమమంజరుల కాలూఁదనోడి సెగయు బంభరడింభంబుల విజృంభణమ్ము నెరప
వివిధదశావిశేషంబుల వేఁగుచున్న సమయంబున. ౧౧౬.

సీ. పొలఁతి యొకర్తె సెగలంప ♦ పూవులబంతుల కేలఁబూనిక
నొక్కఁ బాలునూఁబు నొత్తుచును ♦ మాలాగ్రమునఁ బేముడిఁగన్నెలారయా
కలికి నోర్వ్య ఘాభరణముఁ ♦ గంటిరె నేత్రపయోజనిస్సర
త్సలిలకణంబులారవెసి ♦ చల్లెఁగసుఁ జారునీలరోచులన్. ౧౧౭.

గీ. అప్పు డా త్రాకటాక్షిణి ♦ కన్ను దెఱచి, చూచి తనచెలిహారినీల ♦ రోచులనినఁ
బలుకు చెవ్రుల కుసుమ్మృతంబు ♦ గులికినట్టు, లలరి మోమునసోకళ్ళొంత ♦ తెలివిఁజెందె.

క. ఇందీవరాక్షు లర్తిటి. యిందుఁబుట్టు బాలఁ జేరి ♦ హర్షమునఁ గడున్
జొప్పలలలాలఁ బొడముండఁగ, మందస్మితలగుచు ననిరి ♦ మానిని తోడన్. ౧౧౯.

క. ధీరోదాత్తవృనీనిబు, లారాటముఁ జెందనాయ ♦ మారాకన్నెల్
కూరిమిఁ జక్కనిరామసుతుఁ, గోరకొంత్తఱముతేక ♦ కూడరాయతనిన్. ౧౨౦.

క. మనుఁడేమి పురిసిము సోముఁగో, కరకరిపెట్టుటకు వాని ♦ కాంతమ్ములిల నె
వ్వరిదూసిచని యనూరక, వెఱచెదవ్రాయమ్ము యిదివి ♦ వేకము తెఱఁగే. ౧౨౧.

చ. వనజదళేక్షణుం గుద్విజ ♦ వర్యుని చేభవదీయవృత్తమున్
విని కడియూడి గామునిని ♦ వీఁకఁ దపింపక యుండు టెట్లుని
న్నిని పిశరమ్ము లేయుచును ♦ నిద్దుయుఁడౌ సుమసాయకుండు వే
ముగు ననవేల నాహరిని ♦ యూయ్యలనూఁచు దుజోలవాడు నే. ౧౨౨.

గీ. అనిన ప్రకీర్ణిమీరన్న ♦ యర్థమెల్ల, నిజము చెలులారవానియా ♦ రజము విన్న
కన్నెయెవ్వతె ప్రికాపు ♦ గాకయుండుఁ, గ్రొన్ననలకును వెన్నెల ♦ చిన్నెలకును.

క. యానుకులతిలకుని జగతిన్, మదనజనకుఁ డనఁగవిందు ♦ మాటికి నేఁడ
ట్టిద యయ్యెనేమి దెల్పుదు, హృదయేశ్వరు సంజ్ఞయింతి ♦ యెంచుటకతనన్. ౧౨౪.

ఉ. ద్వారకకేగి భూసురుఁడు ♦ తత్పరతన్ యదువంతమంతయున్
శౌరికిఁ దెల్పనాతఁడును ♦ సత్వరతన్ జను దెంచునంచు మీ
రారసియుండి యున్ దెలియ ♦ నట్లవచించె చెదరింత కాక యో
వ్వాకు నెఱుంగఁ జేయతఁడు ♦ వారిజనేత్రల నేఁచు చెయ్దముల్. ౧౨౫.

గీ. తనదువక్షస్థ్సలంబుపై ♦ మునిపయోధి, కన్యనటు గ్రోచితాపరి ♦ గానిరూపు
దాల్చి భూదేవి వెన్నునఁ ♦ దాల్చి తెచ్చెఁ, గూర్మిగణియింపమికినిది ♦ గుఱుతు గాదె.

క. విమలవ్రతకంచుకములు, తెమలన్ దనవచనములకఁ ♦ దీనలగునటుల్
భ్రమయించి త్రిపురదానవ, కమలవిలోచనల నెల్లఁ ♦ గలఁపఁడె యీవలన్. ౧౨౭.

క. ప్రాగ్రూపంబున రామో, విగ్రహవాన్ ధర్మ యనఁగ ♦ వెలసియు మనువు
న్నుగ్రతఁ దునుమఁడె పృథులత, రాగ్రహమునఁ దాటకాని ♦ శాటవధూటిన్. ౧౨౮.

చ. అవనితనూజపైఁ గదిసె ♦ నంచు నొక నేరము మోపి దక్కఁ సిం
గవముఁ దలంచు దానివవు ♦ గాదనకెల్లుబజీతు సేసెనో
కువలయనేత్ర తలారతన ♦ కూర్మి నిజంబగు నేని సీత న
త్యవిరళవన్యలన్ విడువ ♦ నానతి యీఁడె యుగ్రదౌహృదన్. ౧౨౯.

మ. వృషగా దోఁచెలఁగారి నా పలుకులీ ♦ కృష్ణుండు స్తన్యంబునన్
ద్రుపదీర్ష్యం జను దెంచు పూతన వృథా ♦ హింసించెఁ బ్రాగ్వాసనన్
విషమీ నిచ్చిన వారిఁ జంపుటుచితం ♦ బే కాదె యున్నట్టిదో
విషరాసుల్ నిజకుక్షి నుండెనకటా ♦ వ్రేఁగే విషంబింతయున్. ౧౩౦.

చ. మగల గణింపకం దలఁచు ♦ మాటల నెంచక యున్న దప్పులన్
దగదన నోహటింపకయుఁ ♦ దన్వరియించిన ఘోషసంస్థలౌ
మగువలఁ బాసి వచ్చి యొక ♦ మాఱు తలంపఁడొ టన్న స్త్రీలపైఁ
దగులు నుస్ఫూర్తియుం గలదె ♦ తామరసేక్షణ లారవానికిన్. ౧౩౧.

సీ. అతని మనోవీథి ♦ నవతరించుటఁ గదా, విశదరశ్మికి నింత ♦ వేఁడి గల్గె
నతనికొమారుఁడై ♦ యతిశయించుటఁ గదా, మారుఁడన్ విఖ్యాతి ♦ మరునకొదవె
నతని నెమ్మేయిచాయ ♦ ననుకరించుటఁ గదా, యళిశిలీముఖసంజ్ఞ ♦ నతిశయిల్లె
నాతని నామధే ♦ యము వహించుటఁ గదా, మలనె వైశాఖాఖ్య ♦ మాధవునకు
నతని కేతువునకు భృత్యు ♦ లగుటఁ గాదె, శారికాకీరసితగరు ♦ చ్ఛకదయుపు
లకటకుటిలాలకలకు బా ♦ ధకములయ్యె, నింతలేవాని చెద్దుగు ♦ ల్వొల్లఁదలార.

వ. అని యిత్తెఱంగున మృత్తకాశిని చిత్తజావేశంబునం జేసి యుపాలంభదంభంబునసం
భోజలోచనుని సారెసారెకు సంస్మరించుచు సముద్రమధ్యగతుం డగు నీజమనోవల్ల
భుని వెదకవలయు ననుకుతూహలంబునం బటె సారెసారెకు నపారవిరహపారావారం
బున మునుంగుచు సఖీజనపునఃపునారచితవివిధశైత్యోపచారంబులఁ గొంతతొంత
పారంబు నొందుచున్న సమయంబున సఖీజనంబు తెంతొ ప్రయత్నం బాచరించియు న
క్కాంతారత్నంబు ముఖోల్లాసంబు పడయం జాలమిఁ బరస్పరాననావలోకంబులు

నెరపుచు వనవిహారంబునంగాని దీనిమనంబునంగల వనట దీఱదని నిశ్చయించి య య్యింతులు బోణింగనుంగొని యిట్లనిరి. ౧౩౩.

ఉ. హల్లకపాణినీవిటుల ♦ హర్నిశముందుదలేని దారుణా
యల్లక వేదనాగరిమ ♦ నార్తివహించెదవేలయమ్మనీ
యుల్లముపల్లవింపనిక ♦ టోపవనాంతరవీథులందురం
జిల్లునికుంజవాటములు ♦ చేరినయూఱటగల్గునచ్చటన్. ౧౩౪.

క. అనియిట్లువిన్నవించిన, ఘనసన్నిభవేణియపుడు ♦ కంజదళాక్షుల్
దనుఁగొల్వవనికిఁ జరిగెన్, మనమునఁగలవంతకొంత ♦ మట్టుపడంగన్. ౧౩౫.

సీ. బహువిరహోద్భూత ♦ పాండురాగద్యుతుల్, కంజాతసాయకు ♦ గర్వమడఁప
విస్రస్తకబరీవ ♦ పీననీరదపఙ్క్తి, మదమరాళశ్రేణి ♦ యొదుటమాన్ప
జాగరారుణదీప్తి ♦ సారెచకోరాక్షి, మానితౌద్ధత్యంబు ♦ మట్టుపఱప
ముహుముదంచద్గాథ ♦ మోహతమస్స్ఫూర్తి, కోకలోకంబుఁజీ ♦ కాకుసేయ
ఘనతరవియోగయోగసం ♦ జనితగతులె, యడరియీరీతిసాహాయ్య ♦ మాచరింపఁ
జిత్తమునఁగొంతయూఱట ♦ చెందియబల, యలసగతిఁబూనివనవీథి ♦ కరిగెనపుడు

క. చెలులంతనతులసంభ్రమ, కలనన్ జెంగటికిఁజేరి ♦ కమనీయవనీ
విలసనములుచతురోక్తులు, దెలుపుచునిట్లనిరియలస ♦ తీమణితోడన్. ౧౩౭

సీ. చాంపేయసుమరజ ♦ శ్చామీకరాంబర, ప్రభలునల్దిక్కులఁ ♦ బరిఢవిల్ల
బలభిన్మణిశ్యామ ♦ వనకదంబనిజాంగ, కాంతులెల్లెడలను ♦ గ్రమ్ముకొనఁగ
బంధూకసుమపూజ ♦ బంధురద్యుతిపూర, కౌస్తుభచ్ఛాయలు ♦ కలయఁబర్వ
మలయానిలాపూర్య ♦ మాణవేణుధ్వని, మురళీనినాదంబు ♦ మురువుదెలుపఁ
బ్రకటవనవాసనిశ్చలా ♦ వికలహృదయ, శుకముఖానేకసద్ద్విజ ♦ స్తూయమానుఁ
డగుచునిత్తతినీరాక ♦ కలరియెదురు, చూచుచుండెడుమాధవు ♦ సొబగుకంటె.

చ. పరభృతవృత్తిచేఁబెరిఁగి ♦ పాటలలోచనదీప్తినిప్పులన్
గురియుచుఁగాలమూర్తియనఁ ♦ గ్రూరతఁజెందుపికంబుగానలోఁ
దిరుగుచుఁబల్లవాశనతఁ ♦ దీవ్రతపంబిటులెంతచేసినన్
గరివరయానసీమధుర ♦ కంఠనినాదముఁజెందనేర్చునే. ౧౩౯

చ. కమలదళాయతాక్షియిదె ♦ కంటివెయీకమనీయపుష్పవి
ట్సముదయచాతకప్రమద ♦ సంఘుటకంబగుతేనెవానభూ

జములను మేఘముల్ గురియఁ ♦ జాల్వఁగఁ బండితనంత్రవిలుదా
డిమఫలబీజపాళి ప్రక ♦ టించె సురేశ్వరచాపసంపదన్. ౧౪౦.

చ. కనుఁగొనుమబ్జనేత్రయల ♦ కామిని క్రొవ్విరితీవెయొయ్యెలన్
మునుకొని నిల్చి పాదముల ♦ ముందరి భూజముఁ దాఁచినంతఁ గ్రొ
న్ననలచటన్ జనించియరు ♦ ణద్యుతి తానె వెలార్చెఁ దత్పదా
గ్రనిహతిఁ గ్రొత్తనెత్తురులు ♦ గ్రక్కెడుకైవడిఁ గాననస్థలిన్. ౧౪౧.

సీ. చలువగొజ్జఁగినీట ♦ జలకమ్ము సవరించి, తెలిదమ్మి రేకుపాఁ ♦ త్తులిఁగదించి
కోమరాయకుసుమగు ♦ చ్ఛములను వెలిగ్రమ్మి, మధురసస్తన్యంబు ♦ మమత నొసఁగి
తెమ్మెరచేనూఁగు ♦ తీవె నుద్దొట్లలో, నుయ్యనఁ జిగురాకు ♦ శయ్య నునిచి
చెవులకు నింపైన ♦ చిలుతతుమ్మెదపిండు, రొదపేరిజోలల ♦ ముద మొనర్చి
ప్రేమమునఁ గాననెందిర ♦ పెనుపమరుఁడు, ప్రొద్దుప్రొద్దుకు నభివృద్ధి ♦ పొందియపుడె
పచ్చవిలుఁ బూనివిరహుల ♦ భంగపఱుప, దండువెడలెడుఁ గంటె వే ♦ దండగమన.

క. అనివనవైభవమీగతి, వనజేక్షణ కెఱుఁగఁ దెల్పి ♦ వనితామణుల
త్యనుపమలీలాగతిఁ జే, కొని యాటచనిరపుడువిరులు ♦ గోయఁగ వేడ్కన్. ౧౪౩.

సీ. మధురసాస్వాదాతి ♦ మత్తాళిపఙ్క్తితో, వేణీభరంబులు ♦ వీయమందఁ
గుంజసంఘుస్ఫుట ♦ త్కుసుమవాసనలతో, గాత్రసౌరభ్యంబు ♦ కలయఁబర్వ
బహుతరవల్లరీ ♦ పల్లవావళులతో, లలితాంగుళిశ్రేణి ♦ చెలిమిసేయఁ
గలితసప్తచ్ఛద ♦ కదలికాతరులతో, మహితోరుకాండముల్ ♦ మైత్రినెరప
మదమరాళనినాదసం ♦ పదలతోడ, మంజుమంజీరనినదంబు ♦ మాఱుమలయ
వనరమానవ్యసారూప్య ♦ మునఁజెలంగి, వారిరుహనేత్రలందఱుఁ ♦ జేరినగుచు.

క. నవనవరసాలమృదుప, ల్లవలవనస్ఫుటనినాద ♦ లలితపరభృతో
త్సవకరనిస్వనమాధురిఁ, దవిలెడువచనములు మెఱయఁ ♦ దరుణులు వరుసన్. ౧౪౫.

రగడ. మగువక్రొవ్విరులు ♦ మాటకుమాటకు, మగఁటిమిసూపెదు ♦ మాటకుమాటకుఁ
జెలియపల్కుసుధ ♦ చిలుకకుచిలుకకు, చెలఁగురోసమీ ♦ చిలుకకుఁజిలుకకు
తరుణిమయూరముఁ ♦ దఱుమకుతఱుమకు, వరణీయంబిది ♦ వనజాతరమకు
పొలఁతి క్రోవలను ♦ బొగడకుపొగడకు, తులరాదిదిమన ♦ తోఁపులపొగడకు
జోటిమాటికిటఁ ♦ జూడకుచూడకు, సూటిగాదుచెలి ♦ సూనముచూడకు
పడఁతికోకములఁ ♦ బట్టకుపట్టకు, మెడనెడఁదిరిగెడు ♦ నివితముపొట్టకు

ఇంతిదూరమిఁక ♦ నేగకు మోగకు, మెంతలోఁతోయిది ♦ యీఁతకువీఁగకు
చెలువచిల్కాగమిఁ ♦ జెనకకుచెనకకు, మలిగినబాధక ♦ మదియేవెనకకు
మెలఁతభీతిచే ♦ మెదలకుమెదలకు, మెలమినివలఁగోను ♦ నీతుమ్మెదలకుఁ
దొయ్యలిబిసములఁ ♦ ద్రుంచకుత్రుంచకు, మెయ్యెడజీవన ♦ మీకడసెంచకు
వెఱ్ఱదిపంత్రమును ♦ విడువకువిడువకు, మలఁతిగాదనీ ♦ యంతటిప్రోడకు
చెలియ పువుఁబోదరుఁ ♦ జేరకుచేరకు, మళులుపొంచినవి ♦ యవిగోచూఱకు
బిత్తరికోసముఁ ♦ బెంచకుపెంచకు, మిత్తతిరమ్మీ ♦ యీపాదపంచకుఁ
గోమలిజాజులు ♦ గోయకుకోయకు, కాముఁడుడిగిరాఁ ♦ గలయదిచేయకు
సుదతి రాఁగదే ♦ చూతముచూతము, మదశుక మెదిరిన ♦ మనకువిఘాతము
తోయజముఖియిటఁ ♦ ద్రుళ్లకుత్రుళ్లకు, మేయెడ మెత్తురె ♦ యీపడిసుళ్లకుఁ
గొమ్మకోయిలకుఁ ♦ గొంకకుకొంకకు, మమ్మచెల్లరా ♦ దదినీవంకకు
నాతికనీనిక ♦ నమ్మకునమ్మకు, మీతటిపొంచిన ♦ దీగజనిమ్మకు
ముదితచిగురులివి ♦ ముట్టకుముట్టకు, కొదరుకోసమీ ♦ కోయిలఁదిట్టకు
వెలయుందినదీ ♦ విడువకువిడువకు, తొలుతటివలెవ ♦ త్తునెనీగొడవకు. ౧౪౬.

చ. అనిలలితాంగులత్తటిస ♦ మంచితసౌరభవైభవంబునం
దనరెడువానిఁదుమ్మెదల ♦ తండముచేఁగసిగందకెంతయుఙ్
గనఁబడువానిఁదేనియల ♦ కమ్మదనమ్ములవ్రానివానిఁగ్రొ
న్ననలాకకొన్నిఁగూరిచియ ♦ నంగునిపూజకునేర్పరించుచుఙ్. ౧౪౭

సీ. తెలివిరిమొగ్గనే ♦ వళీములచెలువంబు, హురుమంజిముత్తెంపు ♦ సరులఁదెగడఁ
దళుకొత్తుమైదీవ ♦ నలముపుప్పొడిచాయ, తాఁగందపొడియం ♦ దముహసింప
రంగారుతలిరాకు ♦ టంగదట్టపునిగ్గు, చెంగావిపావడ ♦ సిరివహింపఁ
గమ్మగేదఁగిరేకు ♦ కమ్మయొయ్యారమ్ము, కనకతాటంకయు ♦ గ్మంబుగెలువ
వనజముఖులెల్లబహువిధ ♦ వనవిహార, హారలీలావిశేషప్ర ♦ చారగతులె
యమరఁజేయనిసింగార ♦ మగుచుఁదనర, నతనునిజయేందిరలమాటిక్కి ♦ నలరిరపుడు.

క. సల్లలితవకుళముకుళో, ద్వేల్లితమకరందహీన ♦ విహ్వాలమధులి
ట్టల్లజగరుదాస్ఫాలన, హల్లోహలమగుచుశీత ♦ లానిలమొలయఙ్. ౧౪౯

గీ. చానలీరీతిఁబుష్పాప ♦ చయవినోద, జనితమగుశ్రాంతిదీఱంగ ♦ జలవిహార
కాంక్షలిగురొత్తఁజనిచని ♦ కాంచిరెదుట, శ్రీకరంబగునొక్కపు ♦ ష్కాకరంబు.

వ. ఇత్తెఱంగున నయ్యంగనారత్నంబులు తమపురంగటం దనరుసరోవరంబునుం గనుంగొని యభంగురసముత్తుంగతరంగమాలికాడోలికాకేళికాదరంబునం బొంగుసలిలాధిదేవత యుపరివిస్ఫురదచలదరుణకమలమంజుమంజీరశింజారవంబుల సామంజస్యంబు నెరపు హంసకులక్రేంకారనాదంబులకు మోదంబుం జెందుచు, నిజాగమనసంభ్రమకుతూహలంబులం గాసారకమలామణి తమ్మెదుర్కొనుమార్గంబునం గలయ నెల్లెడం బన్ని దట్టంబుగాం జిలికి వెలిపట్టుపావడలు పఱచెనో యన సంతతసమంతతస్తంతన్యమానమ్మృగులపవమానమాణవకవికీర్యమాణశిశిరసలిలకణధవళసరసీరుహపలాశనివహంబులకు నివ్వెరగుం జెందుచు, విమలసలిలాంతరాళంబునం దోంచునిజబింబంబులసంరంభంబున నంభోరుహాకరరమారమణి తవదునెచ్చెలులం బనిచి మధ్యవినిహితదీపంబు లగుమరకతపాత్రికల హారతు లెత్తించెనో యన నితస్తతశ్చలనపరజలవిహంగమచలాచలనళినీపలాశసంసక్తరక్తారవిందంబులం గనుంగొని డెందంబులందు నానందంబు నొందుచుం, జీనాంబరంబులు ననూనమణిమయాభరణంబు లుజ్జగించి క్రమక్రమంబున వజ్రోపలనిర్మితంబు లగుసోపానమార్గంబుల జలంబు సొచ్చి వివిధవిహరణచాతుర్యంబు మెఱయింపం గడంగి రట్టియెడ. ౧౫౧.

లయగ్రాహి.

ఓలయనుచు న్నునిగి ♦ నేలంగనుచుం మగుడం, దేలినగుచుం మఱిమ ♦ రాళికల వెంటం
బాళిం జనిపట్టుచును ♦ హాలిగిలకొట్టుచుని, జాలితతిం దట్టుచును ♦ గేలు గొనియండల్
జాలుగొనం జల్లుచును ♦ మేలుకనిత్రుళ్లుచును, వేళముగమళ్లుచును ♦ లోలతనుదీప్తిం
బాలకడలిం బోడము ♦ బాలికలపోలికకుం, జాలిజలకేళిం గని ♦ రాలలన లెంతం.

చ. నలినములుం బ్రసన్నవద ♦ నమ్ములు శైవలముల్ శిరోజముల్
కలికిమెఱుంగుబేడిసలు ♦ కన్నులుం దామరతూండ్లు బాహువుల్
దెలియంగ రాక యేకమయి ♦ తేజరిలం సలిలాంతరస్థితిం
బలుమఱుం జూడం బద్మినులు ♦ పద్మినులట్ల చెలంగిరయ్యెడం. ౧౫౩.

చ. వనరుహనిస్సరన్మధువ ♦ వారణం గ్రోలుమిళిందమాలికం
గనియొకబోటిపంకరుహ ♦ కర్ణికవైపం గనగ్రభాగభా
జనమధుపంబు చేరెసిత ♦ సారసముం హరిచక్రధారచేం
దునిసినరాహుమస్తకము ♦ తోడనె చంద్రుం గ్రసించు కైవడిం. ౧౫౪.

ఉ. మొత్తముగూడి కామినులు ♦ మోమున నీరము జల్లుచల్లంగాం
గుత్తుకబంటినీటిలోక ♦ గుబ్బెత వేచనినిల్చియుండంగ

శోకాత్తెఁదదీయవక్త్రిముమ ◆ హాస్యోజ్జ్వలనైజవిలాససౌష్ఠవం
బెత్తిన వేడ్కఁగన్గొనజ ◆ లేందిరయెత్తినదర్పణంబనన్. ౧౫౫.

శా. నారీరత్న మొకర్తునీటఁగనుమీ ◆ నద్వంద్వమున్ బట్టవే
నీరంబంజలి నెత్తియందుఁగననా ◆ నేత్రద్వయింగాంచియం
దారూఢస్థితిఁజిక్కెనంచుదరిదా ◆ యంబోయితాఁజల్లిత
త్తీరంబందవిలేకయుంశుటకుఁజెం ◆ దెన్ని వ్వెఱన్నుగ్ధతన్. ౧౫౬.

క. బాలామణులీగతిజల, కేళిన్ బాళింఘటించి ◆ కిలకిలనగుచున్
జాలించితటముఁజేరిరి, సోలెన్ సోలుచును భోజ ◆ సుతయున్ దాఁమున్. ౧౫౭.

క. చిలుకలకొలుకులురుక్మిణి, కలకలతడియొత్తిచిత్రి ◆ తాంబరభూషల్
కలపముఘటించిమఱియా, లలనానుమతమునఁదార ◆ లంకృతలగుచున్. ౧౫౮.

గీ. భోజసుతకోరినట్లయం ◆ భోజనయను, వేగమునఁగూర్చఁబోలుపూ ◆ వింటివేల్పు
నెలమిమీఱంగఁబూజింప ◆ వలయుననుచుఁ,దనరుపూజోపకరణముల్ ◆గొనుచునపుడు

సీ. నెమ్మోముజాబిల్లి ◆ నిగ్గువెన్నెలతేటఁ, గఱఁగెడు నెలరాల ◆ దరులఁదొరఁగు
తెలినీటనెనసిన ◆ యలరుతేనియవాఁక, క్రేవలనలరులే ◆ మావిగుమురు
చలువలంబెరిఁగిన ◆ వలికప్రపుటనంటి, చెంగటఁదనరుగొ ◆ జ్జంగిపొదల
నల్లినద్రాక్షల ◆ నలమినవిరవాది, తీవెలకిరవైన ◆ క్రోవికలనఁ
గమ్మనేలకిజొంపపు ◆ మమ్మరమ్ము, తెమ్మకిమ్మగుపొగడపూ ◆ రెమ్మనలను
కమ్మతావులయొమ్మునఁ ◆ జిమ్మిరేఁగి, వచ్చుతెమ్మెరవేడుక ◆ లిచ్చుచోట. ౧౬౦

ఉ. చల్లనికమ్మతావివెద ◆ చల్లఁగఁజాల్ కురువేరుసెజ్జలోఁ
బల్లవతల్లజప్రకర ◆ భద్రవితర్దికదీర్చియందుపై
మొల్లలపాన్పుతమ్మివిరి ◆ ముద్దియగద్దియయందుమీఁదభా
సిల్లనమర్చిప్రోడలగు ◆ చెల్వలుమేల్వలిదమ్మిఱేకునన్. ౧౬౧

సీ. కామినీశ్లేషసం ◆ గతకుంకుమరసంబు, మేలుచందురుకావి ◆ చేలగాఁగ
భామినీపరికీర్ణ ◆ పటవాసమునఁదోఁచు, శశపదాల్ ముత్యాల ◆ సరులుగాఁగ
బ్రియమోవితేనియల్ ◆ నయముత్తోఁగ్రోలుట, నవకృతవీరపా ◆ ణంబుగాఁగ
దయితార్పితాధర ◆ దంతక్షతములౌడు, కఱచినఁజెందుప ◆ ల్గంట్లుగాఁగఁ
బ్రేయసీహాసపూర్వక ◆ ల్పితమనోజ్ఞ, ఘనతరాశ్లేషదృఢవేణి ◆ కాప్రహార
లాంఛనమ్ములుసరిపెన ◆ ల్గాఁగమిగుల, వీరశృంగారములఁజాల ◆ వెలయులీల,

గీ. హారువుమీఁదమరులిఖించి ♦ యచటనుంచి, యతనికెలఁకులశుకశారి ♦ కాళిమలయ
పవనశరధరమాధవ ♦ పరభృతముల, వరుసలేఁజివురాకుల ♦ వ్రాసియునిచి. ౧౬౩.

క. అలరువిలుదాల్పువేల్పున, కలరుంబోఁడులు సమంచి ♦ తాగమలీలా
కలితమతులగుచుఁ బూజల్, సలిపిరికృతషోడశోప ♦ చారశ్రీలన్. ౧౬౪.

క. జలజాక్షులురుక్మిణిచేఁ, జిలుకపతాణీవయాళి ♦ జేజేదొరక
ర్మిలిమీఱవిరులవోయిలి, యలవఱచిరిభక్తివిరచి ♦ తాంజలులగుచున్. ౧౬౫.

క. పలువగలనభినుతించిరి, చలపాదిన్ గీరసాది ♦ సరసద్రాక్షా
ఫలలలితమధురగుణాసం, కలితశుకీవచనరచన ♦ గడలుకొనంగన్. ౧౬౬.

శా. శ్రీనాథుండఁటతండ్రితల్లి యఁటల ♦ క్ష్మీకాంతవాగీశ్వరే
శానేంద్రుల్ భవదీయభృత్యులఁటనీ ♦ సామర్థ్య మెవ్వారికిన్
గానన్ రాదఁటయిట్టినిన్నుఁ బొగడన్ ♦ గాంతాజనుల్ శక్తులే
మీనాంకానిరుపాధిసత్కరుణనీ ♦ మీనేక్షణంబ్రోవుమీ. ౧౬౭.

క. పలుదెఱఁగులనీశరములు, తలపైధరియింపకుండు ♦ దైవముగలదే
చెలులనఁగ నెంతవారలు, తలఁకకనీయాజ్ఞఁ గడవఁ ♦ దామరసాస్త్రా. ౧౬౮.

మ. అవికారంబమలంబమేయమనఘం ♦ బవ్యక్తమాత్మస్థితి
ప్రవణంబాగమవేద్యమైతగుపర ♦ బ్రహ్మంబునీచేఁ బ్రకృ
త్యవియుక్తంబయిలోకసృష్టికలనన్ ♦ బ్రాపించెనానిందిరా
ధవగౌరీపతిభారతీశ్వరులకృ ♦ త్యంబెన్నఁగా నేటికిన్. ౧౬౯.

క. దితిజపురహృతికివిశిఖా, కృతియైహరినిన్ సహాయ ♦ మెంచన్ వినమే
అతిశయతేతనుజాతో, వితరన్ కశ్చన్నిజేన ♦ విభవేనయనన్. ౧౭౦.

శా. సూనంబుల్ బలువిల్లునుంగుఁజెలియున్ ♦ సూనాంకరుండస్త్రముల్
సూనంబుల్ శితఖడ్గమున్ గవచమున్ ♦ సూనంబులిట్లున్నచో
నీనానావిధసూనజాలములునీ ♦ కేమిచ్చిప్రార్థించుటల్
భానోర్ధీపసమర్పణంబనిదయం ♦ భావింపుమబ్జాంబకా. ౧౭౧.

మ. మునిపత్నీహననంబుఁ జేసినఁగదా ♦ మున్గానలోమాధవుం
డనుఁగున్నెచ్చెలిఁ బాసిదుఃఖములపా ♦ లైయుండుటల్ కావునన్
వనజాక్షుల్ దయనీయలీవునుదయన్ ♦ వామాక్షులంబ్రోచినన్
జనసంస్తుత్యశుభంబులౌవనరమా ♦ సాంగత్యమౌమాధవా. ౧౭౨.

శా. క్షీరాంభోనిధిజన్మభూమివిబుధ ♦ శ్రేణీసముజ్జీవనం
బారూఢస్థితినీసుపర్వతగని ♦ త్యావాసమున్ సర్వలో
కారాధ్యుండగునీశుమౌళిజగదా ♦ హ్లాదప్రదంబెన్నఁగా
నీరూపంబటుకానఁగావుమిఁకనీ ♦ నీలాబ్జనేత్రన్ శశీ. ౧౭౩.

క. దక్షిణభూభృజ్జననము, నీక్షితిలోనీకుఁజెలికి ♦ నేకంబగుటన్
రక్షింపుమునీచెలియలి, దాక్షిణ్యంబాత్మమిగులఁ ♦ దగునునమీరా. ౧౭౪.

క. అనియిట్లుచెలియలందఱు, వనజాక్షినిఁదత్సమీప ♦ వర్తులమాధ్వీ
పనితరమణీయసూక్తుల, వినుతులుగావింపనపుడు ♦ విస్ఫుటలీలన్. ౧౭౫.

క. మాంగలికసూచకానే, కాంగికసునిమిత్తగతుల ♦ నండజనికరా
భంగురవాగీరితములు, నంగనకెఱిఁగించెనీప్సి ♦ తార్థావాప్తిన్. ౧౭౬.

ఉ. అత్తఱిభాగ్యదేవతత ♦ నంతటసన్నిధిసేయురీతివి
ప్రోత్తముఁడందురాఁగనిమ ♦ హోత్పలపత్రవిశాలనేత్రప
ల్లోత్తముదంబుతోఁబులక ♦ లొక్కటఁజెక్కులఁబిక్కటిల్లఁగాఁ
జిత్తరుబొమ్మనాఁగనిలి ♦ చెన్ జెలియించుకవిస్మయంబుగన్. ౧౭౭.

గీ. చెలియలంభోజదళనేత్ర ♦ చెంతఁజేరి, యిటకువచ్చినయొజ్జల ♦ కింపుదనర
నతియొనర్పకయుండఁగ ♦ నతిపతగునె, యనఁగరుక్మిణియెదురేగి ♦ యతిముదమున.

క. భూదేవకులోత్తంసుని, పాదాంభోజములకెరఁగ ♦ బ్రాహ్మణుఁడంతన్
సాదరముగఁజెలిఁగనుఁగొని, మోదముతోననియెనగవు ♦ మోమునఁదొలఁకన్.

గీ. అతివనీకుమనోరథా ♦ వాప్తిరస్తు, టంచుదీవనయొసఁగియో ♦ యంబుజాక్షి
నీదుకోర్కులుఫలియించె ♦ నిక్కమిపుడు, చింతనందకయూఱటఁ ♦ జెందవమ్మ.

క. అనిపలుకునంతనటకును, మనుజేశ్వరురాణివచ్చి ♦ క్ష్మాదేవునకున్
వినతియొనర్పఁగనతఁడును, ననఁబోణిన్ జూచిపలికె ♦ నవ్యమృదూక్తిన్. ౧౮౧.

సీ. భవదనుజ్ఞనుజేసి ♦ ద్వారకకేఁజని, కమలలోచనుసము ♦ ఖంబుచేరి
బాలాలలామంబు ♦ భావంబులోనెంచి, యున్నట్టివిధముఁద ♦ దుచితలీల
ధరణీశుఁడీవును ♦ దలఁచినచందంబు, నట్టికార్యమునకు ♦ నంతరాయ
మగునట్లుగాఁరుక్మి ♦ యంతరంగంబునఁ, జింతించియున్నదు ♦ శ్చేష్టితంబు
విన్నవించినదైత్యారి ♦ వినిప్రమోద, కలితమానసుఁడగుచుశృం ♦ గారవీర
రసములొక్కటమదిలోనఁ ♦ గ్రమ్ముకొనఁగ, వదనముననవ్వుదొలఁకంగఁ ♦ బలికెనతివ.

మ. కరసజ్జీకృతశార్ఙ్గచాపవిలస ♦ త్కాండప్రకాండాహతిన్
స్ఫారునిర్భిన్నగిరీంద్రబృందముగతిన్ ♦ వైరిన్ శరంబొక్కటం

ధరణింగూలఁగఁజేసిబల్మినిసుధం ◆ డార్క్ష్యుండు వేతెచ్చిన
ట్లరవిందాస్యను దెత్తు భూతలసుప ◆ ర్వానీకచూడామణీ. ౧౮౩.

గీ. పురము వెలువడి రాకన్నె ◆ గిరితనూజ, కధికభక్తిని మ్రొక్కంగ ◆ నరుగు దేర
నటకు నేవచ్చి కూడిన ◆ యవనిపతులు, వెరఁగుపడి చూడఁగొనివత్తు ◆ విమలచరిత. ౧౮౪.

క. అనిపలికెఁగాననింతట, వనజేక్షణుఁడిటకు వచ్చి ◆ వారిజనేత్రన్
దనయరదము పైనిడికొని, చనుటకు సందియము లేదు ◆ సామజగమనా. ౧౮౫.

వ. ఇట్లు పలికిన మహీసురోత్తంసునకు సభక్తికంబుగా న య్యిందువదన లందఱును బునః పునః ప్రణామంబు లాచరించి నీయట్టి హితబంధుండు గలుగుటం జేసికదా మా చెలియ కోరినకోర్కి లీడేరె నని పలుమరును వినుతులు గావించె నంత భోజభూపతి దేవి రుక్మిణిం దోడ్కొని యంతఃపురంబునకుఁ జని భూసురునివలన విని నవృత్తాంతం బంతయు మహీపతి కెఱింగించిన నతండును బ్రమోదభరితాంతరంగుం డగుచును మఱునాఁడు స్వయంవరాస్థానంబునకు సకలరాజలోకంబును వచ్చునట్లుగా నియమించి కుతూహలంబున నుండె ననిన శుకమహాయోగిం గనుంగొని యప్పరీక్షిన్నృపాలుండు నవ్వలి వృత్తాంతంబు నానతీయవలయు నని యడిగిన. ౧౮౬.

మ. శ్రితరక్షైకపరాపరాపరసమ ◆ క్షేమామహోత్సాసిని
ర్జితదైత్యప్రకరాకరాకరమహ ◆ ర్చిస్ఫారచక్రత్వరా
హృతనక్రప్రవరాదరాదరమహా ◆ గ్రీవాబ్ధిరాట్కన్యకా
రతికృత్కేళిధరాధరాధరభృతి ◆ ప్రౌఢప్రదాంభశ్చరా. ౧౮౭.

క. నాగేంద్రధ్వజసేనా, భోగమహావిపినహవ్య ◆ భుగ్దళగ్జాలా
భాగవతసతతవినుతయ, శోగంగార్ఘురివిశాల ◆ శుభకృల్లీలా. ౧౮౮.

భుజంగప్రయాతము. సితాంఘ్రిప్రవాహావి ◆ శిష్టావనోహా
హతాత్మీయమోహావి ◆ హంగేంద్రవాహా
కృతానేకలీలాస ◆ ఖీభూతబాలా
ధృతోత్తుంగశైలాసు ◆ ధీబృందలోలా. ౧౮౯.

గద్యము. ఇది శ్రీమదనగోపాలశాశ్వతకటాక్షవీక్షణప్రాప్తచతురతరసాహితీవైభవ చక్రపాణామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల మార్గణవిశ్రాణితమహాఫల కోవిదనుతభాగధేయ కోటీశ్వరనామధేయప్రణీతం బైనభోజసుతాపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరుచిరకీర్తిసాంద్రా, ఘోరతృణావర్తదనుజకుం ♦ జరదళనా
పారీంద్రానిర్వ్యాజ, స్మేరాననరుచివిశాల ♦ శ్రీగోపాలా. ౧.

వ. అవధరింపు మట్లడిగిన పరీక్షిన్నృపాలునకు శుకమహాయోగి యిట్లనియె. ౨.

క. రేపకడ రాకుమారులు, భూపాలనియుక్తులగుచు ♦ భూషణలీలా
రూపబలైశ్వర్యంబులు, చూపఱులకువిస్మయంబు ♦ సొంపాదవింపన్. 3.

శా. రాజామాత్యులతమ్మెదుర్కొనియథా ♦ ర్హప్రక్రియాచాతురిన్
బూజల్ సల్పస్వయంవరోత్సవనవ ♦ ప్రోద్భాసిపంచాగ్రవి
భ్రాజత్కాంచనరత్నపీఠములపై ♦ రాణింపఁగూర్చుండిరా
భోజాధీశతనూజరాకకుమునం ♦ బుల్ మున్నెదుర్కొల్పనన్. ౪.

ఉ. అంతకుమున్నభోజమను ♦ జాధిపుచెంతకు వేగఁజేరికా
ర్తాంతికులిప్పుడొక్కటధ ♦ రాధిపులెల్లస్వయంవరాంగణ
ప్రాంతముచేరవచ్చిరిటు ♦ లంతికమయ్యెముహూర్తమింతయున్
గంతువిరోధిగేహినిస ♦ కౌతుకవృత్తిభజింపరాఁదగున్. ౫.

క. అని తెలుపమనుజనాథుఁడు, దనమనమున వేడ్కఁదనర ♦ ధాత్రీజనులన్
గని పెండ్లికూఁతుఁజేయుఁడు, మనరుక్మిణిననుచుఁబలుక ♦ ముదపతులెల్లన్. ౬.

క. పాటలుపాడుచుఁగుంకుమ, పాటీరనిశాదిదివ్య ♦ వస్తుప్రతతిన్
బాటలగంధులునలుఁగిడి, బోటికిజలకంబులార్చి ♦ భూషణవితతిన్. ౭.

గీ. తగనలంకృతఁగాఁజేసి ♦ ధరణివిభున, కప్పుడెఱిఁగింపనాతండు ♦ నంబుజాక్షి
హరునిదేవికిమ్రొక్కంగ ♦ ననుపవలయు, ననుచుమదినెంచిపరిచారి ♦ కాళిఁజూచి.

గీ. తగినవస్తువులొనఁగూర్చి ♦ తరళనయన, రాజశేఖరపత్నిని ♦ బూజసేయ
నిపుడెతోడ్కొనిపొండని ♦ నిపుణులైన, వారలనుగూర్చియనిచెన ♦ త్వరతమెఱయ.

క. అంతటఁజెలులారుక్మిణి, చెంతకుఁజనితడవుసేయఁ ♦ జెల్లదువేగన్
గంతురిపుపత్నిపూజకు, నింతీచనవలయుననఁగ ♦ నెంతేవేడ్కన్. ౧౦.

క. వేదండగమనయొక్కతె, కైదండయొసంగరూప ♦ కలనాసుమనః
కోదండరమణిరుక్మిణి, ఘూదండధరారినారి ♦ కర్మిలిమ్రొక్కన్. ౧౧.

గీ. ఇరుగడలఁజామరలు వైచు ♦ నిగురుఁబోండ్ల, కనకనవరత్నకంకణ ♦ క్వణనములకుఁ
జరణయుగమంజుమంజీర ♦ సరసనినద, మెదురుకొననగరు వెడలె ♦ ముదితయపుడు.

వ. ఇవ్విధంబున నయ్యిందువదన మందమందగమనంబునఁ గక్ష్యాంతరంబులు గడచి యిరుగెలంకులఁ గరతలసజ్జీకృతవిజ్యమానధవళచామరంబు లాననపర్వేందుబింబకళావిలాసంబుసొంపు సంపాదింప వేణీభరసంవేల్లితోత్ఫుల్లహల్లకమల్లికాదామసంజనితసౌరభాలోలపుష్పంధయస్తనంధయనినాదంబులు మాత్సర్యంబున వైన్యంటుం దవులుమకరధ్వజధనుర్జ్యాఘోషం బని తలంచి భయంబున మరలిచూచునెడఁ దిర్యక్ప్రసారితంబు లగుకటాక్షంబు లనునీలోత్పలశ్రేణులవలన నభిరామంబు లగు కేదారంబుల ననుకరించుప్రాంగణతలనిబద్ధనిశాకాంతకాంతమణిప్రభాపూరంబులఁ దొలంగి చనం గమకించుసఖీకదంబమంజుమంజీరనినాదంబులతోడ మల్లచఱచు పోషితమల్లికాక్షతల్లజక్రేంకారంబులతోఁగూడఁ గలయఁబర్వదర్శనోత్సుకజనోత్సారణసంభ్రాంతవేత్రిణీచలాచలకరాంబురుహభాస్వరమణికంకణఝుణఝుణత్కారసంగతావరోధవధూకటితటవిలంబిరశనాదామసముల్లసత్కింకిణీనిచయఘణాత్కారంబులతో నెనసి చెలంగుమాగధవైతాళికాంగనాగానానుకూలవేణువీణాక్వణనపల్లవితహర్మ్యతలస్తంభకిసలయగ్రాసోత్సుకోత్తమాహార్యమాణపికానీకార్భటులకుం గయిదండ యొసంగఁ జాలువిప్రవనితలుం బాడుధవళంబులయులివును మంగళతూర్యనినాదంబులును భేరీప్రముఖవాద్యఘోషంబులును నెక్కుడ్మడిఁ జెలంగ కలశపాథోరాశిమధ్యంబు వెలువడుసరోరుహగేహినిచాడ్పునఁ గాసారంబు నిర్గమించు రాయంచపోలిక హజారంబు వెల్వడి చతురంతయానం బధిరోహించి సౌధాగ్రంబులనుండి పుణ్యాంగనలు పెల్లు వెదచల్లుముత్తియంపు సేసపాల్లువలును నభస్స్థలంబున నున్నసుధాంధస్సీమంతినీనివహంబులు గురియుకుసుమవృష్టియు నీరంధ్రంబుగాఁ దొరఁగుచుండ మందమందగమనంబున మందాకినీధరగేహినిమందిరప్రాంతంబుఁ జేరి శిబికావతరణంబు గావించి హస్తపాదప్రక్షాళనం బాచరించి యొక్కబిబ్బోకవతి కరతలంబు నిజపాణిపంకేరుహంబునం గీలించి కతిపయాళిజనంబును వృద్ధబాడబాంగనలు మున్నుగా నడవం జని సర్వమంగళాసన్నిధానంబు సేరి పుష్పాంజలి యొసంగి ప్రణామం బాచరించి కేలు మొగిడ్చి వినయవినమితోత్తమాంగ యై యిట్లు వినుతింపం దొణంగె. ౧౩.

శ్లో. జయశ్రీకంఠదయితే, జయపుండ్రేక్షుధారిణీ
జయలోకైకజననీ, జయకల్యాణిపార్వతీ. ౧౪.

వీరనృపసంఘహృదయాబ్జ ♦ విదళనప్ర, వీణసుమబాణసమ్మోహ ♦ విద్యయనఁగఁ
జెలులువేవేలుతనవెంటఁ ♦ జేరికొలువ, శీవిదళుకొత్తరుక్మిణి ♦ దేవివెడలె. ౧౭.

క. ఈరీతివెడలియపుడా, నారీతిలకంబుమనుజ ♦ నాథులుదన్నున్
నూఱెలనిలిచికనుంగొన, వారలవేర్వేఱఁదెలియ ♦ వలయునటంచున్. ౧౮.

క. తనముద్దినిగోరుచుండఁగ, జననాయకుఁడదియెఱింగి ♦ సకలమహీభృ
జ్జననగుణరూపశీలము, లనువుగవచియించుదాని ♦ నచటికిఁబనిచెన్. ౧౯.

క. పనిచినయారసమంజరి, యనుభోజకుమారిఁజేరి ♦ యున్నతసింహా
సనములవసించురాజులఁ, గనుఁగొనివివరించితెలుపఁ ♦ గాఁదొడఁగుతఱిన్. ౨౦.

చ. బలిమినియేనిచైద్యునకు ♦ బాలనొసంగుదునంచునాత్మలోఁ
దలఁచుచురుక్మిచాపసము ♦ దంచితహస్తుఁడుతీవ్రసాయకో
జ్జ్వలితనిషంగుఁడున్గవచ ♦ సంవృతగాత్రుఁడునైముదంబునన్
జెలఁగుచురుక్మిణీసవిధ ♦ సీమవసించెనహంక్రియోద్ధతిన్. ౨౧.

ఉ. పంకజలోచనాశతము ♦ పార్శ్వయుగంబునరత్నఖేటకై
ణాంకకళావిలాసము ♦ దంచితచామరసత్కలాచికా
సాంకవముఖ్యచిహ్నములు ♦ సజ్జకమైకొనికొల్చియుండదూ
ర్వాంకమధూకమాలికఁగ ♦ రాబ్జమునద్ధరియించివేడుకన్. ౨౨.

క. తరుణీమణియగురుక్మిణి, ధరణీపతికవ్రజంబుఁ ♦ దరళదృగిందీ
వరములసరములగప్పుచు, నరుదెంచెన్గోదమరాజ ♦ హంసియుఁబోలెన్. ౨౩.

క. అయ్యెడనలరసమంజరి, తొయ్యలికడఁజేరిజనప ♦ తులవేర్వేఱన్
నెయ్యముచతురతచెలిమియుఁ, దియ్యనదగువచనములకుఁ ♦ దెచ్చెన్వరుసన్. ౨౪.

క. పంచాస్త్రసమాకారుఁడు, సంచితపాండిత్యనుత్య ♦ సరసాత్మకుఁడీ
పాంచాలుఁడులలనాజన, పాంచాలుఁడువీనిఁజూడు ♦ పంకేజముఖీ. ౨౫.

సీ. వీనిచక్కఁదనంబు ♦ వెరఁగంటికనఁగాదె, యనిమిషేక్షణలైరి ♦ యమరసతులు
వీనిప్రతాపంబుఁ ♦ బూనినిర్జింపంగఁ, గాదెస్వాహానేత ♦ కడలిఁబడియె
వీనియౌదార్యంబు ♦ వినినంతటనెకాదె, సంతానవితతిపం ♦ చత్వమొందె
వీనిధైర్యవిభూతి ♦ వెలసినంతనకాదె, సౌవర్ణకుధరంబు ♦ చట్టుఁపడియె
తరుణివీనిభుజాగ్రసం ♦ స్థానమహిమఁ, గాదెవసుమతియచలయై ♦ ప్రోదిగనియె
వీఁడుగుణరాశికెల్లను ♦ వీడుచూడు, వేడ్కఁగలదేనివరియింపు ♦ వీనినబల. ౨౬.

గీ. ఇంతియీతండుకుండలా ♦ ధీశ్వరుండు, ప్రాక్కుధరశృంగమునఁదోఁచు ♦ భానుకరణిఁ
గనకసింహపీఠివసించి ♦ కమలనయన, నిన్నుఁగనుచున్నవాఁడొత్త ♦ నెనరుదొరల.

క. కందళితత్రివనిజభుజ, సందోహనివారితారి ♦ శార్వరుఁడీరా
ణ్ణందనుఁడువిబుధజనహరి, చందనుఁడువరింపుమితని ♦ శచిహరిఁబోలెన్. ౨౮.

గీ. పంకజేక్షణయీతండు ♦ పాండ్యనృపతి, కనకముక్తాకవాటసం ♦ కలితమగుచు
మహితగతినొప్పదక్షిణ ♦ మధురనేలు, మేటిలేరెందునీతని ♦ సాటిదొరలు. ౨౯.

ఉ. ఎంతటిభాగ్యశాలియితఁ ♦ డెంచఁగ వేరకుమారికాతటీ
సంతతవిస్ఫురత్ఫలవి ♦ శాలరసాలమహీరుహావళీ
ప్రాంతవిహారహారిశుక ♦ రాజమరాళసమగ్రశారికా
సంతతగీతికాశ్రవణ ♦ సాదరుఁడైవిహరించునెప్పుడున్. ౩౦.

క. ఇతనివరియించువేడుక, సతినీమతిఁగలుగునేని ♦ సమకూరుదివ
స్పతితోడివిహృతిరుచికిన్, జతగూడినరీతివీని ♦ సహవిహరణముల్. ౩౧.

పంచచామరము. స్మరుండురూపసంపదన్ ద్వి ♦ షద్విశోషణక్రియా
హరుండుకిన్నరుండుగీతి ♦ కాభిరూప్యచాతురిన్
వరాటనీనివారితారి ♦ వర్గుఁడైచెలంగునీ
మరాటభూవిభుండుకంటె ♦ మానినీశిరోమణీ. ౩౨.

శా. భద్రేభంబులఁగూల్చుసింగముగతిన్ ♦ బ్రత్యర్థిభూపాలురన్
రౌద్రోల్లాసవిలాసముల్ మెఱయఁబో ♦ రంగెల్చినానాదిగ
క్షుద్రశ్రీలకునాటపట్టగుచుఁబో ♦ ల్చున్ వాసవుండోయనన్
మద్రాధీశుఁడితండుచూచితివె శ్రీ ♦ మద్రాజబింబాననా. ౩౩.

స్రగ్ధర. పూరించున్ దానవారిన్ ♦ భువనవిలయకృ ♦ ద్ఘోరదావానలశ్రీ
ధౌరంధర్యప్రకర్ష ♦ స్ఫుటితవిమత ♦ స్థానదీవ్యన్మహోగ్రా
గ్భారాత్యంతప్రశుష్య ♦ ద్బహుజలనిధులన్ ♦ బల్మియున్ దివ్యలెంచన్
సౌరాష్ట్రాధీశ్వరుండన్ ♦ జనపతిసకలా ♦ శ్చర్యచర్యానుషక్తిన్. ౩౪.

క. ఆసుమచాఁపుఁడువివిధో, ల్లాసమ్ములు మెఱయముంగ ♦ లనిలిచెననఁగన్
భాసిల్లుచున్నవాఁడీ, కోసలపతియితనిఁజూడు ♦ కువలయనయనా. ౩౫.

లయగ్రాహి.

అంగనరపాలుఁడితఁ ♦ డంగనకనుంగొనుమ, నంగుఁడువరాకృతిఁబ ♦ తంగుఁడురుదీప్తిన్
జంగమసుమేరువుభు ♦ జంగమకులాధిపుఁడ, భంగురకళావిభవ ♦ సంగతిగణింపన్

ముంగిటినిధానమత ◆ నుంగనినుతించుకవి, పుంగవులకుఁ గోదమ ◆ సింగమనియెంచుఁ
సంగరమహీతలము ◆ నంగినియుక్షాత్రవశు, రంగములువీనిదొర ◆ యంగలరెయనన్యల్.

మత్తకోకిల. భాసురాత్మయశోవిశాలవి ◆ పాండురాబ్జనివాసనో
ల్లాసబంధురబంభరార్భక ◆ లక్షితాంబరమండలుం
డాసితాచలచందనాచల ◆ హారిసద్గుణధుర్యుఁడీ
కోసలావనిభర్తమత్తచ ◆ కోరలోచనచూచితే. ౩౭.

తరళ. జగతినద్భుతచండకౌశిక ◆ సంయమీశ్వరసత్కృపా
నుగతినూర్జితవిక్రమోదయ ◆ నూత్నవైభవభాస్వరుం
డగణితోజ్జ్వలతేజుఁడైతన ◆ రాచుచుండుమహోన్నతిన్
మగధభూతలనాథుఁడీతఁడు ◆ మత్తసింధురగామినీ. ౩౮.

సీ. పశుపతియాగార్థ ◆ బంధితానేకదు, ష్సాదనానృపతిసం ◆ దానుఁడితఁడు
ప్రబలభుజాక్షిప్త ◆ పటుగదావినిపాత, చకితమాఘురజన ◆ స్వాంతుఁడితఁడు
సమరపరాభూత ◆ శౌరిపరిగ్రాహి, తాపూర్ణజలనిధి ◆ ద్వీపుఁడితఁడు
సంతతవితరణా ◆ శంసికేతనసవ్య, నిజనికేతనగిరి ◆ వ్రజుఁడితండు
తరుణిసామాన్యుఁడెయితండు ◆ తరణితనయ, విస్తృతనియుద్ధచాతుర్య ◆ విభవజనిత
హర్షతదధీనకృతచతు ◆ రంగసంఘ, మేదురితమాలినీపుట ◆ భేదనుండు. ౩౯.

క. మంజులవచనమ్ములరస, మంజరియీరీతినృపకు ◆ మారులగుణసా
మంజస్యముబహువృత్తము, లుంజతురతమీఱఁగాఁదె ◆ లుపుచునువరుసన్. ౪౦.

క. హృద్యానవద్యభూషా, ప్రద్యోతితభూనభోంత ◆ రాళుండగున
చ్చైద్యన్నృపాలునిఁజూపుచు, మాద్యత్పరభృతనినాద ◆ మధురిమననియెన్. ౪౧.

శా. ఖద్యోతంబులుతిగ్మరశ్మియెదుటం ◆ గన్పట్టఁగాలేనియ
ట్లుద్ద్యోతంబగునేతదుద్ధతమహో ◆ వ్యూహానలజ్వాలికా
పద్యస్మాద్యదరివ్రజంబుకలభ ◆ ప్రాయంబగున్ జిత్రమీ
చైద్యక్ష్మాతలవల్లభుండుతలఁపన్ ◆ సామాన్యుఁడేరుక్మిణీ. ౪౨.

క. అనిపలుకుచెలియమాటల, ననాదరమొనర్చితరుణి ◆ యవ్వలికరుగన్
మనమునఁనెంచుటయింగిత, మునఁదెలియుచురుక్మిగదిసి ◆ ముదితకుననియెన్. ౪౩.

గీ. నెలఁతయీతంపుసామాన్య ◆ నృపతియనుచు, నీమదిఁదలంపకుముభుజో ◆ న్నిద్రభద్ర
విక్రమక్రమనిర్ధూత ◆ విమతధరణి, పాలుఁడనఁగ్రీఁగనుశిశు ◆ పాలుఁడబల, ౪౪.

సీ. కంబుకంఠమువాఁడు ♦ కమనీయరమణీయ, చారుశోభనకటా ♦ క్షములవాఁడు
మొలకనవ్వులవాఁడు ♦ మురిపెంపుటరిపెంపు, గరిసించుబాహాయు ♦ గంబువాఁడు
నిడుదకన్నులవాఁడు ♦ జడిదంపుటడిదంపుఁ, దళుకుమైమెఱువునఁ ♦ గలుగువాఁడు
తళుకుఁజెక్కులవాఁడు ♦ వెలిదమ్మివెలిఁజిమ్మి, యలరారుకీర్తుల ♦ వెలయువాఁడు
కాంచనధరాధరాధిత్య ♦ కావిభాస, మానబాలారుణాతప ♦ మసృణఘుసృణ
పంకసంకీర్ణలసదురో ♦ భాగలిప్త, చందనుండింతిసాత్త్వతీ ♦ నందనుండు. ౪౫.

తరళ. ఉదుటుమీఱధరాధరంబున ♦ నుండిదండిమగంటిమిన్
గొదమసింగమువచ్చునోజన ♦ కుంఠతేజుఁడితండురా
యదుకుమారులువీనిఁగాంచిమృ ♦ గార్భకంబులచొప్పునన్
బెదరినల్లడఁబాఱుచుందురు ♦ భీతబాలమృగేక్షణా. ౪౬.

మ. అరవిందాహితపుత్రికాతటయుగ ♦ ప్రాంచన్మహోద్యానభా
స్వరమాకందతమాలతాళబదరీ ♦ జంబీరనారంగకే
సరముఖ్యద్రుమపల్లవప్రసవగు ♦ చ్ఛస్ఫారమాహిష్మతీ
పురసామ్రాజ్యరమాధురంధరుఁడుపూఁ ♦ బోఁడీయితండెన్నఁగన్. ౪౭.

మ. సఖులైవీనియెడన్సుయోధనజరా ♦ సంధాదిధాత్రీపతుల్
సుఖులైయొప్పుచునున్నవారనుటనే ♦ చోద్యంబువృత్రద్విష
న్ముఖబర్హిర్ముఖులైనమిత్రులయియా ♦ మోదంబుసంధిల్లఁగా
నఖిలాశాపరిపాలనస్ఫుటనిజ ♦ వ్యాపారులైయుండఁగన్. ౪౮.

గీ. నయముభయమునుదోఁపను ♦ నయములాడు, మాటలకునవ్వఘూటిలో ♦ గాటమగుచు
చింతవలవంతయంతంత ♦ చిగురులొత్త, తత్తఱముతోయదూత్తముఁ ♦ దలఁచియనియె.

సీ. నీదుపేరురముపై ♦ నివసింపనేనేమి, కలశాబ్ధికన్యనా ♦ కమలనాభ
నినుఁజిన్ననాఁడెపెం ♦ డిలియాడనేనేమి, నీలావధూటినా ♦ నీరజాక్ష
నీయంకతలమున ♦ నెక్కొననేనేమి, రాధావధూటినా ♦ రాజసింహ
నినుఁగూడిపండువె ♦ న్నెలనాడనేనేమి, గోపాలబాలనా ♦ గుణనిధాన
యేలనుఁగోరివచ్చెద ♦ విటకుఁగృష్ణ, యేలననుబాళిఁజేకొందు ♦ విపుడురమణ
యేలనుఁగౌఁగిటఁగదింతు ♦ విపుడుశౌరి, యేలనానోఁచునోములీ ♦ డేర్తువధిప.

క. బ్రహ్మణ్యుఁడుగోవిందుఁడు, బ్రాహ్మణవచనములకొండు ♦ బాటింపఁడునా
బ్రహ్మర్షులచేవిందుము, బ్రాహ్మణులుపలుకిట్టులేల ♦ రాయిడిఁబెట్టన్. ౫౧.

వ. అని బహుప్రకారంబులం దలంచుచు నచ్చంచలేక్షణయు దంచితవిరహదవదహనదోదూయమానమానస యగుచు నుండియు నండజగమనలతోడ నెప్పటియట్లన నగుచు సహజదరహాసకందళితుందిలామందమందాక్షసంకుచితనిజావలోకనమ్ముల రాకుమారులు ధైర్యమ్ములు వదలియును మోహాతిరేకంబునం బొదలియును గాంభీర్యంబులు విడిచియును గౌరవంబులు మఱచియును బిరుదమ్ము లుడిగియును నరదమ్ములు డిగియును నాయుధమ్ములు వైచియును నాయాసమ్ములు సైఁచియును సేయునది లేక కుసుమసాయకుని ధాకఁ జికాకువడి జంత్రపుంబ్రతిమలవిధంబున నప్రతిమమమతాశయంబునం గనుంగొన వారలఁ జేరికిం గొనక కనకవసనుండు రాఁడొకో యను తలంపున నెల్లదెసలం గనుంగొను చున్నసమయంబున. ౫౨.

సీ. ముంగలనతిఘోర ♦ లాంగలాయుధమహో, ద్దండుఁడై తాళధ్వ ♦ జుండు నడవ
సూరెలవీరాది ♦ వీరులై సాత్యకి, ప్రముఖానుజన్ములు ♦ బలసి నడవ
వెన్నంటి బలులింక ♦ వృష్ణ్యంధకానేక, బాంధవస్తోమంబు ♦ ప్రబలి నడవ
నవల సంరక్షకుఁ ♦ డై యుగ్రసేనుండు, చతురంగబలసము ♦ ద్ధతుల నడవఁ
బణవఢక్కాహుడుక్కాది ♦ బహుళవాద్య, ఘోషముల వైరినృపతుల ♦ గుండె లద్రువఁ
గేసరికిశోరవిక్రమో ♦ ల్లాసహారి, శౌరి నళినాక్షి యెదుట సా ♦ క్షాత్కరించె. ౫౩.

చ. ఉదుటున నిట్టు లయ్యదుకు ♦ లోద్వహుఁ డద్భుతభంగిఁ దోఁచియ
మ్మదవదరాతిభూపతుల ♦ మానసముల్ కడు తల్లడిల్ల బె
ట్టిదముగ సింహనాదము క ♦ దిండిమగంటిమిసంఘటించియ
మ్మదవతిఁ జూచె లేనగవు ♦ మన్ననయుం దళుక్కొత్త నత్తఱిన్. ౫౪.

క. సతియును జూచెన్ యదుకుల, పతి నపుడు మదృగంచలముల ♦ బాలికఁ జూచెన్
బతియును నిది గని డగ్గఱి, రతిపతితనతూణయుగము ♦ గ్రక్కునఁ జూచెన్. ౫౫.

సీ. పాంచజన్యశ్రీల ♦ పరిచయంబునఁ బోలెఁ, గంఠంబు మీఁదను ♦ తక్కంఠ నెరపు
నందకవినిహితా ♦ నందంబునం బోలెఁ, గలికి నూఁగారుపైఁ ♦ జెలిమి నెరపు
శార్ఙ్గశరాసల ♦ స్తకమైత్రిచేఁ బోలె, యరిది లేఁగౌనుపై ♦ నాస నెరపుఁ
జక్రసంధరణవి ♦ శాధురీణతవోలె, కటిమండలంబుపైఁ ♦ గాంక్ష నెరపు
నెరపుగల మేని జిగి పేరి ♦ యుదధి దుమికి, యూరుకదలియుగము బట్టి ♦ యోలలాడు
కంబుకంధరసకలాంగ ♦ కంబులందు, మురహరుని చూడ్కి చుట్టాల ♦ సురభిమాడ్కి.

క. తొలుతొలుత య్యదుకులేంద్రుని, యలరుం జూపులు లతాంగి ♦ యానన సీమన్
నిలిచెఁ గుసుమాస్త్రశబ్బరుని యు, రులనఁ దగు కురులఁ దగిలి ♦ యుండె ననంగన్. ౫౬.

ఉ. క్రందొనరించుమాగధము ♦ క్షత్త్రపాలసహాయసాత్వతీ
నందనసూరిభూషణక ♦ నత్కనకచ్యుతిదస్నియుండగో
విందముఖారవిందమొక ♦ వింతనుటించెమ్మెగేక్షణేక్షణేం
దిందిరపాళికింబ్రియము ♦ నెక్కొనహాసమరందధారలన్. ౫౮.

ఉ. కోమలిమూడుకొలక్షియుగ ♦ కోటరముద్దిగనాడిసంభ్రమో
ద్దామగరుచ్ఛలందనరు ♦ తప్తసుభద్రకకర్ణపత్రముల్
భూమికివ్రాలఁగృష్ణముఖ ♦ పూర్ణశశిన్యతిఁగ్రోలిక్రోలిబల్
ప్రేముడిమర్లునమ్మరుని ♦ పెంపుడువెన్నెలపుల్గులోయనన్. ౫౯.

గీ. నాతితమిఁజూపుచూపుల ♦ న్నలిననయను, రకపుఁజూపులడాసిసా ♦ రెకునుమరలు
నతనిమదిప్రేమఁదనవారి ♦ నడిగియడిగి, తెలిసిక్రమ్మతిలలనకుఁ ♦ దెలుపనఖఁగ.

శా. బాలారత్నముచూపులున్గమలనా ♦ భప్రౌఢదృష్టుల్ సము
ద్వేలప్రేమపరస్పరాస్పదములై ♦ దీపించుచున్గేళినీ
హేలావత్యవతంససూనశరభా ♦ గిందీవరేందీవర
శ్రీలన్చాలఁజెలంగెసర్వభువన ♦ క్షేమంకరస్ఫూర్తితోన్. ౬౦.

ఉ. అంతమురాంతకుండుగడు ♦ నగ్గలికన్దగుదిగ్గజంబునా
వింతహొయల్ సెలంగనట ♦ వేగమెపన్నినిచెంతఁజేరియా
వంతయుఁగొంకులేకనలి ♦ నాననవాననటింపఁజేయనేఁ
డింతయిదేలసిగ్గనుచు ♦ నెత్తిరథంబునన్నిల్పెఁబొల్పుగన్. ౬౧.

వ. ఇత్తెఱంగున మెఱుంగు నపహరించువలాహకంబుచందంబునం బునఃపునరాలోక
నోత్పాదితసితాంభోజవన్య యగుభోజకన్యను బ్రతిపాదితనిజమనోరథం బగు
రథంబున నధిరూఢం గావించుకొని హసితరుచిదళితకుందుం డగుముకుందుండు
నిజభుజవిక్రమక్రమోద్రేకంబది లోకంబున కసహ్యంబుగా నభంగసంగరక్రియా
కౌశలకృతవర్మ యగుకృతవర్మయు దళితపరనాయకసాయకక్షోభితాన్యధాముం
డగుయుయుధానుండును ముసలహలసంఘాతభీతదితిజాతవిలోకనప్రవర్ధమానబల
దేవుం డగుబలదేవుండును వెంట నంటి రా వివిధవిహారసమగ్రజాగ్రదుగ్రసేనుం
డగు నుగ్రసేనుండును బరిపంథినిర్వాపణక్రూరుం డగునక్రూరుండును నిరుగెలంకులం
బలసి నడువ విడువనిచలంబున బలంబున కగ్రభాగంబునఁ బ్రతిపాదితధనుర్వేద
పరాయణు లగునారాయణగోపాలురు చనుదేర ద్వారకాభిముఖుండై పోవు
నవసరంబునం గనలి నళినబాంధవకరప్రకరసమశరనికరశోషితవిపక్షసేనాసిం

ధుండును సమధికగంధుండును మదాంధుండును యాచకాభీష్టదానసంఘటిత మహాసంధుండును నగుజరాసంధుండును విపక్షశిక్షకచాపవిద్యావైశద్యుం డగు చైద్యుండును ముహుర్ముహుఃకథితనిజబిరుదకథోదంతవక్త్రుం డగుదంతవక్త్రుం డును ద్విషత్సముత్పాదితభయవిదూరుం డగువిదూరుండును విమతసమాసమా హామరీచికానిషేషణఖల్వుం డగుసాల్వుండును స్వకీయదోస్సారనిర్మథితమహోగ్ర పౌండ్రుం డగుపౌండ్రుండును గూడుకొని పిచండిలగండమండలప్రవన్మదధారా విభ్రమద్భ్రమరప్రభాసందోహంబు దేహంబు కాంతులతో నంబరంబునం బర్వ దుర్విషహంబు లగుఘనాఘనంబుల ననుకరింపఁ దద్గతవిద్యుల్లతా వితానంబు భంగి నరుణధాతుకేతుమణికాంతు లుల్లసిల్ల నిబిడశరశీకరంబు లాసారంబుగా బృంహితంబు లనుగర్జల నూర్జితంబు లగుచు వర్షాదినంబులగండు మెండుకొన వేదండంబులును ఖచితకాంచనబింబసుందరంబు లగునీషాదండంబులును సుకల్పిత కూబరాక్షవరూథంబులును గేతనవిద్యోతమానంబులును గింకిణీజాలాభిరామం బులును శిక్షావిశేషంబులం బరిణతంబు లగుచు మనోమారుతజవంబుల నపహసించు యుగ్యంబులుం దనరి వైయాఘ్రచర్మసంవృతంబు లగుచు జంగమంబు లగుధరా ధరంబుల ననుకరించునరదంబులును బహువిధంబు లగువర్ణంబులును గుఱుచ లగుకర్ణంబులునుం గలిగి సింధుపారసికకాంభోజారట్టబాహ్లీకదేశసంభవంబు లగుతురంగంబులును నయోమయంబులును బహువిధంబులగువర్మంబులుంగలిగిపరిఘ పట్టిసప్రాసగదాముసలముద్గరకరవాలశూలభిండివాలశక్తితోమరకుంతక్షురికాదిసా ధనంబులం బూని యుద్భటాటోపదీపితు లగుపదాతులునుం బరివేష్టింప నిలింపకోటి కద్భుతం బగుపరాక్రమాతిశయంబునం దరమి జ్యాఘోషంబులును శంఖనిస్వనంబులును సింహనాదంబులును నాంక్షోదితక్ష్వేళితంబులును భేరీపటహ మృదంగడిండిమగోముఖకాహళాదివాదిత్రనాదంబులును భూనభోంతరంబుల నిండ యాదవవాహినీసముదయంబుల వెన్నాడి నడుచు నవసరంబున స్వసహజాపహరణ జనితాతిరోషాకులస్వాంతుండును శూరాభిమానియు నగురుక్మి సముత్తుంగమాతంగ తురంగశతాంగసంగతులగుచు రుక్మబాహుప్రముఖు లగుతమ్ములు పరివేష్టింప సజ్జీకృత శరాసనుం డగుచు జరాసంధప్రముఖులం దలకడచి ఘోరంబుగా శరాసారంబుల వృష్ణిబలసంతానంబులం గప్పుచు నడరునతని యిరుగెలంకులఁ బశ్చాద్భాగంబున శిశుపాలమాగధప్రభృతులు బరవసంబు చేసిన హలాయుధుండు కనలి జననాయ కులం గనుంగొని సర్వతోభద్రవ్యూహంబు సంఘటించి యందు వలపటఁ జేకితాన

సహితుండై సాత్యకియునుం దాపటం గృతవర్మయును బూర్వభాగంబున నుగ్రసేనుం డును బశ్చాద్భాగంబున నక్రూరుండును నారాయణగోపాలపురస్సరంబుగా గరుడకేతనాభిరామంబును శైబ్యసుగ్రీవమేఘపుష్పవలాహకవాహతురంగశోభితంబు నగురథంబున శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గాది దివ్యసాధనసమన్వితుండై మధ్యభాగంబునం బుండరీకాక్షుండును నిలిచిరి. హలముసలమండితబాహుదండుండును నీలాంబరుండును దాళకేతనవిరాజమానరథుండును నగుచుబలియు నగ్రభాగంబునం బన్ని నిజానీకంబులతోడం జేర్చి యెదిర్చి నడచెను. ౬౩.

సీ. శరగరుత్సంభూత ♦ ఝంఝానిలంబుల, సంక్షోభితంబయ్యె ♦ జగతియెల్ల
భూరిభేరీరవం ♦ బులం గులాచలగుహా, సంఘాతములు ప్రతి ♦ స్వనములీనెం
గంఖాణబృందరిం ♦ ఖాఘట్టనంబుల, క్షోణీతలంబెల్లం ♦ జూర్ణమయ్యె
మత్తమాతంగస ♦ మగ్రయానంబుల, ఫణినాయకుండు ఫణా ♦ పటలిముడిచె
దిక్కులెల్లవివర్ణతా ♦ దీనమయ్యెం, జండభానునికిరణముల్ ♦ సాగవయ్యె
జాతరోషుం జరాసంధ ♦ చైద్యవృష్ణి, ధారుణీశచమూసము ♦ ద్ధతినపుడు. ౬౪.

క. అడరెడుకినుకనుగన్నులం, బొడమెడుసాంద్రారుణాంశు ♦ పుంజమ్ములంచి
ల్కెడునవనవాస్త్రధారల, కుడుగనితోడవయ్యెబలము ♦ లొక్కటంగదియన్.

చం. ఖరకరుంగప్పచున్ బలయు ♦ గంబునయోధులు క్రోశమాత్రయా
ధరం జతురంగముల్ చదియ ♦ దారుణబాణములన్ నిగుడ్చుచోం
గరితురగాశ్వసద్భటని ♦ కాయముకొండహటిన్ నిజారితో
బెరయకముస్నెకూలెసుర ♦ బృందములచ్చెరువందిచూడంగన్ ౬౫.

క. తమకించిబలములొక్కట, సమరముఖంబుననుగూలు ♦ చతురంగములన్
సమదగతింద్రొక్కికొంచును, విమతులపైనడరెం గ్రోధ ♦ వివశంబులుగన్. ౬౬.

సీ. అరుణలోచనదీప్త ♦ లాక్షగాత్రాసక్తి, సిందూరరుచులతోం ♦ జెలిమిసేయ
ఘంటానినాదముల్ ♦ కంఠాంతరోత్థిత, బృంహితధ్వనులతో ♦ బెరసినిగుడం
గరవలన్నిగళని ♦ ర్ఝరనీలరోచులు, చలదలిపటలితో ♦ నెలవుకొనంగ
నిజకేతుపటపట ♦ నినదమాధోరణా, స్ఫాలనధ్వనితోడ ♦ సరసమాడం
దోమరాంకుశహతులకుం ♦ దూలిపోక, జోదులొక్కటంగొల్వను ♦ న్మాదవృత్తి
బరబలావలులొండొండ ♦ బడలుపడంగ, దంతిసంఘంబులడరెను ♦ ద్దండవృత్తిం.

మ. ఖురవిక్షుణ్ణధరాపరాగములది ♦ క్కుల్ మిన్ను నేకంబుగాం
గరయోద్ధత్యముచేతం బల్లటిలిసం ♦ గ్రామంబుసాలింపుచున్

బరసేనాశ్వికకోటి బెట్టొనఁగ శుం ♦ భద్విక్రమాటోపతన్
బరఁగెన్ సాదిమనోజ్ఞవృత్తములన ♦ శ్వంబుల్ రణక్రీడలన్. ౬౯.

సీ. రత్నధ్వజంబుల ♦ రమణీయకాంతులు, రథికభూషణదీప్తి ♦ రహివహింప
భూరినేమిస్వనర ♦ బులుశరోత్సర్జన, శింజినీరవములఁ ♦ జెనసిమిగుల
వివిధాయుధంబుల ♦ నవనవదీప్తులు, మాణిక్యమకుటాంశు ♦ మహిమమీఱ
రథ్యఖురాఘాత ♦ రవము సారథిముఖో, ద్భూతంబులగునద ♦ ల్పులుఁ జెలంగ
నాత్తసంస్థితయోధశ ♦ రాసనోత్థ, బహుశరాసారములశత్రు ♦ బలము లెల్లఁ
బెల్లగిల్లంగ నెల్లెడఁ ♦ బృథులరభస, తుములముగఁ దేరులడరెను ♦ ధురతనిగుడ.

శా. మోదంబాత్మఁ జెనంగొనన్ రిపుచమూ ♦ ముఖ్యుల్ నిజాస్త్రాహతిన్
ఖేదంబందిధరిత్రిపైఁబడఁగ సం ♦ కీర్ణాత్మబాహాబల
క్షోదీభూతశతాంగఘోటకకరి ♦ స్తోమంబుగా నెల్లెడన్
బాదాతంబడరెన్ మహోదధికగా ♦ పారీణసంచారమై. ౭౧.

సీ. చరణఘాతమ్ములఁ ♦ జదిపిరథ్యమ్ములఁ, గరముల నొగలుచి ♦ కొకుచేసి
దంతఘట్టనముల ♦ ధరసారథులఁద్రుల్చి, పృథుగండనిహతుల ♦ రథులఁగూల్చి
రథములఁద్రుంచితు ♦ రంగంబులను గెంటి, వాలంబులాడిసిచు ♦ ర్వారలీల
సామలతోడర ♦ సాస్థలిఁద్రేసియు, నంబరంబున కెగ ♦ యంగమీటి
సమయఁ జేసిపదాతుల ♦ గములభయద, దారుణోద్భటశృంఖలో ♦ దాత్తవిహర
ణమ్ములంగీటడంచిజ ♦ న్యంబుసలిపెఁ, ద్వరితగతిమీఱ సైన్యమా ♦ తంగసమితి. ౭౨.

సీ. నారాచహతులదం ♦ తములెల్లనుగ్గాడి, భల్లంబులనుగర ♦ పజ్క్తిఁద్రునిమి
యర్ధచంద్రంబుల ♦ నగలించికుంభముల్, క్షురములఁ బాదముల్ ♦ నఱికికరుల
భంజించిహయముల ♦ పైఁజనియంజలి, కమ్ములకంధముల్ ♦ దుమ్ముచేసి
కూర్మనఖంబులఁ ♦ గుదియించిచంపిరి, రౌతులతోడఁ దక్కు ♦ రప్రహతుల
వాజులవధించికర్ణవి ♦ పాతపత్స, దంతనాళీకములను బా ♦ దాతములను
గేరినుగ్గాడిరొండొండ ♦ కెరలియుభయ, సైన్యరథికోత్తములు బాహు ♦ సారమునను.

మ. కరుల్లంగిట్టిని సాదివర్గములతో ♦ ఖండించియుగ్ర్యాక్షకూ
బరసూతధ్వజపాళితో రథికులన్ ♦ భంజించినానాయుధో
త్కరసన్నద్ధపదాతివర్గములవీఁ ♦ కంద్రుంచిరొక్కుమ్మడిం
దురగశ్రేణులనూఁకియాశ్వికవరుల్ ♦ దోర్గర్వమొప్పారఁగన్. ౭౪

సీ. ముసలశక్త్యష్టుల ♦ వెసరథంబులఁగిట్టి, పిండిపీచంబుగా ♦ విఱచువారు
కరవాలశూలము ♦ ద్గరకుఠారంబుల, వారణఘటలను ♦ వ్రచ్చువారు
ప్రాసతోమరకుంత ♦ పట్టిసశ్రేణులఁ, దురగసంఘాతమ్ముఁ ♦ దున్మువారు
చాపనిర్ముక్తార్ధ ♦ చంద్రనాళీకాంజ, లికవిపాఠతుర ♦ నికరములను
బఱపియిడియదియనకయే ♦ పోఁజూనైనఁ, జొచ్చిచెండాడిశూరులు ♦ పిచ్చలింప
బాహుబలదర్పములఁజాలఁ ♦ బరఁగువారు, రణమొనర్చిరియోధపీ ♦ రవ్రజంబు. ౨౫.

ఉ. ఒక్కఁడుపల్వురందొడరి ♦ యోర్చియునొచ్చియుఁబల్వురొక్కనిన్
మిక్కిలిసొంపఁబాతియును ♦ మేకొనినిల్చిసహాయవృత్తిచే
నక్కడనిక్కడందొలుత ♦ నందినకయ్యపువారుగుంపులై
పెక్కుతెఱంగులన్ దొడరి ♦ భీకరగర్జలఁబోరిరత్తఱిన్. ౨౬.

చ. కరముఁగరమ్ముతోఁ బెనచి ♦ గాఢరదక్షతిఁగుంభమౌక్తికో
త్కరములురాలఁదోమరని ♦ పాతములంబయిమూఁతుల్వర
స్వరమునుసొంచుచున్ ధరణిఁ ♦ బడ్డనువీడనిరోషవృత్తిచేఁ
గరులుపెనంగెఁదద్బలము ♦ గంబునదారుణవిక్రమంబునన్. ౨౭.

సీ. తనుసొవ్వనేయునా ♦ తనిఁగూడసొంచుచు, నిరువురుమూర్ఛల ♦ నొరఁగువారు
హయసారథులఁజంపు ♦ నతనినట్లనచేసి, కొంచకధరికులం ♦ ఘించువారు
దారుణాస్త్రహతిఁ ♦ దముమూర్ఛనొందింప, లేచియట్లనెవాని ♦ నేఁచువారు
ఒకరిచేనొక్కరు ♦ వికలాయుధత్వంబు, చెందినియుద్ధంబు ♦ చేయువారు
చెలులుబంధులుపగరచేఁ ♦ జిక్కువారి, కైపెనంగుచుమరణంబు ♦ గాంచువారు
నైబలద్వయరథికుల ♦ నల్పధైర్య, మెచ్చఁగాఁబోరిరమరులు ♦ పిచ్చలింప. ౨౮.

సీ. కరవాలహతులను ♦ గడికండలుగఁజేసి, రూపుమాపియుఁనతి ♦ క్రూరవృత్తి
డొంకెనవాట్లనా ♦ టోపంబుసడలంగ, సమయించియునుశక్తి ♦ సంహతులను
గుండెలుపగులంగ ♦ గ్రుచ్చియొత్తియుఁదోమ, రమ్ములువైచిబీ ♦ రమ్ముతెడల
గుండెలుపగులంగ ♦ గ్రుచ్చియొత్తియుఁదోమ, రమ్ములువైచిబీ ♦ రమ్ముతెడల
గెడపియుసబళంబు ♦ లెడనెడఁబరఁగించి, ధరఁబడఁజేసియుఁ ♦ దరతరంబు
కలనుటంపరలేసివ ♦ క్షఃకరోరు, కంఠముఖాఙ్గకమ్ములు ♦ త్కటముగాఁగఁ
ద్రుంచివైచియునాశ్వికుల్ ♦ రోషమగ్ను, లైచలంబునఁబోరిరి ♦ యందునిందు.

చ. గదగదశక్తిశక్తిపరిఘన్ బరి ♦ ఘంబునుగాఁగఁగైదువుల్
పొదువుచునొండుతోనొకట ♦ భూరికృశానుకణంబులొప్పఁగాఁ

జగలమెఱుంగులుప్పతిల ◆ సాంద్రశరాహతి నెత్తురొల్కఁగాఁ
దదవసరంబునన్వడిఁబ ◆ దాతులుపోరిరివిక్రమంబునన్. ౮౦.

సీ. కూలురథంబులు ◆ సోలుసారథులును, బోడియగుచక్రముల్ ◆ కెడయురథులు
వమ్మైనకేతువుల్ ◆ వ్రయ్యుశాకుంభముల్, సమసెడిజోదులు ◆ చచ్చుకరులు
తెగినమేల్వాగెలు ◆ పగిలినమోరలు, సొరఁగెడుసాదులు ◆ తొరఁగుహారులు
చిదురుపలాకొల్లు ◆ ఛిన్నంబులౌవ్రేళ్లు, నుగ్గైనకైదువుల్ ◆ వ్రగ్గుఘటలు
నయ్యుభయసైన్యంబులందుసా◆హసముమీఱ, యోధులొండొరులతోఁబోర◆నుగ్రభంగి
రౌద్రబీభత్ససాధ్వస ◆ రసములేక, మైశరీరంబుదాల్చిన ◆ యట్టులుండె. ౮౧.

మ. గురుచాపప్రవిముక్తదారుణశర ◆ క్రూరాహతిన్ ద్విట్చమూ
కరపాదోరుశిరఃకపోలకటిము ◆ ఖ్యాంగంబులింతింతలై
నురుమైపోవఁగఁజేయుచున్ భుజబలా ◆ నూనప్రభావంబుతోఁ
బరపెన్ సాత్యకితేరుచైద్యునిపయిన్ ◆ భ్రామ్యద్ఘనారావుఁడై. ౮౨.

లయగ్రాహి.

లాంగలఘనాహతుల ◆ నంగములువ్రీలిరిపు
పుంగవులుధాత్రిఁబడి ◆ త్రుంగమనలంబున్
సంగతముసేయుచున ◆ భంగురగతింగలిసి
సింగపుఁగడంకమెయి ◆ సంగరములోమా
తంగములఁగూల్చియుశ ◆ తాంగములరాల్చియుఁదు
రంగములవేల్చియుఁబ ◆ తంగుఁడనదీప్తిన్
బొంగుచునుమాగధుప ◆ యింగవిసెరేవతిభు
జంగుఁడతివీరుఁడస ◆ ముంగురియుమీఁకన్. ౮౩.

మ. శితనారాచపరంపరానిహతులన్ ◆ ఛిన్నంబులైశత్రుసం
తతులత్యంతభయంబుతోఁదొలఁగనా ◆ నాహేతిఘోరాహవో
ద్గతశౌర్యావిభవంబుచూపఱకువిం ◆ తల్ సేయఁగాసాళ్వపైఁ
గృతవర్మండుగడంగెయోదవచమూ ◆ క్షేమంకరారంభుఁడై. ౮౪.

శా. చక్రోద్యన్నినదంబుగర్జగతినా ◆ శస్త్రశ్రేణులంబర్వని
ర్వక్రోద్యన్మణిదీధితుల్ చదలశం ◆ పాస్తోమతంగాంచఁగా
విక్రాంతిన్ శరవృష్టిసంతతనివి ◆ ద్విడ్వహ్నిచల్లాఱఁగా
నక్రూరుండువిదూరుపైనడరెఁగ ◆ ల్పాంతాంబుదాటోపియై. ౮౫.

ఉ. భూరిధనుఃకలావిభవ ◆ భూషితదోఃపరిఘాంతరోద్యమ
ద్దారుణహేతిపాతములఁ ◆ దద్దయులావతిశత్రుసంఘముల్
ఘోరుణిఁ బ్రాలఁ బోఁ ద్రోకునిఁ ◆ డాఁకెఁ దదీయచమూపతుల్ వెఱం
గూరఁగ నుగ్రసేనుఁడున ◆ కుంఠితధైర్యవిలాసధుర్యుఁడై. ౮౬.

మ. మఱియుం జేయఁగలట్టియోధులు రిపు ◆ క్ష్మాపాలసైన్యంబుపైఁ
దఱుమన్ మాగధచైద్యముఖ్యులును ను ◆ ద్యద్రోషదీప్తాకృతిన్
శరజాలంబుల యాదవావలికి దో ◆ శ్చండత్వముం జూపుచున్
ధరముల్ కంపము నొందఁగా నడర ◆ ద్వంద్వంబయ్యె యుద్ధంబటన్. ౮౭.

క. కరియును గరియును రదం, బరదము వాజియును వాజి ◆ యత్తరయమునఁ గా
ల్వురుఁ గాల్వురు నొండొరుతోఁ, నరుసగఁ బోరాడుచుండు ◆ నా సమయమునన్. ౮౮.

ఉ. బంధులకెల్ల హర్షముగ ◆ బాహుబలంబున శత్రువాహినుల్
బంధురమంధరక్షుభిత ◆ వార్ధితెఱంగున సంచలించఁగా
గంధగజాశ్వసద్భటుని ◆ కాయములన్ బరిమార్చుచున్ జరా
సంధుఁడు దాఁకె నబ్బలుని ◆ జ్యాస్వననిస్వనదబ్జజాండుఁడై. ౮౯.

ఉ. తాఁకి శరాళిఁ బేరురము ◆ దాకఁగ నేయుచు సీరి కిట్లనున్
వీఁకఁ గడంగినాఁడె యెంట ◆ వీరునిఁ బోలె నటించెదేనినున్
నీకొలఁదే నెఱుంగ నెవ ◆ నీస్థలి నాలను గాచువానితో
నాకెటు సేయనౌను గద ◆ నంబటులైనను గీర్తిగల్గునే. ౯౦.

ఆ. గొల్లపల్లెలోనఁ ◆ గొన్నాళ్లు తిరుగాడు, చుండి పెరిఁగిపిదప ◆ సెంకనిఁ గొలిచి
బ్రతుకు నిన్ను గెల్వ ◆ పసయేమి కీర్తులు, నిండు నొక్కొ యొక్క ◆ నీచునోర్వ. ౯౧.

క. ఐనను గంసునిఁ జంపుట, చేనాలోమందుచున్న ◆ చిరసంచితరో
షానలము నిన్ను ద్రుంచినఁ, గానియిఁక శమంబు పొంద ◆ దనవినిహాలియున్. ౯౨.

శా. ఊర్జల్ పనిలేదు మాగధత్వదీ ◆ యోశత్వమున్ గోపతా
ధారం బైనమదీయవృత్తమును యు ◆ ద్ధక్షోణిలో భూపతుల్
తారీక్షించెద రంచు లాంగలహతిన్ ◆ దత్కేతుయంత్రాశ్వసం
హారంబున్ సమకొల్పి యేచె నుగ్రుం ◆ బత్యంతచూర్ణంబుగన్. ౯౩.

సీ. విరథుఁడై జరాసంధుఁడు ◆ ర్వికిని దాఁటి, హసితగిరిసారమగుచుగ ◆ త్నాభిరామ
కనకపట్టయుతంబగు ◆ గదయమర్చి, పేర్చియార్చెను రిపుకోటి ◆ పిచ్చలింప. ౯౪.

క. హలధరుఁడుఁ దాను నొక్కటఁ, బలుగదఁ జేఁబూని రిపులు ♦ పల్లటిలంగా
నలువొప్ప నార్చి మాగధుఁ, గలన న్మార్కొనియె బాహు ♦ గర్వంబలరన్. ౯౫.

వ. ఇట్లర్కప్రతాపు లగు నయ్యిరువురు గాండ్రోరులం దార్కొని పేర్కొని నకడంకఁ జిత్రంబు లగు గదాసారణంబులం గ్రమ్ము రత్నప్రభాసందోహంబులు చండబాహుదండమండితకేయూరమణిగణాగణితవిభావిభాసమానంబు లగుచు నభోభాగంబునం బర్వి సుర్విషహం బగు నింద్రచాపంబు ననుకరింప నితరేతరఘట్టనంబులం బొడము పావకశిఖాకలాపంబులం గదలు విలయసమయసూచకమహోల్కానుగంబు ననుసరింపఁ బరావృత్తంబును వృత్తంబును నుపరిప్లవంబును ననుప్లవంబును దిర్యక్ప్రసరణంబును మొద లగు గతివిశేషంబుల మెఱయుచు నుండోరులయంతరంబులు వేచుచు నాలీఢంబును బ్రత్యాలీఢంబును నను స్థానవిశేషంబులం జెంది పరస్పరంబును దేమల్పం జాలక జవాతిశయంబునఁ బూర్వభాగంబునం దోఁచి పశ్చాద్దేశంబున నుద్భవించి దక్షిణపార్శ్వంబునం బొడసూపి యుత్తరప్రదేశం గనుపట్టి కరిణీనిమిత్తంబు దంతమ్ములం గ్రుమ్ములాడు మత్తమాతంగంబుల తెఱంగున ధేనువునకై తీక్ష్ణమ్ము లగు శృంగమ్ములం బొమ్ములాడు వృషభంబులకైవడి నాహారమాంసంబునకుఁ గోఱల సమరంబు సల్పు క్రోల్పులుల చందంబున నేకగుహానివాసజనితామర్షంబుల నఖంబులం జిమ్ములాడు పంచాస్యంబుల భంగిఁ బెనంగు నెడ జరాసంధుండు బలదేవుని దాఁపటం బెట్టి వలపటం జుట్టుకొని వచ్చుచు విచిత్రంబు లగు సారణమ్ముల మెఱుంగు లుప్పతిల్ల గద నూఁచి వేయు నవసరంబున హలాయుధుండును దోడన భ్రమరివాలం దిరిగి విపక్షుని గద నిజగదాఘాతంబునఁ బైకి నుబుక నడచి తిరుగ నతండు సవరించుసంమునఁ బార్శ్వభాగంబున వ్రేసిన వాఁడును బత్తెలపునం దప్పించుకొని ప్రలంబమర్దనుని ఫాలభాగంబు బెట్టడిచిన నతండును వామనీకృతగాత్రుం డగుచుఁ దదీయప్రహారంబు నిష్ఫలంబు గావించి సింహనాదంబు సేసిన మాగధుండును రోషభీషణాకారుం డగుచు నిర్వికృతప్రహారం బగు నిజగదాదండంబు పుడమిం బడకుండ మగుడ సవరించి నీలాంబరునకుం ద్రోవ యీక పదియడుగులకొలంది వెనుకకు లంఘించి నిలిచినం దోడనె బలుండును గుప్పించి పరిపంథిగద నిజగదతోడం బెనచి ముందరికిం దిగిచిన నతండు వసుధాతలంబు చిక్కం ద్రొక్కి పెట్టిన దస్త్రై తీయక తాను నట్లన తిగిచి యిద్దఱు మెండోరులఁ దేమల్పం జాలక యితరేతరసమాకృష్యమాణశుండాదండంబు లగు శుండాలంబుల చందంబున నుండు నవసరంబునఁ బ్రతిపక్షునిగదతోడం బెనచి యున్న నిజగదా

దండంబు పెనఁకువం దప్పించి మాధవాగ్రజుండు జరాసంధునిఁ దలంబు వ్రేసిన యుజ్జ్వలితప్రవ్రేటున మహాసమీరణకంపితం బగు మహీరుహంబుచందంబున సంచలించుచు ధైర్యం బవలంబించి నిజగదాదండంబున ముష్టికాంతకునిదక్షిణాంస ప్రదేశంబుం బెట్టు మోఁదినఁ దద్గదాఘాతంబునం బెట్టువడినకరంబ ననుండి పడిన గద పరవీరునకుం దోఁప కుండ మగుడ సవరించి మించినరోషాతిరేకంబునం బోవ విచిత్రంబు లగుగదాపరిభ్రమణంబుల జరాసంధునికనుంగవ మిఱుమిట్లు గొన ఫాలంబును గపోలప్రదేశంబును నంసంబులును హనుభాగంబులును బక్షంబులును బార్శ్వదేశంబులును బలుప్రేటుల నొప్పించుట నశనిపాతంబులం జలితం బగుకులాచలంబుచందంబున నతండు పుడమిం బడి మూర్ఛిల్లుటయు రౌహిణేయుండును మహామేఘంబుచందంబున గర్జిల్లుచు మాగధవాహినీసముదయంబులం దఱిమి జయంబునం బొదలి నిలిచె నంత. ౯౬.

సీ. దంతవక్త్రుండును ♦ జింతానుకుండును, బోరఁ గైకేయుండు ♦ భూరిశక్తి
నయ్యాదవుని నొంప ♦ నతఁడు భల్లంబుల, దంతవక్త్రుని కేతు ♦ దండచాప
ములఁ ద్రుంచి నారాచ ♦ ములను మర్మంబులు, నొవ్వ నేసినవాఁడు ♦ క్రొవ్వు చెడక
బలుగద వైచినఁ ♦ బ్రదరముల్ నిగుడించి, దాని ఖండించియు ♦ దండవృత్తిఁ
జేకితానుండు శాత్రవు ♦ నీక చెడఁగ, సారథినిఁ ద్రుంచ నశ్వముల్ ♦ సంచలించి
చైద్యరథ మీడ్చుకొంచును ♦ సమరభూమి, వెడలిచనె వృష్ణివీరులు ♦ కడఁగి నవ్వ.

సీ. కృతవర్మ సాళ్వుని ♦ శితశరంబుల నొంప, వాఁడును భోజేశు ♦ వాఁడియంప
వెల్లువ చేయుంప ♦ వివరంబుఁ బొందక, కృతవర్మ శాత్రవు ♦ నక్రియమున
మర్మాస్థిబంధముల్ ♦ వర్మంబును గరాళిఁ, ద్రుంచి పేరురమునఁ ♦ దోడన విశి
ఖమ్ములు పరఁగించి ♦ కడురయంబునఁ జక్ర, రక్షకుల వధించి ♦ రయముతోడఁ
జాపకేతనసూతులఁ ♦ జక్కుచేసి, రథ్యములమీఁదఁ గ్రూరత ♦ రశ్మిలేయ
విహ్వలుం డైనసాళ్వుతో ♦ వేగరథము, వీటిదెసకు ద్రోచె నశ్వముల్ ♦ బెగడుచెంది.

లయగ్రాహి. ధారుణి వడంకఁగని ♦ ష్ఠూరుఁడరిసేనపయి
బోరున నుదాఁకఁగని ♦ చేసుచును దాన
క్రూరుఁ డనివార్యగతి ♦ దారుణశరాహతుల
వైరిమద మెల్లఁ జెడఁ ♦ బౌరుషము చూపన్
దేరు నుతురంగములు ♦ సారిమతి తూలినను
జేరువ వసించు తెర ♦ నారి పును నన్గం

శీరసముతోఁ గొనుచు ♦ రారిపుఁడుద్రుంచియువి
ఘోరమగుభల్లహతి ♦ గౌరవముగాంచెన్. ౯౯.

చ. నిరుపమశక్తిఁ బాంద్రకుఁడ ♦ నేకశరంబులనుగ్రసేనునిన్
దరమిడి నొంచుచోనతఁడు ♦ దారుణకోపముతోడసూతునిన్
దురగములన్ వధించిబలు ♦ తూపులు పేరురమూఁద నేసినన్
వెరపున నోడి పాఱెయను ♦ వీరులు సంతసమందిచూడఁగన్. ౧౦౦.

క. సాత్యకియత్తఱిసమరా, ధ్రత్యమ్మునివితతబాహు ♦ దర్పముసుభట
స్తుత్యమ్ముగమధ్యాహ్నా, దిత్యునిక్రియ మెఱసి సాత్వ ♦ తేయునిఁదాఁకెన్. ౧౦౧.

క. శిశుపాలుండునుగ్రోధవి, వశుఁడై తనరథము వృష్ణి ♦ వర్యునిమ్రోలన్
విశదగతినిలిపియార్చుచు, దశదిశలద్రువంగఁజాప ♦ ధరుఁడై యనియెన్. ౧౦౨.

ఉ. నిక్కముబంటువో తెనిటు ♦ నిన్నునుసీకులమీవెఱుంగనే
పక్కనఁజూచువారలును ♦ బాంధవులున్నగునట్టులయ్యయో
యొక్కరికిచ్చినట్టివిక ♦ చోత్పలలోచన బట్టినంత నే
దక్కెనె పిఱికినన్న విని ♦ ధైర్యఘనుండగు వృష్ణివర్యుఁడున్. ౧౦౩.

క. అక్కటనిచాత్మకనీ, వెక్కడభోజేంద్రతనయ ♦ యెక్కడతగునే
నక్కకుమృగేంద్రసుందరి, యిక్కొవరమెల్లనిపుడ ♦ యేఁగ్రక్కింతున్. ౧౦౪.

సీ. అనితనబలువింట ♦ సునిశితాశుగములు, నూరుసంధించియా ♦ శూరవరుఁడు
శిరమున నురమునఁ ♦ జేతులమూఁపుల, నలికమ్ములందును ♦ గళమునందు
గండభాగమ్ములఁ ♦ గటమరలందును, బరియసిఁజొనుపన ♦ ప్పగతుఁడార్చి
యన్నిశాణములఁదా ♦ నట్లనెయొనరింప, నలిగియెంతయునుస ♦ త్యకసుతుండు
వాఁడిబలుకోలనొక్కట ♦ వానిరథము, కేతువిలఁగూల నేసినఁ ♦ గినిసియతఁడు
భల్లమొక్కంటనాతని ♦ విల్లుదునిమి, ధరణియద్రువంగసింహనా ♦ దంబుచేసి.

ఉ. వేఱొకవిల్లుగేలఁగొని ♦ వృష్ణికులోద్వహుఁడుగ్రలీలన
వైరిచలింపఁదీక్ష్ణశర ♦ వర్గమనర్గళభంగిఁజేయనా
ఘోరమనాగ్రగణ్యుఁడుడి ♦ వోవనిబంటుతనంబుపెంపునన్
దారుణబాణవర్షమునఁ ♦ దద్దయు నొంచెయదుప్రవీరునిన్. ౧౦౫.

గీ. దానమిగులంగనలిగియా ♦ దవవిభుండు, సప్తఘంటనినాదభీ ♦ [illegible]ణతనొప్పు
కుంతమొక్కటివేఁబూని ♦ పంతమడర, నేడ్చిశిశుపాలునెదఁదూఱ ♦ నేసకమెసఁగ.

క. ఆయుశరమ్ములఁ జైద్య, ఘోరమణిఁ డుదానినడుమ ♦ ఖండించియొడల్
దూఱఁగఁ బదిశరములయను, వీరుని నొప్పించియార్చె ♦ విశ్రుతపంగన్. ౧౦౯.

గీ. పటలు వెతికినఁ గినుకనె ♦ సంగు మేటి, సింగమన సాత్యకివిరోధి ♦ భంగపఱుప
నెమ్మదిఁ దలంచియొక్కభ ♦ ల్లమ్మువింట, నపుడుసంధించియమంట ♦ లడర నేసె.

చ. అది యువిరోధియూధభయ ♦ దాకృతిమైఁ జని చేదిభూవిభుం
డదరక యేయుసాయకము ♦ లన్నియుఁ గీటునఁ బుచ్చిమిణ్గురుల్
చదలునఁ బర్వ నాతనిభు ♦ జద్వయమధ్యము గాఁడి దుస్సిఘో
రదశకుఁ బాలు చేసినధ ♦ రంబడె నాతఁడు మూర్ఛచున్నచున్. ౧౧౦.

వ. ఇవ్విధంబున నమ్మహావీరుండు మూర్ఛిల్లి నేలఁ ద్రెళ్లినం జూచి తత్సైనికులు హాహాకారంబులు సేసి రట్టియెడ వాని సారథి రథంబు నవరోహించి మై మఱచియును గించిత్తును మొగంబునం దెలివి దప్పక యెప్పటట్లన కలకల నవ్వెడువిధమ్మున నున్న యన్నరవరునిఁ గౌగిటం బొదివి గ్రుచ్చి యెత్తి యెప్పటియట్ల స్యందనంబున నిడుకొని సంగ్రామరంగంబునకుం దొలంగం గొనిపోయె. సత్యకతనూభవుండునుం గెలుపు గొనినయాటోపంబున రోదసీకుహరంబు భేదిల్ల సింహనాదంబు గావించుచు బలు దెరంగులతూర్యస్వనంబులు చెలంగ నిజభటానీకమ్ములనిబిడకోలాహలమ్ములు నింగి బగులఁ దన్న నన్న యగుబలభద్రుం డున్నచాయకు నడచి యతని మన్ననం బడసి సకలసైన్యంబుతోడ నుత్సాహదోహలుం డై యున్న సమయంబున. ౧౧౧.

గీ. పసిఁడినీఁటిద్రాత ♦ పనిమించుహొంబట్టు, హరువు తెరఁ బొసంగు ♦ నందలమున
భోజకన్యనునిచి ♦ పురమునకనిచియా, శౌరిసమరభూమిఁ ♦ జేరవచ్చె. ౧౧౨.

క. వచ్చి బలరాముజయమున్, మెచ్చుచు సాత్యకినిఁ గాంచి ♦ మిగులం గూర్మిన్
గ్రుచ్చి కవుంగిటఁ బొమవుచు, నచ్చక్రధరుండు వారి ♦ నలరించెఁ గడున్. ౧౧౩.

క. ఆలోనరుక్మియునుశిశు, పాలజరాసంధులట్లు ♦ బవరములోనన్
బేలుపడంగనుఁ గొనియు, ద్వేలక్రోధుండయి సమర ♦ ధీరత దోఁపన్. ౧౧౪.

గీ. నడచి మురవైరియొక్కడె ♦ క్కడనటంచు, నాత్మభటమంత్రిజనముల ♦ నడిగికొంచు
రభసమునఁ దాఁకుట యునప్పు ♦ డుభయసైన్య, ములును దారసమయ్యె భూభువనమడర

క. తేరులుఁ దేరులు నొక్కటి, వారణములు వారణములు ♦ వాజులు వాజుల్
వీరులు వీరులుఁ దలపడి, పోరఁగ నద్భుతరసంబు ♦ పొంగె న్మిగులన్. ౧౧౬.

సీ. ఒండొంటితోఁ దాఁకు ♦ నుద్ధతిబ్రద్ధలై, పగులు వేదండకుం ♦ భములతోడఁ
గొమ్ముకత్తులఁ బిట్టు ♦ గ్రుమ్ములాడెడు వీఁకఁ, జెక్కలౌ నెమ్మేని ♦ సిరలతోడ

బల్లెంపుఁబోటుల ♦ జల్లెడకంతల, ట్లమరిననిడుదతొం ♦ డములతోడ
నీటెబల్పోటుల ♦ నెగడొందునెత్తురుల్, దఱుగకకురియుసా ♦ నములతోడ
రథికకార్ముకనిస్సృక్త ♦ పృథులబాణ, వర్షనీరంధ్రమగ్గు ♦ ర్వారరుధిర
పూరములతోడనింతేని ♦ బీరువోక, భటులుగొనియాడమాతంగ ♦ ఘటలుపోరె.

క. ఏమనఁగవచ్చుఁదాదృశ, సామజసంగ్రామమునను ♦ జాల్కొనురుధిరో
ద్దామప్రవాహములలో, వేమఱుఁదేలెన్శతాంగ ♦ విపులప్లవముల్. ౧౧౫.

ఉ. ఘోటకముల్ కరేంద్రముల ♦ కొమ్ములకై యెగఁబ్రాకిపాదిచే
యీటెలపోటులన్దనువు ♦ లెల్లకడంచునియంగమాపుతుల్
ల్మాటికిఁగూలునట్టులుగ ♦ లావునుజేవయుఁజూపఁజూపఱుల్
నూటికొకండెవచ్చుపలు ♦ నోళ్లనుతించిరిమించివేడుకన్. ౧౧౬.

సీ. అరదంబులరదంబు ♦ లడరనడ్డముదాఁకి, కుంజరమ్ములు నేలఁ ♦ గూల్చునెడలఁ
గరులుఁగరుల్ దాఁకఁ ♦ గడఁగిబల్ తేజులు, నూరారువెడఁదాఁకి ♦ బోరునెడలఁ
దేజులుఁదేజులే ♦ తీర్చిపోరఁగఁదాఁకి, వడిఁగుంతములభటుల్ ♦ ద్రచ్చునెడలు
భటులుభటుల్ పోరఁ ♦ బటురథాంగతురంగ,గజములుక్రందుగాఁ ♦ గవియునెడలఁ
గలిగిసమరాంగణమ్ముర ♦ క్తప్రవాహ, కేళికాలోలబేతాళ ♦ బాలికావి
హారరమణీయమయిసునా ♦ శీరముఖసు, పర్వులకుఁజూడలోచన ♦ పర్వమయ్యె.

వ. అట్టియెడ నవ్విదర్భరాజనందనుండు రెండవఖండపరశునిమాడ్కిఁ బ్రళయకాలంబునం దోఁచునంతకునిపోలికఁ బౌలస్త్యమూలబలసంహారంబునకుంగడంగు రఘుపుంగవునితెఱంగున మహార్ణవంబుఁజొచ్చి కలంచి యాడెడుతిమింగిలంబుచందంబున భండనక్రియావిజృంభణంబు నెరపుచు వేదండతండంబులబృంహితధ్వనులును ఘంటానినాదంబులును శతాంగసంఘంబులనేమిస్వనంబును గేతనకింకిణీసంకులక్వణనంబులును రథికవరులవిజయశంఖధ్వానంబులును ధనుర్గుణారావంబులును తురంగమంబులహేషాఘోషంబులు ఖురవిఘట్టనసముద్భూతకఠోరనిర్హ్రాదంబులును వీరభటులచటులతరభుజాస్ఫాలనజనితనిర్ఘోషంబులును హాలాహలసన్నిభంబు లగు కోలాహలంబులు నెక్కుమ్మడింగడంగ నిఖిలదిక్కులఁ దనరథంబుఁబరపి కొఱవిఁద్రిప్పినతెఱంగునఁ బరిభ్రమింపుచుఁ దూర్పునం దోఁచి పడమట నురవణింపుచు నుత్తరంబునఁ దోఁచి దక్షిణంబున నక్షీణపరాక్రమంబు మెఱయింపుచుమహాతాళసన్నిభంబగుధనువు సారింపుచు భల్లార్ధచంద్ర నారాచక్షురప్రకంకపత్త్రప్రముఖంబు లగుశిలీముఖంబులు పుంఖానుపుంఖంబులుగా నిగుడ్చుచు నగ్గలికమీఱ విడివడినదిగ్గజంబు

చందంబునఁ బెంపు దీపింప సాత్యకిప్రముఖయదుకుమారుల మిగుల నొప్పించి నేల కుం గోలకుం దెచ్చినఁ గని బలంబులు చెదరి బెదరి నలుగడలఁ బాఱుచుండుటయుంగనుంగొని యప్పుండరీకాక్షుండు మందస్మితంబు వదనారవిందంబునం గందళింపఁ బాంచజన్యం బు పూరించి యెల్లవారల నుల్లసితకుతూహలంబున మగలునట్లు గావింపుచు సారథి యగుదారకుం గనుంగొని యిట్లనియె. ౧౨౧.

చ. అదెకనుఁగొంటె భోజతన ♦ యాగ్రజు తేరుసితాశ్వయుక్తమై
విదితపతాకమై సమర ♦ వీధి వెలింగెడువానిఁ దాఁకి దు
ర్మదమడగింపఁ గావలయు ♦ రథ్యములన్ వడిమీఱఁ బోవని
మ్ముదితమదీయబాహుయుగ ♦ ఖోగ్రతవేల్పులు మెచ్చఁజూ పెదన్. ౧౨౨.

ఉ. ఈతఁడు నన్నొకించుకయు ♦ నెంచఁడు నిక్కము బంటువోలె దు
ర్నీతిపరుండు గాఁగ భగి ♦ నీహరణస్ఫుటరోషదారుణా
న్వీతమనస్కుఁడై మిగుల ♦ నిచ్చట వచ్చుచునున్నవాఁడు నా
చేతులలావుఁ జూడు మిఁకఁ ♦ జిక్కులఁ బెట్టెద వీని దారుకా. ౧౨౩.

క. అనుటయు నుదారుకుండ, ట్లనతనరథముఁ గరయంబ ♦ లరభోజన్యపా
లునితనయు నెదుట నిలుపఁగ, వనజాక్షుండు నెట్ట ♦ వానెఱుడు చూడ్కిన్. ౧౨౪.

గీ. రుక్మిఁ గనుఁగొని తనముకా ♦ ర్ముకమునందు, తూపులొకనూఱు నిన్నూఱుఁ దొడిగి యేయ
నావిదర్భేంద్రతనయుండు ♦ నన్ని శరము, లన్ని శరముల వారించి ♦ యాగ్రహమున.

క. మూడు శరమ్ములు కృష్ణుని, పోఁడిమి సెడ నేసి కినుక ♦ పొంగఁగఁ గడిమిన్
వాఁడిబలుతూపులొక్కట, నేడింటను మఱియు నేసె ♦ నీశులు మెచ్చన్. ౧౨౬.

గీ. అంతఁ బోకవిదర్భభూ ♦ కాంతసుతుఁడు, మేటికరలాఘవంబున ♦ మెఱసి మిగుల
చిత్రశరములనాతనిఁ ♦ జిక్కుపఱచి, యనియెదరహాసభాసురా ♦ ననము తోడ. ౧౨౭.

ఉ. గొల్లలు నీవు మెందుకొని ♦ కోడిగపున్ వగలుల్లసిల్లఁ బ్రే
పల్లెలలోన వెన్నలును ♦ బాలును దొంగిలి తిన్నయట్లయో
బల్లిదులైన రాసుతుల ♦ బల్మియెఱుంగక యిట్టులెన్ని నా
చెల్లెలి కాస సేసితివి ♦ సీయనివవ్వరె నిన్ను భూజనుల్. ౧౨౮.

చ. తెలియవు గాక రుక్మిసము ♦ దీర్ణపరాక్రమలీలనీవ కా
దలహరుఁడైన నిల్వఁగలఁ ♦ డావికటించి యిఁకేల కేల నే
విలుధరియించి నిల్తునఁట ♦ వేలుపులెంద ఱుగూడి గ్యైనమా
లలనగ్రహించి పోవఁగఁద ♦ లంచెనిజంబలశూలి కైనియున్. ౧౨౯.

క. ప్రాణమ్మునీకు వలసిన, నేణాక్షినిమగుడఁ దెచ్చి ♦ యిమ్ముని లింప
స్త్రైణంబు నీకు వలసిన, నేణాక్షినిమగుడఁ దెచ్చి ♦ యీకు ముకుందా. ౧౩౦.

చ. కులమున నో గుణమ్ముల నొ ♦ కోరను సంపఁదనర్చుకల్మినో
బలిమి నొ రూపసంపద నొ ♦ భవ్యవిభాసముదీర్ణవృత్తినో
తెలియవు గాక మామదవ ♦ తీమణి కేమిటఁ బోలు దీవు నీ
కలవడు నెట్టులా గుణము ♦ లంబుజలోచన నీకు నబ్బునే. ౧౩౧.

చ. అనవిని శౌరి వీనిద్దుర ♦ హంకృతిమానిచికొనియుత్తరం
బనువుగ నీయ రాదనుచు ♦ హస్తమునం గలదివ్యకార్ముకం
బునఁ గడువాఁడి తూపులను ♦ బూన్చి రయంబున నేయ వాని పైఁ
గనకతనుత్రమంతయును ♦ కౌవకలయ్యె మహాద్భుతంబుగన్. ౧౩౨.

క. హరిశరముల నాతని పై, మఱుఁవప్పుడు దెగుట నడుమ ♦ మఱి వేఱొక పై
మఱువుం గ్రమ్మఱఁ దొడువుట, యెఱుఁగం బడదయ్యె జనుల ♦ కెవ్వారలకున్. ౧౩౩.

చ. బరవస మొప్ప భోజనర ♦ పాలతనూజుఁడు చిత్రసాయక
స్ఫురణము నన్మురారి నల ♦ సూతునిఁ దద్రథఘోటకమ్ములన్
విరవిరఁ బోవ నేసుటయు ♦ నీరజనేత్రుఁడు పిన్ననవ్వుతో
మెఱయుచు నాల్గుతూపులున ♦ మిజ్జయసిద్ధికి వింటఁ గూర్చుచున్. ౧౩౪.

క. సురలచ్చెరువునఁ జూడన్, నరనాథుని మీఁద నేసి ♦ ననునవి సూతుం
దురగములఁ జంపె రుక్మిన్, విరథుం గావించె నతఁడు ♦ నిలిచెం బుడమిన్. ౧౩౫.

చ. పలుకయు వాలుఁ గేలఁ గొని ♦ బాహుబలంబడరంగ సింగముం
బలెనలరుక్మి చెంగునన ♦ భంగురలీలఁ జెలంగు రోసమ
గ్గలముగ శౌరి తేరికిని ♦ గ్రక్కున దాఁటిన నజ్జనార్దనుం
డలుక చెలంగ నందకము ♦ హస్తమునం గొని వాని డాయుచున్. ౧౩౬.

గీ. పరుని కేలనున్న ♦ పలుకయు వాలును, జిద్రుపలగుచు ధరణిఁ ♦ జెదరన ఱకి
వానిశిరముఁ ద్రుంపఁ ♦ బూని యురుక్మిణిఁ, దలచి చంపకుడిగె ♦ దైత్యవైరి. ౧౩౭.

క. తోడబడి చంపఁగ రాదని, యుడిగి మురారాతి వింట ♦ నొప్పెడువకార్వం
జెడ కేలు గట్టి చంపన్, జడియకు జడియకు మటంచు ♦ సరసోక్తులతోన్. ౧౩౮.

క. నీవఱచిన యఱపులు మఱి, నీవే యెఱుఁగుదువు తెలుప ♦ నీతో డుసుమీ
బావా యని తలగడ్డము, రేవులు వాఱంగ వడిగొ ♦ రగివిడిపించెన్. ౧౩౯.

క. కురిసెం బువ్వులవానలు, మెరసెం దివి నెల్లెడ దూర్య ◆ నిబిడస్వనముల్
దొరసెన్ వంది స్తవములు, విరిసెన్ మునిమానసార ◆ విందము లంతన్. ౧౪౦.

గీ. ఇట్లు జయలక్ష్మిఁ గైకొని ◆ కృష్ణుఁ డప్పు, డన్న బలరాముఁ డెంతయు ◆ నాదరింప
సాత్యకిసమగ్రశక్తిమై ◆ సాఁగి మొక్క, నలవు బలిమియు మెఱయు సై◆న్యములు గొలువ

క. పూరించెఁ బాంచజన్యము, వైరించిన్ మిగులఁ దనిపి ◆ వైరము డిపియున్
భైరవ భేరీరవములు, బోరుకలఁగఁ దనదు సైన్య ◆ ములనడిపించెన్. ౧౪౨.

వ. అంతనక్కడ. ౧౪౩.

క. చావునకుఁ దప్పిమగుడం, జీవితులై నట్టిమగధ ◆ శిశుపాలనృపుల్
త్రోవజతఁ గూడి చనిరిని, జావాసమ్ములకు నాన ◆ నానతముఖులై. ౧౪౪.

క. అలరుక్మి రుక్మవసనుఁడు, తలయునుమూపియును గొర్గి ◆ తనువిడుచుటకున్
విలపించుచు నేవగను, గ్గెలుతున్ శౌరిననియందె ◆ నెలకొనియుండెన్. ౧౪౫.

క. అద్దనుజదమనుఁ డంతట, నుద్దవిడిన్ నడచి నడచి ◆ యుత్సాహముతో
నద్దుంపుబిల్లకై వడిఁ, బొద్దొకబారెంటనున్న ◆ పోలికఁ దోఁచెన్. ౧౪౬.

మ. బలదేవున్ గని మీఱు సాత్యకియుఁ శుం ◆ భన్మత్తమాతంగపు
ష్కలగంధర్వశతాంగవీరభటసం ◆ ఘాతంబుతో నొప్పనీ
విలసత్సైన్యము భక్తిమైఁ గొలువఁగా ◆ విచ్చేసి తద్ద్వారకా
నిలయం బెల్లనలంకరింపుఁడు శుభా ◆ న్వితక్రియా చాతురిన్. ౧౪౭.

క. ఈవేళకు రైవతక, గ్రావంబున నిల్చి రేప ◆ కడనరుదెంతున్
నావిని యట్లన కాకని, రేవతిరమణుండు చనిపు ◆ రిన్ నివసించెన్. ౧౪౮.

క. అనుటయు నభిమన్యుసుతుం, డనఘాత్మక భోజకన్య ◆ హరిపరిణయమై
తనిపిన కథయాద్యంతము, విన వేడుక యయ్యెఁ దెలుప ◆ వేయని యడుగన్. ౧౪౯.

శా. శ్రీవత్సాంకితవక్షయాదవపురీ ◆ సింహాసనాధ్యక్షుల
క్ష్మీవరిష్ఠకటాక్షరాత్రించరకుం ◆ భిద్రావాంతహార్యక్షనా
నావాచంయమిలక్షభక్తజనతా ◆ నందక్రియాదక్షరా
జీవశ్రీకలితాక్షఘోరికరుణా ◆ సిక్తస్ఫురద్వీక్షణా. ౧౫౦.

క. కృష్ణావ్యసనవికర్శన, తృష్ణాసంతానదంతు ◆ రితహృత్కమలా
కృష్ణాహిసమభుజాయుగ, కృష్ణాహ్వయమోచితప్ర ◆ కృష్ణాఘఘనా. ౧౫౧.

ఉపజాతి. దానవ్రపాలాగమనవిలోలా ◆ తతభుజకలితసుదర్శనలీలా
ఆనతకోలాహలపరిశీలా ◆ యతపదకటకమహోదవఖేలా

భానుసమానాభరణవితానా ♦ పరమదమథనప్రకటోద్యానా
దీననిధానాధికరుచినిచయా ♦ ధీనఖగేనాదివిజవిధానా. ౧౫౭.

గద్యము.

ఇది శ్రీమన్మదనగోపాలశాశ్వతకటాక్షవీక్షణావాప్తచతురసాహితీవైభవ
వక్రపామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల మా
ర్గణవిశ్రాణితమహాఫలకోవిదనుతభాగధేయ కోటీశ్వర
నామధేయ ప్రణీతంబైన భోజకన్యాపరిణయం
బను మహాప్రబంధంబునందు

చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

క. శ్రీవసుదేవమహాన్వయ, పావననిజచరణచిహ్న ♦ పరిశోభితబృం
దావనసఫలీకృతపద, సేవకకరుణావిశాల ♦ శ్రీగోపాలా. ౧.

వ. అవధరింపుము పరీక్షిన్నృపాలునకు శుకమహాయోగి యిట్లనియె. అట్లు గోపాలదేవుండు కామపాలు వెంబడి నిజసైన్యంబుల ద్వారకాపురంబునకుఁ బనిచి తనుపాంతంబునం దనరురైవతకధరాధరసమీపోద్యానానవద్యనిర్ఝరతటంబునం గనుపట్టు పున్నాగకాననంబున నివసితస్కందావారుం డగుచుఁ బచ్చనూరెపుటంపుఁబటకుటీరంబునఁ గతిపయపరిజనంబులు గొల్వఁ జైద్యమాగధభోజనందనులపరాభవంబును దమవిజయంబులును బహుప్రకారంబుల యదుకుమారులు వేర్వేఱఁ గీర్తింప నిష్టాలాపంబులఁ బ్రవర్తిల్లుచున్న సమయంబున. ౨.

చ. మనుజతనున్నతావకను ♦ మారిమనోరథమెల్లసార్థమై
తనరెడునట్లు బాహుబల ♦ దర్పమెలర్పఁగఁ గంసవైరిదు
ర్జనులఁ దృణీకరించినవ ♦ శంవదగానునరించెనంచుఁ దో
యనిధికిఁ దెల్పనోయనఁగ ♦ నబ్జహితుండు ప్రతీచికిం జనెన్. ౩.

మ. స్వకవిద్యోతవసువ్రజంబడరస ♦ ర్వంబున్ బరక్షోణిభృ
న్నికటోద్యత్కటకంబుఁ జెందియుఘనా ♦ నీకానురాగాదియై
సకలోర్వీజనసేవ్యుఁడయ్యెనినుఁడెం ♦ చన్ భూరితేజుండు శ
త్రుకులాంతస్థితుఁడయ్యుఁ బూజ్యుఁడెకదా ♦ రూపింప నెవ్వారికిన్. ౪.

చ. రమణుఁడతత్త్వరాప్తివన ♦ రాశినివేగము చెంద నేగు
సమముగ నేగలేకవెను ♦ చక్కినిఁ జిక్కుచుఁ జాయ, వచ్చుమా
ర్గమునకుఁ జుట్టిరానభిము ♦ ఖంబుగఁ బోయెదనన్న మాడ్కిఁ బ
శ్చిమదెసమానితూర్పునకుఁ ♦ జేరెనుదంచితదీర్ఘరూపతన్. ౫.

చ. అలవనమాలిరూపమున ♦ నంబుజమిత్రుఁడు తాను బశ్చిమా
చలమున నిల్వఁ దత్కులము ♦ సాములు చాలఁ దదీయభాగ్యపు
ష్కలతకుసంతసిల్లిపొడ ♦ గానఁగఁ దెచ్చినహాటకాంబర
మ్ములకరణిన్ నగాగ్రములఁ ♦ బొల్చె జరత్కిరణప్రకాండముల్. ౬.

మ. అతిసంధ్యారుణితాంబరోల్లసదుదా ♦ రాద్ధీశదిక్కామినీ
గతుఁడైయేగెఁద్రయీతనుండునిజప ♦ క్షస్థద్విజవ్రాతముల్
వెతచెందంగనుదేజముందొఱఁగియు ♦ ద్వేలానుబంధంబుతో
డుతపాతిత్యముగాంచెసత్పథముపాం ♦ థుల్ మానియంతంతకున్. ౭.

మ. *అరిస్త్రీవ్యూఢగుప్రాణభర్తసమయా ♦ యత్తుండుగానన్బ్రకా
శరమల్పొఁబరవాహినీపతిభజిం ♦ చన్ జూచిపత్త్రస్రవ
ద్గురుమాధ్వీకరసాశ్రుపూరయగుచున్ ♦ దోడ్తోవికాసత్వమున్
దొరఁగెన్ బద్మినిసారసాస్యవిగళ ♦ ద్రోలంబనిశ్వాసయై. ౮.

గీ. కరములాకవేయుగలిగియుఁ ♦ దరణిదైవ
వశతమున్నీటమునిఁగిన ♦ వార్తశకుని
వితతిదెలుపంగఁబద్మినుల్ ♦ విని మొగమ్ము
ముడిచెనననీటఁగలపద్మ ♦ ములుముడింగె. ౯.

మ. కరుణన్ బ్రోచినమిత్రుఁడేగెనుగళం ♦ కంబూను చెల్లప్పుడున్
గురువిద్వేషినిశాచరుండనుచులో ♦ కుల్ నిందగావించుని
ష్ఠురభావుండరుదేరఁగీడ్పుఱచునం ♦ చున్ విచ్చిమోఁగ్గచనెన్
జరితార్థాత్మకశత్రవృత్తమగుచున్ ♦ జక్రద్విజవ్రాతముల్. ౧౦.

మ. సమయత్స్వాతలభర్తపశ్చిమదిశా ♦ శైలేంద్రమన్ లోహనా
శమునూత్నంబుగసంఘటించిదృఢతన్ ♦ లక్షింపఁబద్మాప్తబిం
బము పేరందగుగుండుఁబూన్చినిగుడిం ♦ పందన్మహాపాతసం
భరిమభీతింబలెజోడుపీడుచుసుజ ♦ క్రంబుల్ చనెన్ దిక్కులన్. ౧౧.

సీ. ఊదధిరాజన్యుని ♦ యొడ్డోలముగనంద్యుఁ, బట్టినదీపికా ♦ పాళియనఁగ
నంజనద్విపరదా ♦ గ్రాఘాతనిర్ధూత, పరమహీధరధాతు ♦ పటలమనఁగఁ
ద్వరనేగురవిఁగూడి ♦ యరుగఁజాలక వెన్క, నిలిచినజరదంశు ♦ నికరమనఁగ
సమయనిదాఘుకా ♦ లమున నెక్కటఁదోఁచు, వనధనంజయమహా ♦ జ్వాలలనఁగ
మందమందేహదేహని ♦ ష్యందిబహుళ, వర్ధితోదారరుధిరస్ర ♦ వంతులనఁగ
నపరజలనిధిగర్భర ♦ త్నాంశుతతికి, దాయయోాయనసంజకెం ♦ జాయదోఁచె. ౧౨

* అరి=చక్రవాకము, శత్రువు.

చ. ఇనుఁడపరాద్రిఁ గానఁజరి ♦ యించుచుఁ జీఁకటి వేఁటలాడఁ గాఁ
జనుట యెఱుఁదన్నహోగహన ♦ చారిజనమ్ములు నూకరాదికా
ననమ్మృగపాళికం గలఁప ♦ నల్గడలందవిలించినట్టియ
య్యనలమనంగ సంజరుచి ♦ యద్దెసనుద్దవిడింగనంబడెన్. ౧౩

మ. దివసగ్రీష్మదురంతదుర్దశ వెసం ♦ దీఱంగ రంగద్రధాం
గవిహంగాహ్వయహంసము ల్దెసలు బ్రా ♦ కన్ బాంథహృత్పద్మముల్
దివులొందన్ వడిఁ గ్రమ్మ మేఘతతిరీ ♦ తిన్ గాఢదీవ్యత్తమో
నివహంబొక్కటనాక్రమించెయమునా ♦ నిర్యత్ప్రభాధోరణిన్. ౧౪.

సీ. ప్రకటీకృతగుహాంత ♦ రంగికత్వంబయ్యు, నుపచితబహుతార ♦ కోదయమంబు
దూరితశశునివి ♦ హారాతిశయమయ్యు, గర్వభ్రమదులూక ♦ కలకలంబు
వినిహితప్రజ్ఞాన ♦ యనభోజనమ్మయ్యు, జహదబ్జబాంధవ ♦ జాతవృత్త
మాపాదితశ్యామ ♦ లానుభావంబయ్యుఁ, బరిభూతమాతంగ ♦ వైభవంబు
నగుచుఁ గనుపట్టె వెసనంజ ♦ నాభ్రవిభ్రమ, భ్రమరవారసారస ♦ మగ్రజాగ్ర
దశ్మసారమసారవి ♦ హారహారి, భూరిసంతమసప్రభా ♦ భూతమహిమ. ౧౫.

మ. మొనసెన్ లోకములోన నెల్లెడలసం ♦ పూర్ణంబుగానం గజా
తుని తేజోమయవహ్నియన్నతికిగు ♦ ద్ధూల్లానిరుల్ ధూమమై
యునికిం జెందెనుగాక తక్కొనను యో ♦ యోధూమవాఃసోగ్నిమా
ననుతర్కానుగతోక్తిసద్విబుధలో ♦ కారాధ్యమైయొప్పనే. ౧౬.

చ. వనజదళేక్షణుండగుచు ♦ వర్తిలు భానుఁడు యోగనిద్రకై
వనధిఁ జొరంగ ముల్ గుహాల ♦ వారనిభీతినడంగియున్నయ
ద్దనుజకులమ్మునల్గడల ♦ దర్పవిలాసములుప్పతిల్లఁ బై
కొనియెననంగఁ గప్పడియె ♦ ఘోరతమోవిభవంబపారమై. ౧౭.

గీ. యమునజాహ్నవిమీఁదిరో ♦ సమున నిగిడి
మించిముల్లోకములనాక్ర ♦ మింతుననుచుఁ
బెరిగెనోయనదట్టమై ♦ యిరులు గవిసె
మెండుకొనియుండు కౌతుక ♦ కొండయనఁగ. ౧౮.

సీ. రేరాయనికిఁ బొక్కు ♦ తారావఘూమణి, కటిచాయనునుబట్టు ♦ గాధరింప
వేయుకన్నులవాని ♦ దాయ నెంచునహల్య, నీలాలసరులంచు ♦ బాళిఁ దాల్ప

దహనునాత్మఁదలంచు ◆ తపసిరాయిల్లాంద్రము, కప్పుకుప్పసములు ◆ గాఘటింప
శివునిమరులొక్కన్న ◆ వివిధతాపసకాంత,లిందీవరములుగా ◆ నెంచిముడువ
నిగిడెజగములఁగలకంఠ ◆ నీలకంఠ,కంఠకాదంబకరదంభ ◆ ఖంజనాభ
కజ్జలద్యుతిహారినీల ◆ ఘనతమాల,ఘోరరుచిపూరమగువంధ ◆ కారమపుడు. ౧౯.

చ. సమయమహావణిగ్వరుఁడు ◆ సాంద్రమయూఖగుణప్రసక్తిచే
నమరినమండలాఖ్యమగు ◆ నట్టికటాహమునన్ ఘటించియు
క్కమలహితున్ వరార్ణవము ◆ ఖంబునడించమునింగియాతఁడో
క్కొమొగివెలార్చుముత్తెముల ◆ కైవడిఁదారలెసంగెబోరునన్. ౨౦.

క. రవిమండలగండోపల,మవలన్ జరమాద్రినుండి ◆ నంబుధిఁద్రెళ్లన్
గవనెగసినజలకణముల,హవణునఁదారకలుమింట ◆ నంతటఁదోఁచెన్. ౨౧.

మహాస్రగ్ధర.

కువలాధీశప్రియామల్ ◆ కుతుకపరిణతిన్ ◆ గూడుపెండ్లిన్ దిశాళుల్
రవితేజస్తప్తనక్ష ◆ త్రపథకగగన◆భ్రాష్ట్రిమందంచివేఁచన్
యువతీమానాఖ్యధాన్యం ◆ బుఱకపెటులుగో ◆ నుద్భవల్లాజలోనా
దివిఁదారాస్తోమమొప్పెన్ ◆ ధృఢనిజమహిమన్ ◆ ధిక్కృతాధ్వన్యమాచున్.

సీ. సంధ్యాభుజంగికా ◆ సంజనితాండముల్, తారాధ్వపున్నాగ ◆ కోరకములు
పద్మాప్తహయముఖో ◆ త్పతితడిండీరముల్ ◆ ‡ దిష్టశగత్సమా ◆ క్లృప్తహంస
లధివిష్ణుపదసము ◆ ద్యత్పునర్భవములు, రాజాగమవికీర్ణ ◆ లాజచయము
లభ్రమహార్ణవో ◆ ద్యద్బుద్బుదమ్ములు, రవికరతప్తాంబ ◆ రశ్రమాంబు
లధికనృత్యద్గిరీశోత్త ◆ మాంగవిభ్ర,మద్దివిజలోకవాహినీ ◆ మహదుదగ్ర
వీచికాన్యోన్యఘట్టనా ◆ విదళితాభ్ర,శీకరములొప్పెఁ ◆ దారకములు. ౨౩.

ఉ. ఊరవడినొక్కమొత్తముగ ◆ నుర్వియునాకసమావరించిభా
స్కరుఁడపరాబ్ధిఁద్రెళ్లునెడఁ ◆ గ్రక్కునఁదోఁచిమహాంధకారమ
త్తరణిమయూఖసంతతుల ◆ త్రాళ్లనువ్రేలఁగఁగట్టినట్లమం
దిరములకజ్జలాంకనవ ◆ దీపకలాపములొప్పెనయ్యెడన్. ౨౪.

మ. సమదాహంకృతినున్నసంతమసవ ◆ ర్షాకాలమున్ బోవవి
క్రమలీలన్ గుముదాంబుజన్ములలరం ◆ గాఁగాశసంఘుప్రసూ

‡ దిష్టము = కాలము.

నము లైచుక్కలుపర్వఁ బూఁచితనయం ♦ తం జేరుహంసాళి వా
నమరేఁ దూర్పునఁ దెల్పుప్రాక్కుపటకాం ♦ తానందహాసంబనన్. ౨౫.

శా. జీవంజీవకులాన్న రాశిరజనీ ♦ శీతప్రభోద్వాహవే
ళావేల్లత్ప్రతిశీరసంతమసవ ♦ ర్షాపశ్చిమద్యోతక
ప్రావీణ్యోదయసప్తపర్ణసుమనః ♦ పాంసూత్కరంబోయనన్
భావింపందగెశుభ్రదీధితిసుప ♦ ర్వస్రోతోదిగ్వీథికన్. ౨౬.

క. ఆకాశసింధుమధ్యత, లాకల్పితచంద్రమండ ♦ లాభిధవిలస
ద్వ్యాకోచపుండరీక, వ్యాకీర్ణపరాగములన ♦ నలరెను దీప్తుల్. ౨౭.

వ. వెండియు నప్పండువెన్నెలలు పథికజనదండనమ్మునకు దండు వెడలెడుపుండరీక కోదండునియఖండితజయసమృద్ధిం గోరి యతనియండఁ జగమన మెండుకొనుకుతూహలంబున నిండారం జల్లెడుబొండుమల్లియలతండంబు లనియెడు నేసవెల్లువలతోఁడిహల్లీసకవిలాసమ్ముల నుల్లసిల్లుచు దివసనమయంబున క్షుత్పిపాసలవలన నగునాయాసంబు సైరించి కించిన్నిమీలితమ్ము లగునయనంబులతోడఁ బరితాపమున్నహామహాగహనదహనమధ్యంబున సకుటుంబంబుగఁ దపంబు నవరించుచున్న తమకు దైవవశంబునం దపఃఫలంబుచందంబునం బొడకట్టిన బృందారకబృందకీర సందోహబింబం బగునిందుబింబంబు లోచనానందంబు సంధిల్ల నాలోకించి బంధుగులకెల్ల విందుసేయం బూని సితకైరవపరాగశర్కరాసారంబును నాలబ్ధముగ్ధ హిమకరపరిణతకిరణదుగ్ధంబును నాముక్తనక్తంకరశిలాప్రస్రవదచ్ఛసలిలంబునుంగా నామెతకుఁ జేరిన యనుంగులుం దాము బంతులు దీరి క్రొత్తవెన్నెలలఁ గుత్తుకల బంటిగా మెక్కి తమతమ చక్కొరబొమ్మలం గలసి ముక్కుముక్కునం గదియ నొక్కుచు నెక్క నెక్కలం గదియ నక్కునం జేర్చి మిక్కుటం బగుతమిం జొక్కుచుఁ గడుపు నిండినం ద్రోచుటకునుంబలె మెడలు నిక్కించి యెల్లదిక్కులం గనుంగొనుమదచకోరవారంబులతోరంబు లగునానందరసపూరంబులం గలసి యినుమడించెనో యనం దులకించుచు నంబురుహామిత్రుం డస్తశిఖరిశిరంబున కరిగినది మొదలు నాత్మవల్లభులం బాసి యాయల్లకౌతిరేకంబునం బొరలుజక్కవ జవ్వనులమిక్కుటం బగునెవ్వగలం గనుంగొనం జాలక పరితపించుచుఁ గమలాకరాధిదేవత కన్నుమొగిడ్చెనో యన ముడింగెడు నెత్తమ్ములం దొరంగి యంగజ బిరుదకాహళస్వనంబులంబోని నిజస్వనంబు లనియెడు మేలుకొలుపుపదమ్ముల మేలుకొను నిందీవరంబుల కరిగి యందునలుగడలం జిందుమకరందబిందువుల

సందడిం గ్రంనుకొనునిందిందిరమ్ముల నసితోత్పలంబులం దీర్చిన యచ్చనగండులని పట్టి యాడం బోయి యవియునుం దవుల కవలఁ జనం జూచి నవ్వెడు కామినుల హాసంబుల కనుప్రాసం బై ప్రాణవల్లభులతోడ నపరంజిగిన్నియల నించినమధుర మధురసంబులు మఱియుమఱియును బర్వంబునం ద్రావు పువ్వుఁబోణుల తార ప్రహారభాపూరంబులచే రాజిల్లుచుఁ బ్రసవచాపప్రతాప దావానలంబున రజతా చలంబును నీరుగాగఱంగిన సరసిజభవాండకుహరంబున వెల్లివిరిసెనోయన భువన త్రయంబును నాక్రమించిన పంచబాణజనకుని పాదారవిందంబునంబొడమిన కారణ గుణంబున భాగీరథీదేవి తానును లోకత్రయంబు నెల్లెడ నావరించం గడంగెనో యన విష్ణుపదంబగు వియత్పదంబునకుంగలవిస్తీర్ణత్వంబు తనకులేకుంట కారణం బేమియని విష్ణుపదంబ యగుకలశవారాశి వలన నంతయుం బెరిఁగివచ్చెనోయనం జూపట్టె. అట్టియెడ యనువీరుండు పటకుటీరాంతరంబుననుండి యక్కుండినపు రాధిపతికూఁతుం దలంచి మదనమాధవ మలయమారుత మధుకరనికర మత్తపర భృత మరాళప్రముఖంబులగు మానసోద్దీపకంబులకు మఱియు మఱియునుం దల్ల డిల్లుచు హల్లకరచితసముల్లసితపర్యంకభాగంబున మేను చేర్చి విరహతాపంబునం బొరలుచుం దనమనంబున. ౨౮

శా. ఆమోమాతలిరాకనందగినకే ♦ లాచిన్నిచెక్కిళ్లడా
లాముద్దుల్ వెదచల్లుమోవిజిగియా ♦ యందంపుఁగన్దోయితీ
రామాయంపుమెఱుంగుఁగౌనుభళిరా ♦ యజ్ఞాత్ములందెందులే
దేమోమన్మథుఁడిట్టివస్తువునుదా ♦ సృష్టించెబల్ నేర్పునన్. ౨౯

క. అనుచుంబలువిధములన, వ్వనజేక్షణఁదలఁచితలఁచి ♦ వసరుచురాఁడో
యినుఁడుదయశిఖరికనుచున్, ననుచుందమితోడవృష్ణి ♦ నాథుండుండన్. ౩౦

గీ. ఉడుపథంబనుకడలినె ♦ ల్లెడలఁబరఁగు, ఫేననికరంబుతత్ప్రభ ♦ యానిలంబు
కడఁగియొకమూలఁద్రోచెనాఁ ♦ గనఁగనయ్యె, నస్తగిరిఁదేజమెడలియ ♦ య్యమృత [కరుఁడు

మ. మదభృత్కోకిలకాకలీనినదశుం ♦ భజ్జన్యసంరంభపూ
ర్వదశాసూచకకాహళోగ్రరవమై ♦ వర్తిల్లుసైన్యంబుతో
నదయుండైమరుఁడాప్రభాతమునుబాం ♦ థానీకమున్నొంచినొం
చిదయన్ధర్మపువారవట్టైననమ్రో ♦ సెన్ దామ్రచూడౌఘముల్. ౩౨

మ. అరవిందాప్తుఁడుపశ్చిమాచలతటిం ♦ బ్రాపించునవ్వేళనా
క్షత్రరుచుల్ పాఱకునందుఁదాఁచుటమదిం ♦ దర్కించిచంద్రుండునా

త్తరుచుల్ పావకనందుఁడాఁచె నొయనన్ ◆ దర్శింపఁగా నయ్యెమం
దిరదీపంబులు పాండురప్రకటదీ ◆ ప్తప్రక్రియాధుర్యతన్. 33.

చ. కరములు చల్లఁజేసి జన ◆ కాండములన్ గుముదాప్తిఁ గూడఁగాఁ
నరసినరాజు నిట్టులప ◆ రాగత ఖేదము చెందవచ్చునా
ఖరకరుఁడాత్తనీనవసు ◆ ఘాతకుడన్ భయమట్టి లోపలన్
చెరసియదృశ్యులైరటుగ ◆ ణింపఁగ నయ్యెడు చక్ర సైనికుల్. 3౪.

ఉ. మేలుగఁ బద్మినీస్థలిని ◆ మిక్కుటమౌ తమినుండి నాథుఁడౌ
హేళి వివృద్ధరశ్ములర ◆ హింజను దేరఁ దదీయవర్ణకో
ద్వేలరుచుల్ నిజాంగమున ◆ వింతయి కన్పడుచుండ వెల్వడెన్
లోలగరున్న వాంశుకమ ◆ నోహరమై భ్రమరంబు గ్రక్కునన్. 3౫.

శా. కాలంబో నిజధామమిత్రతతపో ◆ కంగుందురే రాజు పెం
పాలం బొందక భీమలక్షణగదా ◆ వాప్తిన్ గళత్పాదుఁడై
దీలంఖస్థలిఁ గ్రాలఁ జూచి ప్రమదో ◆ దీర్ణాస్యతన్ భాస్కర
శ్రీ లెల్లన్ విలసిల్లె లోకమునసం ◆ జీభూతదిక్చక్రమై. 3౬

ఉ. మీఱుపరాశఁ జెందితన ◆ మీఁదిరుచిన్ విడనాడిపోవఁగాఁ
గైరవిణీవధూటి పతిఁ ◆ గన్గొనరోసి గళాంతనిర్గళ
ద్భూరిహిమాంబు నేత్రజల ◆ పూరము పత్రగణంబులందు వే
మాఱునుజించువందవుచు ◆ మానకరాక మొగిడ్చెఁ గన్నులన్. 3౭.

సీ. ఉదయసౌధము చేరు ◆ నుగ్రభానుని మ్రోల, వఱలు చెంగావి పా ◆ వడలనంగఁ
బత్తిరామికి దభీతి ◆ పరఁగ మేల్కాని యున్న, శచిదృగంచలఘన ◆ చ్ఛాయయనంగ
నినురాకవిని నంత ◆ నెనరేగు నలరథాం, గములమనోద్ధరా ◆ గంబనంగఁ
బ్రాజ్ఞగహాళిక ◆ ప్రవరుండు దాల్చిన, సరిగంచు తోపుప ◆ చ్ఛడమనంగ
వైజయంత మహాహర్మ్య ◆ వర్ణనీయ, తప్తహాటకమయకుంభ ◆ ధామమనఁగ
వడరెనంతంతఁ దొలుచుక్క ◆ నాక్రమించి, పూరితజగజ్జనావంధ్య ◆ పూర్వసంధ్య.

సీ. చక్రపాలనవృత్తి ◆ పవురు గాంచిన మేటి, తమ్ములకెల్ల మో ◆ దంబువాఁడు
గతవసువులు మర్లఁ ◆ గనినట్టి గుణశాలి, కర్మకోటుల నెల్లఁ ◆ గనినవాఁడు
దోషోన్నతిని బాయఁ ◆ ద్రోచిన తేజస్వి, యామ్నాయపూర్ణదే ◆ హంబువాఁడు
తన్నుఁ జెందినరాజుఁ ◆ దన్నుపూర్ణగుణుండు, జడగతి నిరసించు ◆ కడిమివాఁడు

దవ రేఁబూర్వధరాధినా ◆ థప్రశస్త, సేవ్యమానసింహాసన ◆ శిఖరమందు
మహితధాత్రీసురాఘన◆మంత్రపక్తి,ఖండితాత్రీయదుర్వాద ◆ కాండుఁడగుచు.

వ. ఇత్తెఱంగునఁ బ్రభాతసమయంబగుటయు నయ్యదుకులాధ్యక్షుండు తుంబురునారద ప్రముఖులగుదివ్యగాయకులు ప్రాభాతికగానసంపద మేలుకొలుపులు వినిపింప నిదుర మేలుకని సుఖశయనంబు నుడుగునుద్ధవాదుల నాదరావలోకనంబుల నాదరింపుచుఁ గాల్యకరణీయంబులు దీర్చి వివిధమణిగణస్యూతవిచిత్రతర సభా భవనసదృశంబుగా సంఘటించినపటకుటీరసభాంగణంబునఁ దద్దయునమర్చిన యుదిరకెంబట్టుగద్దియ నధివసించి బిరుదపదకటకచటులరుచిపుంజరంజిత చరణకంజాతయుగళుండును హిమసలిలసేకసమ్మిళితగంధసారకస్తూరికావిరచితని జాంగరాగతరంగితసౌరభాభోగసంవాసితఘ్రాణభోంతరుండును హారకేయూరకం కణాంగుళీయకమకరకుండలకిరీటాదిదివ్యభూషణభూషితుండును హిమసలిలసేక సమ్మిళితగంధసారకస్తూరికాది నిఖిలజనమనోహరమాల్యకనకవసనాలంకృతుండును నగుచు మంత్రిజనబుధకవీంద్రవైణికవారకాంతామణులు సముచితప్రకారంబునం గొలువ నిలువుటద్దంబున నిజరూపసౌష్ఠవంబాలోకించి యంగవంగనృపాలపుంగ వుల కుమారులు వింజామరులును మాళవుండు తాళవృంతంబును గుకురునరపతి ముకురంబును గాశ్మీరుండు కాళాంజియును గళింగుం డడపంబును సౌరాష్ట్ర మండలాధిపతి గిండియును బూని తమతమ యవసరంబు లెఱింగి తరంగితభక్తిం గొలువ వేత్రధరసహస్రసాహోనినాదంబుల మేదిని యదర ధరగహ్వరంబులం బ్రతి ధ్వానంబులు నిగుడబహువిధోపాయనపురస్సరాయాతనూతనభూతలాధీశ్వరప్రణా మంబులు కటాక్షవీక్షణంబుల నంగీకరించుచు నుదంచితవైభవంబుననుండి సైన్య సుగ్రీవమేఘపుష్పవలాహకతురంగమసంగతంబును గింకిణీశతసంకులంబును ననర్ఘ మణివిభూషితస్తంభసంభృతవైనతేయచిత్రకేతనవిభూషితంబును నగుశతాంగం బు నధిరోహించి ద్వారకానగరంబున కరుగందలంచి కదలి రైవతగిరిసమీపంబు చేరి తదీయశిఖరసౌభాగ్యంబులు కనుంగొన నవధరించుసమయంబున. ౮౦.

కం. దారకుఁడపుడిట్లనియెన్, శౌరికి రైవతకశిఖర ◆ సాలవిశాల
శ్రీరుచిరతావలోకన, హారికిమృదుమధురసముచి ◆ తాలాపములన్. ౮౧.

సీ. శిఖరసంశ్రయణావి ◆ స్మృతదిత్యపత్యరా,డత్యాహితాదిత్య ◆ పత్యనీక
మవిరళకటకఘూ ◆ సవిలోలగవిరధ్య,దీర్ఘీకృతతుపార ◆ దివసచయము.

సానుపతజ్ఝరీ ♦ జలకణవ్యాక్లిప్త, ఋక్షసమ్మిళితాంత ♦ రిక్షపదము
నైకగైరికవిభా ♦ నవకోరకచ్ఛటా, సురుచిరకింశుకా ♦ శోకభూజ
మిందెకనుఁగొం టెకిన్నరీ ♦ మృదులగాన, తానమానవితానైక ♦ తానభుజగ
రాజఫణరత్నసతతనీ ♦ రాజనోప, చారశుభహారియీనగ ♦ స్వామిశౌరి. ౪౨.

ఉ. కంజభవాదిదేవతలుఁ ♦ గాననిదేవరరాకకెంతయున్
రంజిలియీనగరాధరము ♦ గ్రక్కునఁబూవులదోయిలిచ్చెనా
మంజుగతిం జెలంగెడుస ♦ మగ్రనితంబతటీగళజ్ఝరీ
సంజనితాంబులేశవిల ♦ సన్నవమౌక్తికపాళి నెల్లెడన్. ౪౩.

ఉ. ఎన్నఁగరోహణాచలము ♦ హేమనగేంద్రమురూప్యభూధరం
బున్నిజసంపదన్ సకల ♦ ముల్ భవదర్థము దెచ్చియీగిరిం
బన్నుటఁజేసియోయనఁగ ♦ భాసురరత్నసువర్ణరూప్యమై
మిన్నులుముట్టుచున్నయది ♦ మించినవేడ్కఁగనుంగొనందగున్. ౪౪.

సీ. కమలాకరానేక ♦ విమలాంబుజానీక, కమలావిభూషితా ♦ గ్రస్థలంబు
మలయానిలస్ఫుర ♦ ద్వల్లయావృతనికుంజ, నిలయామరీగాన ♦ నిబిడతరము
మణిలసన్మేఖలా ♦ ఘృణిగణభూతత, రణికిరణోచ్ఛటా ♦ రంజితంబు
కేసరాళిపరాగ ♦ ధూసరాళినినాద, మానసాక్రీడన ♦ మంచితంబు
కిసలవిసరఫలాస్వాద ♦ మసృణనివద, పికశుకవ్రాతసంతత ♦ భీతపథిక
నిబిడసహకారతరువాస ♦ నిత్యసుఖిత, గరుడగంధర్వయక్షమీ ♦ గిరివరంబు. ౪౫.

సీ. శిఖరచరత్స్వర ♦ స్త్రీదర్పణీనూత, మసృణపార్శ్వకచంద్ర ♦ మండలంబు
సంతతాకృష్టకీ ♦ చకకాగ్రవిచ్ఛిన్న, కరకాద్విరుక్తన ♦ క్షత్రకంబు
కనకవప్రాంభోజ ♦ గర్భసంవ్యానిత, నిర్మలమందాకి ♦ నీఝరంబు
బాహుప్రతాపప్ర ♦ భావవిభ్రాజిత, వీతగైరికరజో ♦ విస్తృతంబు
వకుళవన్యాసముల్లస ♦ న్ముకుళగంధ, లోలవాచాలమధుకరీ ♦ జాలనివద
సంతతాకృష్టసంతాన ♦ సతతసక్త, మధువనికరంబుకంటెయి ♦ మ్మహీధరంబు.

క. అనిదారుకుండుతనతో, వినుతోక్తులఁదెలుపవృష్ణి ♦ వీరుఁడుమిగుల
న్మనమునసలరుచునగ్గిరిఁ, గనుఁగొనుచుంజనియెనుచిత ♦ గతులంబురికిన్. ౪౭

ఉ. పౌరులతోడవేడ్కబల ♦ భద్రుఁడుసాత్యకితన్నెదుర్కొనన్
భేరులుఁదూర్యముల్మ్రోయ ♦ బృంహితహేషితసింహనాదముల్
బోరుగలంగుచుండయదు ♦ పుంగవుఁడప్పురిరాజవీథులన్

శౌరవిలాసినులనఁగ ♦ వచ్చెవియచ్చరులిచ్చ మెచ్చఁగన్. ౪౮.

క. ఈరీతివచ్చిశౌరిహ, జారమ్మునవిలిచియనిచి ♦ జనపతులనిజా
గారములకుబహుకక్ష్య, పౌరంపరిఁగడచిచేరి ♦ బంగరు మేడన్. ౪౯.

క. మన్ననలరెడియుడిగఁపుఁ, గన్నెలునీరాజనములు ♦ కడుభక్తినొసం
గన్నలినాక్షుఁడుగైకొని, యున్నతసౌఖ్యమునవలరు ♦ చుండెడినంతన్. ౫౦.

గీ. అపుడుబలభద్రునావతి ♦ నిపుణులైన, దండనాథులుగుమిగూడి ♦ తగువితానఁ
బురముకైసేయఁబనిచినఁ ♦ బరిజనములు, మహితశోభనవస్తుసా ♦ మగ్రిమెఱయ.

సీ. మేరువుల్ ఘటియించి ♦ రారూఢసురవర, ప్రతిమావిశే సం ♦ పదలతోడఁ
గ్రముకముల్ నాటించి ♦ రమితఫలావళి, భరనమత్కదళికా ♦ తరులతోడఁ
గట్టిరితోరణాల్ ♦ కమనీయసహకార, పల్లవచామర ♦ ప్రతతితోడఁ
బరిమళంబులునించి ♦ రుచిరాగరుధూప, హిమసలిలావసే ♦ కములతోడ
హరువుపఱచిరిపందిరుల్ ♦ గురువిచిత్ర, సమధికాంశుకకాయమా ♦ నములతోడ
నలవఱచిరెందుఁబచ్చల ♦ యరుగులందు, రంగవల్లులునవరత్న ♦ రాజితోడ. ౫౧.

చ. రహిదళుకొత్తువింతయప ♦ రంజికురుంజులనాడుసూత్రపున్
బహుతరచిత్రభామినుల ♦ పైసురవయ్యలుచల్లినట్టిస
న్మహితసురేంద్రభూరుహసు ♦ మప్రకరమ్ములమాడ్కిఁగౌతుకా
వహమగుచుంజెలంగెఁబురి ♦ వాడలముత్తెపుముగ్గులెల్లెడన్. ౫౩.

సీ. కలయనెల్లెడఁజల్లు ♦ తెలితేటపన్నీటి, కాల్వలఁదగజల ♦ కంబులాడి
చకచకత్కనకవ ♦ స్త్రచ్ఛటాచరణంబు, చందనకాశ్మీర ♦ చర్చగాంచి
వివిధప్రసూనమా ♦ ల్యవితానమునమించి, వరధూపవాసనఁ ♦ బరఢవిల్లి
సముచితాలంకార ♦ సరణిచేఁదనరారి, తౌర్యత్రికస్ఫూర్తి ♦ దగవహించి
యపుడునగరాధదేవత ♦ హరివివాహ, శోభనారంభసముచిత ♦ వైభవమున
బహుపురంధ్రజనమ్ముల ♦ పగిదిఁదాను, నమితశృంగారవిస్ఫూర్తి ♦ నతిశయిల్లె. ౫౪.

సీ. ఏచాయఁజూచిన ♦ మోచామహీరుహ, పూగామ్రతరసాల ♦ పూర్ణగృహము
లేవంకఁజూచిన ♦ నిందీవరేక్షణా, నుత్క్షణాచరితగీ ♦ తక్షణంబు
లేకోటఁజూచిన ♦ వాచాటమధుకరీ, వారభృత్సుమదామ ♦ వైభవంబు
లేవీధిఁజూచిన ♦ హితసమీహితవాద్య, హృద్యతాండవితబ ♦ ర్హిణగణంబు
లెచటఁజూచినబహురత్న ♦ ఖచితరచిత, చిత్రనవభిత్తికావేది ♦ చిత్రతంబు
నగుచునలకాపురంబుతా ♦ నగుచుశ్రీకిఁ, గాపురంబయ్యెనలద్వార ♦ కాపురంబు

వ. అట్టిసమయంబున విదర్భదేశాధీశ్వరుం డగుభోజనరపాలుండు కృష్ణుండు స్వయంవరోత్సవసమయంబున రాక్షసవివాహంబున శిశుపాలప్రముఖు లగునృపాలురం బరిభవంబు నొందించి తనతనూభవ నపహరించుటయు నది సహింపక నిజతనూజుం డగురుక్మి యెదిరి కదనంబునఁ బరాజితుం డగుటయును సప్రకారంబుగాఁ దెలిసి తత్క్షణంబునఁ బత్నీపరిజనసమేతంబుగాఁ గదలి ద్వారకానగరసమీపంబునకు వచ్చి తనరాక వసుదేవబలదేవుల కెఱుంగఁ జెప్పించిన వారును దదాగమనంబునకు నెంతేని సంతసిల్లుచుఁ గృష్ణసమేతులై యతని నెదురుకొని తగువిధంబునఁ బూజించి పురంబునకుం దోడితెచ్చి యుచ్చతరహర్మ్యశోభితంబును నుచ్చావచసువర్ణవితానమాననీయంబును నుపమానరహితసమస్తవస్తుసమన్వితంబును నగునొక్కభవనరాజంబున విడియించి నాటిరేయి వివాహముహూర్తంబనియునుం దెలిపి రుక్మిణీదేవిని దదావాసంబున కనిచి పరిణయాలంకృతం జేయింపుఁడని స్వకీయకార్యంబులు నిర్వహించుచుండి రంత. ౫౬.

క. ఇభరాజవరదు పెండ్లికి, రభసంబున మీర లిపుడు ♦ రావలె ననుచున్
శుభపత్రిక లంపించిరి, బుధవిభులకుఁ బుడమిగలధ ♦ రిత్రీశులకున్. ౫౭.

సీ. వచ్చిరి హరిదధీ ♦ శ్వరు లెల్లఁ బదినూరు, కన్నులమన్నీఁడు ♦ మున్నుగాఁగఁ
జనుదెంచి రవనిభృ ♦ త్స్వాములు పదియూరు, వన్నెగుబ్బలిరాజు ♦ మున్నుగాఁగఁ
బొడసూపి రిభుజంగ ♦ పుంగవుల్ రహిమించు, వెన్నునిబలుసెజ్జ ♦ మున్నుగాఁగఁ
గనుపట్టి రప్సరో ♦ వనితలు కరివేల్పు, గన్నయన్నులమిన్న ♦ మున్నుగాఁగఁ
దోఁచి రప్పుడు సప్తవ్ర ♦ తుల్ మరీచి, మునికులధురంధరుం డటు ♦ మున్నుగాఁగ
భువనకమనీయపరిణయో ♦ త్సవవిభాస్వ, దంబురుహనాభసందర్శ ♦ నార్థు లగుచు.

క. చనుదెంచిరి నలుదిక్కుల, జనపాలకు లపుడు తురగ ♦ సామజరథకాం
చనవసనరత్ననివహం, బును గానికగాఁ గొనుచు ♦ మురహరుపురికిన్. ౫౯.

గీ. యాదవేంద్రపురోహితుఁ ♦ డైన గర్గ, మునివరుఁడు గీష్పతియుఁ దాను ♦ ముదము దవర
దేవతాధీశబలవసు ♦ దేవముఖ్యు, లైన పెద్దల యనుమతి ♦ నపుడు కాంచి. ౬౦.

క. హరికిన్ విదర్భశాతో, దరికిం గల్యాణసముచి ♦ తశ్రీలన లం
కరణములు సేయ వేలుపుఁ, దరుణుల నైదువులఁ బనిచె ♦ తగుశుభవేళన్. ౬౧.

చ. సురవరదత్తమండనవి ♦ శోభితుఁడై హరి యిట్లు రుక్మిణీ
పరిణయకాంక్షనుండుటయు ♦ భానుఁడు గన్గొని తానునట్లయా

హరికినర్ఘ్యరత్నముల ♦ నర్పణసేయఁదలంచియోయనఁ
బరువడిఁబశ్చిమాంబునిధి ♦ పారమునన్ నిలిచెన్ద్యురాఢ్యతన్. ౬౨

సీ. ద్వారవతీమహోత్సవవి ♦ ధానవిజృంభితదివ్యచందన
శ్రీరుచిరోరుధూపములు ♦ రిక్కలజాడలనెల్లదిక్కుల
న్దోరముగైకనంబడియె ♦ నోయననెక్కటనాక్రమించెమా
యూరశిరోధినీలరుచి ♦ నుర్వియునింగియునంధకారముల్ ౬౩

ఉ. అప్పురుషోత్తముండు ప్రమ ♦ దాతిశయంబునఁబెండ్లియాడున
య్యొప్పిదమున్ గనుంగొనఁగ ♦ నూర్జితవైభవలీలవచ్చున
మ్మెప్పదిమూఁడుకోట్లసుర ♦ ముఖ్యులమింగలిదివ్వటీలనన్
జొప్పడెఁజుక్కపుఞ్జరుచులఁ ♦ జుక్కలుదిక్కులజాడలేర్పడన్. ౬౪

క. తోఁచెనలచంద్రబింబము, ప్రాచిన్ సురగజమునెక్కి ♦ పద్మాక్షుఁడురా
నౌచితిఁబట్టఁగఁదెచ్చిన, భూచక్రపుగొడుగనంగఁ ♦ బూర్ణద్యుతులన్. ౬౫

గీ. అఖిలభువనాధిపతియైన ♦ యబ్జనయను, పరిణయార్థముగవిరించి ♦ పద్మజాండ
మునసుధాలేపమొనరించె ♦ ననఁగఁదనరెఁ, బండువెన్నెలకన్నుల ♦ పండువగుచు.

గీ. అపుడువసుదేవబలదేవు ♦ లాదిగాగల, యాదవేంద్రులువృష్ణ్యంధ ♦ కాదులైన
బంధుజనములుఁగూడితఁ ♦ త్పద్మనయనుఁ, జేరిశుభలగ్నమెదిరికాం ♦ క్షింపుచుండ.

శా. చేరెన్లగ్నమటంచుగర్గమునిసూ ♦ చింపంగఁదానున్ సునా
సీరుండట్లనహెచ్చరింపనపుడా ♦ శ్రీకృష్ణుఁడైరావత
స్ఫారోన్నద్ధతలాధిరూఢుఁడగుచున్ ♦ బంధుప్రియంభావుకో
దారశ్రీవిభవంబునన్ వెడలెభో ♦ జావాసమున్ జేరఁగన్. ౬౬

వ. ఇవ్విధంబున నవ్వసుదేవనందనుండు విబుధవరవేదండాధిరూఢుం డగుచు ని
మహాస్వమూహాధవళితం బగుపూర్వనగశృంగభాగంబునం బొదలుకుముదవనబా
ధవునిచందంబున విమలతరపృథులముక్తాఫలలలితధవళాతపత్రసహస్రంబు ల
యొడుతారకానిలయంబులనడుమ విలసిల్లుచు నుచ్చైశ్శ్రవంబు నెక్కి యగ్రప్ర
దేశంబున వివిధరత్నవిచిత్రితం బగువేత్రంబు కేలం బూని సందడి దొలంగఁ జేయు
డనుచుఁ జనుపురందరునిహస్తప్రకరణంబునం బొడమినకారణగుణంబునంబలె నుచ్చా
వచవాద్యధరుల తమ్మటపటహభేరిభాంకారంబు లంబరతలంబున నిగుడుదివిజముర
రావమ్ములతోడంగలసి నికటతటరైవతకశైలవిశాలగుహాగేహసందోహవిదళన
టోపంబు నాపాదింప సకలజనహృదయకుహరంబుల సమధికప్రవీణతంజేసి నాన

విధంబు లగురూపంబుల మెలంగుచాతుర్యంబు నిజప్రసాదంబునం గన్నవై శ్వానరుండు విశ్వనియంతయయి తనపురోభాగంబున ననేకరూపంబుల నాశ్రయించి సేవించుచున్నవాఁడో యన సద్యోద్భూతప్రదీపితజ్వాలాయుతంబు లగుకరదీపికాయుతంబులును సాంద్రప్రభాన్వితంబు లగుచంద్రజ్యోతులును నగ్నియంత్రంబులును విశ్వంభరావలయంబునం గలయం బర్వి పట్టపగలు గావింపఁ గందర్పసుందరీసందోహంబులు వేనవేలుగూడిన నివ్విదర్భరాజకన్యకారత్నంబు గాలిగోరుననుం బోలం జాల రిదికనుంగొనుమని యరవిందసంభవుండు యదుకులధురంధరున కెఱుంగఁ జేసి మెచ్చు వడయుటకును దెచ్చెనో యనం గరకిసలయమ్ముల నిక్షుఖండంబులుం దాల్చి యనన్యకన్యాసామాన్యరూపలావణ్యభాజనంబు లగువేశ్యాజనంబులు ముంగల న్నడువ మాధవోత్సవసమయంబు గావున మాకందమాధవీమల్లికాదిలతావితానంబులు మానినీరూపంబులు దాల్చి కిసలయకుసుమఫలప్రముఖంబు లగుకానుకలం బూని చనుదెంచెనో యనం గొంద ఱరవిందగంధులు క్రంతలు దీరి హారివాణమ్ముల మాంగలికవస్తుసామగ్రిం బూని యంగభవసామ్రాజ్యాధిదేవతల తెఱంగున ముంగలం జనుదేర నవక్రతరమహాచక్రవైభవంబున విరోధిచక్రంబులం దునుమునిమ్మహామహుని సూనసాయకంబుల సాధింపనలవి యగునే యని కుసుమకోదండుండు పుండరీకాక్షుమీఁద నడరింప నిజమాయాప్రభావంబున సృజించినచంచలేక్షణారూపచక్రనియుతంబుల తెఱంగునం గ్రాలు జనవినిర్మితంబు లగుయంత్రచక్రంబుల నవ్యాపసవ్యమార్గంబులం బరిభ్రమించు మించుబోణుల విలోకించుజనలోచనాసేచనకభావం బంగీకరింప యదువంశభూషణ భవదీయపరిణయమహోత్సవంబు నవలోకింపఁ గింపురుషగంధర్వప్రముఖబర్హిర్ముఖులు గగనాంగణంబునం బట్టుచాలక నెట్టుకొని యున్నవారు వీరిం గనుంగొను మని సారెసారెకుం జేతు లెత్తి చూపుగతి వందిమాగధు లున్నమితహస్తులై నిజబిరుదగాథాకథనప్రవీణతం దనరఁ నపరిమితభక్తిభావంబునఁ బాదచారులై వచ్చునంగవంగకళింగకాశ్మీరలాట భోటాదిభూపతులచరణపల్లవంబులు మేదినీతలన్యాసంబునకుం దాళఁ జాలునే యని తదీయభాగ్యాధిదేవతలు సవరించిపఱచినవెలిపట్టుపావడలపడువున జానుదఘ్నంబుగా నిగుడఁ బణ్యపుణ్యాంగనాజనపరితఃప్రకీర్యమాణకుందమందారమల్లికాప్రముఖకుసుమవిసరంబులు తారాపథంబున కడరి హరిచందనకుసుమలగ్నంబు లగు భృంగంబుల ధరాతలంబునకు నాకర్షింప నట్లనన్యనృపసామాన్యవైభవంబున భోజవరపాలకబిడౌజుని నగరిహజారంబుఁ జేరం జనుసమయంబున.

శా. భోజక్ష్మావరుఁ డాప్తబంధువులతోఁ ♦ బుణ్యాంగనాశ్రేణితో
లాజల్ పూవులు నక్షతంబులు నురోమా ♦ లంజల్లుచున్ వేడ్కమై
రాజీవాక్షు నెదుర్కొనంగ నతఁడుం ♦ బ్రాలేయశైలోన్నత
శ్రీఁ జూపట్టు గజంబు డిగ్గె బహువే ♦ దధ్వానముల్ మీఱఁగన్. ౨౦.

గీ. ఇటుల నైరావతము డిగ్గి ♦ కృష్ణుఁ డపుడు, సాత్యకికరంబుఁ గరమున ♦ సంఘటించి
నృపతిమంత్రిజనప్రద ♦ ర్శితసమగ్ర, మార్గమున మామనగరు ప్రే ♦ మమునఁ జొచ్చె.

క. భోజనరపాలు పనుపున, రాజీవాక్షుండు పద్మ ♦ రాగశిలాసం
యోజితవితర్దికాస్థలి, శ్రీఁ జెలఁగెడు పెండ్లిపీటఁ ♦ జేరె ముదమునన్. ౨౧.

క. కొనలుత్తరముగఁ బఱచిన, కనకపుఁ జేలమున సిరియు ♦ కన్పడు లీలన్
నును పెండ్లిపీట నెలకొనెఁ, గనకాంబరుఁ డపుడు ప్రేమ ♦ గడలుకొనంగన్. ౨౨.

క. మధుపర్కమొసఁగె భోజుఁడు, మధువైరికి విహితగతిస ♦ మగ్రపుభక్తిన్
బుధవర్యానీతంబగు, సుధచే నడుగులను గడిగి ♦ శోభనలీలన్. ౨౩.

ఉ. బంగరుగిండి వంచి తన ♦ భామినితో యమువోయ భోజరా
ట్పుంగవుఁ డప్డు రుక్మిణివి ♦ భూషితహస్తముఁ గేలఁ బట్టియ
య్యంగజకోటిసన్నిభున ♦ కర్థిలి మీఱఁగ ధారవోసెను
త్తుంగమృదంగవాద్యముల ♦ తో సురదుందుభులంటి మ్రోయఁగన్. ౨౪.

గీ. కాంచనాద్రివిచిత్రసం ♦ గతవిచిత్ర, బహుళరత్నపరిస్ఫూర్తి ♦ సహితమగుచుఁ
దనరు తెరవంచి రైదువల్ ♦ దగు ముహూర్త, సమయమిది చేరెనని బృహ ♦ స్పతి వచింప.

క. గుడజీరకంబు లర్థిలిఁ, బడఁతుకశిరమున ఘటించెఁ ♦ బద్మాక్షుండ
ప్పడఁతుకయు విభుని మౌదల, నిడియెన్ గుడజీరకము స ♦ మీహితరీతిన్. ౨౬.

చ. అతులితభక్తి మైఁ బ్రియవ ♦ యస్యలు నెన్నడు మంటి పట్టియు
న్నతముగ నెత్తి ముత్తెములు ♦ నాసనుదోయిట ముంచి పట్టియ
చ్యుతుతలఁ బ్రాలువోసె మధు ♦ సూదనుఁ డుందలఁ బ్రాలువోసె న
య్యతివ కనన్మహోత్సవము ♦ నందఱుఁ గన్గొని రంతవేడుకన్. ౨౭.

క. గళమునఁ గట్టెన్ హరి మం, గళసూత్రము సతికి విప్ర ♦ కాంతలు జయమం
గళముల్ బాడంగ నన, గ్గళభేరీధ్వనులఁ బుడమి ♦ కదు నద్రువంగన్. ౨౮.

గీ. శ్రీజయమ్ములు మీకొందు ♦ సిద్ధమనుచు, దెలుపులీలఁ బ్రదక్షిణా ♦ ర్చులఁ జెలంగు
పావకునకు జగత్ప్రియం ♦ భావుకునకు, లాజలిప్పించె శౌరియా ♦ లలన వలన. ౨౯

మ. అలరుం గైసువు జోదుకయ్యము నమా ♦ యబ్జాక్షి పాదాంబుజ
ములనీవంటుకుయేముగన్గొనము మే ♦ మొంజూడనేదీపద
ములనంటన్వలెనంచుఁ దత్సఖులు గుం ♦ పుల్ గూడియాడన్ శచీ
తిలకంబంబ్రథితలంబుసన్నైకలుహ ♦ ...ంచెన్ విభుండంతటన్. ౮౦.

గీ. కొంగుముళ్లతోడ ♦ నంగజజనకుండు, బ్రీతినాచరించెఁ ♦ బ్రియయుఁ దాను
నాగమోక్తవిధుల ♦ ననలప్రదక్షిణ, మ్బుషివరాంగనాశి ♦ రీక్షణములు. ౮౧.

క. ధ్రువపదముఁ జెందిమనుమని, వివిధముగా దీవెనలును ♦ వేడ్కనొసంగన్
ధ్రువపదముఁ గాంచెనయ్యా, దవముఖ్యుఁ డులలనతోడఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. ౮౨.

ఉ. శ్రీరమ భారతీసతుల ♦ చెల్వము గెల్వఁగ నోపు నీమహో
దారపరమ్ముగా నెదన ♦ హార్నిశముల్ వసియింప గెల్వమీ
దోరతివైభవస్ఫురణ ♦ మూర్తులనంచు బుధుల్ వచింపఁగా
నారతి యిచ్చిరప్పుడమ ♦ రాంగనలారమతేనితంద్రికిన్. ౮౩.

సీ. నడలకైఁ పులమెప్పు ♦ నగములోయివియంచు, జనులెంచఁదగుమత్త ♦ సామజములు
పగదీర్ప గాడ్పుక్రిం ♦ దుగఁ జేసినవ్వుగాళి, పాటింపఁదగుమేటి ♦ ఘోటకములు
మేరుశృంగములెట్లు ♦ మెలఁగ నేర్చెనొయంచుఁ, గనఁదగు ఘనశతాం ♦ గములగములు
సౌదామినులకెట్లు ♦ చపలత వోలఁగెనో, యనమించుచున్నక ♦ న్యాజనమ్ము
లపరిమితరత్నరాసులు ♦ నమితకనక, భూషణనికరములు నున ♦ పూర్వగంధ
బంధురద్రవ్యములు నుం ♦ ద్భక్తి మెఱయ, నల్లునకునిచ్చె భోజభూ ♦ వల్లభుండు.

క. సురమణులు తమకుఁ గలభా, సురమణులన్నీడు చదువఁ ♦ జూచిన్ పాలు
ర్వరుస నొసంగిరి తమతమ, కరిరథహయరత్నరుచిర ♦ కనకాంశుకముల్. ౮౪.

గీ. శేషహోమాంతముగ నిట్లు ♦ శ్రీసఖుండు, భోజకన్యావివాహంబు ♦ పూర్ణసరణిఁ
బ్రీతి నెరవేర్చె ముచితమా ♦ రీతి నరిచె, నింద్రముఖులైన సకలబ ♦ ర్హిర్ముఖులను. ౮౫.

క. నానాదేశాగతులగు, భూనాయకులెల్లఁ జనిరి ♦ పురములు చేరన్
శ్రీనాథుని చేతనుస, న్మానంబులు వడసి భటుల ♦ మాత్యులు గొలువన్. ౮౬.

శా. సింధుజ్యోంశమహీనముల్ చెలఁగెగం ♦ జిల్లెన్ ద్రుమంబుల్లస
ద్గంధంబుల్ విసరెన్ సమీరములు వే ♦ ద్యన్నేశముల్ బాడుచున్

గంధర్వుల్దివిఁ బాడియాడిరి మరు ♦ త్కంజాతపత్రేక్షణల్
ధింధింధిక్కిట ధిమిక్కిట ధిత్తైకధిత్తోం ♦ ధీయన్న నాదమ్ములన్. ౭౮.

వ. ఇట్లు సకలలోకేశ్వరుండును సనకసనందనాదిమహాయోగిజనసంస్తూయమానసాంద్రతరవిభవుండును నగునయ్యాదికులేశ్వరుండు భోజకన్యావివాహంబు విహితప్రకారంబున నంగీకరించి యయ్యరవిందగంధితోడ నిజమందిరప్రవేశం బాచరించి గురుబుధసమాజంబు నుచితం బగుతెఱంగున నం బూజించి బంధుజనంబు లగునందకుమారముఖవసుంధరాధురంధరులకు సింధురశతాంగాదిప్రదానంబుల నపరిమితసత్కారంబులఁ బ్రహర్షరంబు సంఘటించియు మిత్రవర్గంబులకు ధాత్రీతలవిచిత్రంబు లగుభవ్యవస్తుసందోహంబుల నిప్పించియును గాయకభరతవందిమాగధప్రముఖసేవకజనులకు ధనకనకవస్తువాహనాదిప్రదానంబున నింపు సంపాదించియును విద్యావిశేషంబుల మెఱయు విబుధజనంబులం దనియించియును మఱియునుం దక్షిణయాచకజనంబుల మనోరథంబులు సఫలంబు గావించియు విశ్వజనవిస్మయావహవితరణకళాధురంధరుండై వెలయు చుండె. ౭౯.

సీ. బహుసస్యసంపూర్తిఁ ♦ బరిఢవిల్లెధరిత్రి, నెలమూఁడువానలు ♦ నిండికురిసె
ఘృతదధిక్షీరాబ్ధి ♦ వృద్ధిమందనుగల్గె, నన్యోన్యవైరంబు ♦ లడఁగెధరణి
నిచ్చఁగల్యాణంబు ♦ పచ్చతోరణమయ్యె, ప్రజలెల్లనుత్సవ ♦ పరతమనిరి
యారోగ్యభాగ్యంబు ♦ లభివృద్ధివహియించె, గ్రహగణంబనుకూల ♦ గతులఁదిరిగె
జారచోరాదిబాధాప్ర ♦ సంగముడిగె, భూరుహంబులుసతతంబు ♦ పూచికాచి
చెలఁగిఫలియించిశుకవృత్తి♦నలరుచుండెఁ, గృష్ణదేవుఁడుసామ్రాజ్య ♦ మేలుచుండ.

వ. అని యివ్విధంబున రుక్మిణీకల్యాణంబు శుభవచనరచనాచమత్కారపూర్వకంబుగాఁ జెప్పిన యప్పరమయోగీంద్రునకుం బ్రణమిల్లి పరీక్షిత్క్షితీశ్వరుండు కృతార్థుండనైతి నని యమ్మహామహుని సముచితప్రకారంబునం బూజించె నంత. ౮౦.

మ. బలిగేహప్రతిహారహారమయశుం ♦ భచ్చిత్రడోలాలస
జ్జలజాగారవిహారహారనుతివా ♦ క్సౌచిత్యమాధుర్యపు
ష్కలితప్రీత్యవతారతారణకళా ♦ సంరంభదీక్షాసము
జ్జ్వలచిత్తప్రవిచారచారణమహా ♦ శ్చర్యావహప్రాభవా. ౮౧.

క. శ్రీరంగహర్మ్యనిలయా, సారంగవరావనప్ర ♦ సక్తఘనదయా
పారంగతభక్తచయా, స్వారంగానీతదివ్య ♦ సాలాభ్యుదయా. ౮౨.

పంచచామరము. కనన్మణీఘృణిప్రకాండ ♦ కాళియాహిమస్తక
ప్రనృత్యక్లృప్తతాళభేద ♦ పాటవప్రపంచకా
ఘనాఘనద్యుతిప్రకాశ ♦ గంధవారణక్రియా
వినోదభృత్తనూవిభాభ ♦ విష్ణుదివ్యసౌరభా. ౯౩

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలశాశ్వతకటాక్షవీక్షణావాప్త చతురతరసాహితీవైభవ చక్రసామాత్యతనూభవ మంగమాంబాగర్భశుక్తిముక్తాఫల మార్గణవిశ్రాణిత మహాఫల కోవిదనుతభాగధేయ కోటీశ్వర నామధేయప్రణీతంబైన భోజసుతాపరిణయంబను మహాప్రబంధంబునందు సర్వమ్మును బంచమాశ్వాసము.

సమాప్తము.